


అనుదినం... జనస్వరం

నవతెలంగాణ

శుక్రవారం 19-5-2023 | సమగ్ర తెలుగు దినపత్రిక | www.navatelangana.com

సంపుటి : 9 | సంచిక : 138 | Published from Hyderabad, Rangareddy, Khammam, Karimnagar | 12 పేజీలు | వెల : 6.50

సీఎంగా సిద్ధూ...డిప్యూటీగా డీకే

20న ప్రమాణస్వీకారం | కర్నాటకానికి ఎట్టకేలకు తెర



న్యూఢిల్లీ/బెంగళూరు : కర్నాటక కథ సుఖాంతమైంది. రాష్ట్ర నూతన ముఖ్యమంత్రిగా సిద్ధరామయ్యను ఎంపిక చేస్తూ కాంగ్రెస్ అధినాయకత్వం నిర్ణయం తీసుకుంది. సీఎం పదవి కోసం చివరి నిమిషం వరకూ పోటీ పడిన పీసీసీ అధ్యక్షుడు డీకే శివకుమార్ ఉప ముఖ్యమంత్రిగా బాధ్యతలు నిర్వర్తిస్తారు. కాంగ్రెస్ శాసనసభా పక్షం బెంగళూరులో గురువారం సమావేశమై సిద్ధరామయ్యను నేతగా ఎన్నుకుంది. ముఖ్యమంత్రి ఎంపిక బాధ్యతను అధిష్టానానికి అప్పగిస్తూ సీఎల్పీ ఇదివరకే తీర్మానాన్ని ఆమోదించింది. అయితే మెజారిటీ ఎమ్మెల్యేలు సిద్ధరామయ్యకే మద్దతు తెలిపారు. దీనిపై కాంగ్రెస్ అగ్రనేతలు సోనియాగాంధీ, రాహుల్ గాంధీ, ప్రియాంక గాంధీతో ఏఐసీసీ అధ్యక్షుడు మల్లిఖార్జున ఖర్గే చర్చించి చివరికి సిద్ధూ పేరును ఖరారు చేశారు. శనివారం మధ్యాహ్నం 12.30 గంటలకు ప్రమాణస్వీకార కార్యక్రమం ఉంటుందని సమాచారం. ఈ కార్యక్రమానికి భావసారూప్యత కలిగిన పార్టీలను ఆహ్వానిస్తామని కాంగ్రెస్ తెలిపింది. ఈ వేడుక ప్రతిపక్షాల ఐక్యతకు మరో వేదికగా మారుతుందని భావిస్తున్నారు.

సిద్ధరామయ్యను ముఖ్యమంత్రిగా, శివకుమార్‌ను ఉప ముఖ్యమంత్రిగా ఎంపిక చేశామని ఏఐసీసీ ప్రధాన కార్యదర్శి కేసీ వేణుగోపాల్, కర్నాటక వ్యవహారాల ఇన్‌ఛార్జ్ రణదీప్ సుర్జేవాలా సంయుక్తంగా ప్రకటించారు. లోక్‌సభ ఎన్నికలు ముగిసే వరకూ శివకుమార్ పీసీసీ అధ్యక్షుడిగా ...5లో

సంపాదకీయం

విప్లవపథగామి

సుందరయ్య కేవలం కాదొక పేరు.. ఈ దేశ విముక్తి పోరు. అతడొక కార్యకర్త, వ్యూహకర్త, గెరిల్లా యోధుడు, ఉద్యమకారుడు, యుద్ధనిపుణుడు, ప్రజానాయకుడు, పాలనాదక్షుడు, కవి, రచయిత, కళాకారుడు, మేధావి,... ఇలా అనేకుడు. మంచి కమ్యూనిస్టు ఎలా ఉండాలో తెలుసుకోవడానికి మనం లీషావ్‌చీ పుస్తకం చదువుతాం. కానీ అసంఖ్యాకులైన శ్రామిక ప్రజలు సుందరయ్యను చూసి తెలుసుకుంటారు. అంతటి అత్యున్నత కమ్యూనిస్టు దిగ్గజమతడు.

"సుందరయ్య కమ్యూనిస్టుగా మారి ఉండకపోతే ఏం జరిగేది..?" అన్న ప్రశ్న ఆ రోజుల్లో చాలా పత్రికల్లో చాలా సందర్భాల్లో పతాకశీర్షిక! ఆ ప్రశ్నకు సమాధానం కూడా వారే రాసేవారు. "భారత ప్రధాని అయ్యుండేవాడు.. ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి అయ్యుండేవాడు.. లేదా అఖిల భారత కాంగ్రెస్‌కు అధినేత అయ్యుండేవాడు" అని. అది నిజమే అయ్యుండవచ్చు... (అప్పట్లోనే ఆయన ఎ.ఐ.సి.సి సభ్యుడు) కానీ దానికి ఆ తరువాత సుందరయ్యే చక్కని వివరణ ఇచ్చాడు. ఏమనీ..? "సుందరయ్య కమ్యూనిస్టు అయ్యుండకపోతే ఏం జరిగేదంటే... ఆరోజు కాకపోతే మరుసటిరోజో ఆ మరుసటిరోజో తప్పకుండా కమ్యూనిస్టే అయ్యుండేవాడు" అని. నిజంగానే ఆయన ప్రధానమంత్రో, ముఖ్యమంత్రో కావాలని కోరుకుంటే కావడం పెద్ద విశేషమేమీ కాదు..! కానీ ఆయన అధికారం కోరుకోలేదు. ప్రజలను కోరుకున్నాడు. దోపిడీ పీడనల నుంచీ, అసమానతలూ అణచివేతల నుంచీ భారత ప్రజల విముక్తిని కోరుకున్నాడు. అందుకే ఆయన ప్రజల హృదయాలను గెలుచుకుని ఓ చరిత్రగా నిలిచిపోయాడు.

> ఈ తెలంగాణ మాగాణంలో విప్లవాల విత్తనాలు జల్లి వీరగాథల్ని పండించిన ప్రజాయుద్ధ సేనాని సుందరయ్య. నాటి సాయుధపోరుకు తానొక నాయకుడై నడిపిస్తున్నప్పుడు ఈ అడవి అతడిని కడుపులో దాచుకుంది. ఈ నేల ఆయనకు నీరాజనం పలికింది. అలా సుందరయ్యతో తెలంగాణదీ, తెలంగాణతో సుందరయ్యదీ విడదీయలేని విప్లవబంధం.

సోవియట్ విప్లవ స్ఫూర్తితో ఈ దేశంలో కష్టజీవుల కోసం కమ్యూనిస్టు ఉద్యమ నిర్మాణానికి పూనుకున్నారాయన. కానీ ఏ పరిస్థితుల్లో..? ఎలాంటి రోజుల్లో..? అప్పటికి దేశంలో సోషలిజం ఓ వింత. ఆచరణ సాధ్యంకాని ఊహ. సమానత్వమన్నది ఓ కల. దున్నేవాడికే భూమి, పేదలకు భూపంపిణీ, కనీస వేతనాలు, కార్మిక హక్కులవంటివన్నీ సమాజంలో విచ్ఛిన్నకర పోకడలని భావించే కాలమది! మరోవైపు కాంగ్రెస్ తప్ప మరే పార్టీ ఏర్పడినా అది జాతీయోద్యమాన్ని చీల్చడానికేననే భావనలు ప్రచారంలో ఉన్న రోజులవి! అటువంటి అనేక ప్రతికూలతల మధ్య, ఆ విపత్కర పరిస్థితులను ఓ సవాలుగా తీసుకుని దేశానికో 'విప్లవపార్టీ'ని నిర్మించారు సుందరయ్య.

ఏ కోణం నుంచి చూసినా ఆయన జీవితం శిఖర సమానమైనదిగానే దర్శనమిస్తుంది. ఆయన జీవనయానంలో అది స్వాతంత్ర్య సంగ్రామమైనా, తెలంగాణ సాయుధ పోరాటమైనా, పార్టీ నిర్మాణమైనా, పార్లమెంటరీ రాజకీయాలైనా ప్రతి దశలోనూ ఆయన ప్రజలతో మమేకమైన తీరు మనలను ఉత్తేజపరుస్తుంది. అతని ఔన్నత్యం హిమగిరి శిఖరం... అతని ఆలోచన అనంత సాగరం.. ఆయన జీవితమే ఓ విప్లవ సందేశం. అయితే కేవలం నిరాడంబర జీవనశైలో, నిబద్ధతతో కూడిన అతని పోరాట పటిమో, లేక ఆయనలోని సుగుణాలో మాత్రమే సుందరయ్యను అంతటి మహోన్నతుడిని చేయలేదు.. ఈ దేశానికి కమ్యూనిస్టు చైతన్యం అవసరమైన వేళ.. ఆ చారిత్రక సందర్భం రూపుదిద్దింది సుందరయ్యను. చరిత్ర మనకు అనేక అవకాశాలను అందిస్తుంది. వాటిని అందిపుచ్చుకుని తదనుగుణంగా తమను తాము నిర్మించుకోవడమే విప్లవకారుల లక్షణం. సుందరయ్య చేసిందీ, ఆయన జీవితం నుంచి నేర్చుకోవాల్సిందీ అదే.

> ఎవరు ఏడవగలరు సాటి మనిషి కన్నీళ్లను చూసి...? ఎవరు పోరాడగలరు తోటి మనిషి కష్టాలను చూసి...? ఒక్క కమ్యూనిస్టులు తప్ప.. అది నిరూపించాడు సుందరయ్య. ఊపిరి బిగబట్టి ఆ తల్లి తనను ప్రసవించినపుడు అందరిలాగే అతను కూడా పాలకోసమే ఏడ్చి వుండవచ్చు... కానీ ఊహ తెలిసాక నిత్యం ప్రజలకోసమే పరితపించాడు. మానవత్వం రూపుదాల్చిన మహాద్భుతమై మురిపించాడు..

సమాజ గమనంలో ఓ సంపూర్ణ మానవుణ్ణి కలగన్నాడు సుందరయ్య. ఆ కల సాకారానికి తల్లీ తండ్రీ, ఇల్లూ వాకిలీ, కులం మతం, ఊరు పేరు అన్నీ వదులుకుని... అదిగో నా అప్పులు అంటూ ఈ భూగోళాన్ని తమ శిరస్సులపై మోస్తున్న అసంఖ్యాకమైన శ్రామికశక్తిని ఆలింగనం చేసుకున్నాడు. చీకటికి చిరునవ్వులు అద్దాడు.. ఆకలికి యుద్ధం నేర్పాడు.. రేపటికి మార్గం చూపాడు.. అందుకే సరిగ్గా 38ఏండ్ల క్రితం ఇదే రోజున ఆయన ఊపిరి ఆగిపోయినప్పుడు యావత్ శ్రామికలోకం తల్లడిల్లింది. కానీ చరిత్రకు మరణముంటుందా? ఆశయాలకు మరణముంటుందా? సుందరయ్య ఓ ఎరుపెక్కిన చరిత్ర. ఓ ఎర్రెర్రని ఆశయం. హృదయంలో నదీ నదాలను నిక్షిప్తం చేసుకుని గుండె గుండెకూ ప్రవహించిన విరామమెరుగని ప్రయాణమతడు. ఆ ప్రయాణమెప్పుడూ సాగేదే కానీ ఆగేది కాదు. ఎందుకంటే.. విప్లవం ప్రకృతి ధర్మం.

రమేష్ రంపల్లి

వృత్తికి చేయూత

ఒక్కొక్కరికి రూ.లక్ష ఆర్థికసాయం

- వీఆర్‌ఏల క్రమబద్ధీకరణ.. వివిధ శాఖల్లో సర్దుబాటు
- 111 జీవో పూర్తిగా ఎత్తివేత
- హిమాయత్‌సాగర్, గండిపేటకు కాళేశ్వరం నీళ్లు
- వ్యవసాయరంగంలో మార్పుల కోసం మంత్రివర్గ ఉపసంఘం
- జైన మతానికి మైనారిటీ గుర్తింపు
- మంత్రివర్గ సమావేశంలో పలు కీలక నిర్ణయాలకు ఆమోదం



నవతెలంగాణ-హైదరాబాద్‌బ్యూరో

కులవృత్తిదారులకు ఒక్కొక్కరికి రూ.లక్ష ఆర్థిక చేయూత ఇవ్వాలని రాష్ట్ర మంత్రివర్గం నిర్ణయించింది. దీనికి విధివిధానాల ఖరారు కోసం బీసీ సంక్షేమ శాఖ మంత్రి గంగుల కమలాకర్ అధ్యక్షతన మంత్రివర్గ ఉపసంఘాన్ని ఏర్పాటు చేయాలని నిర్ణయించారు. అలాగే వీఆర్‌ఏల సర్వీసుల్ని క్రమబద్ధీకరించి, వారిని వివిధ శాఖల్లో ఖాళీగా ఉన్న పోస్టుల్లో సర్దుబాటు చేసేందుకు మంత్రివర్గం ఆమోదం తెలిపింది. దీనికోసం వీఆర్‌ఏ సంఘాలు, ఆయా శాఖల ఉన్నతాధికారులతో చర్చించాలని సీసీఎల్‌ఏకు ఆదేశాలు జారీ చేశారు. తెలంగాణ దశాబ్ది ఉత్సవాలను రాష్ట్ర వ్యాప్తంగా జూన్ రెండు నుంచి 21 రోజులపాటు ...5లో

క్యాబినెట్ నిర్ణయాల పట్ల సీపీఐ(ఎం) హర్షం 5లో..

కిరణ్ రిజిజు తొలగింపు

కేంద్ర మంత్రివర్గంలో అనూహ్య మార్పు

- న్యాయ శాఖ నుంచి తొలగించి భూ విజ్ఞానశాస్త్ర శాఖ బాధ్యత
- అర్జున్ రామ్ మేఘ్వాల్‌కు న్యాయశాఖ



న్యూఢిల్లీ : కేంద్ర మంత్రివర్గంలో అనూహ్య మార్పులు చోటుచేసుకున్నాయి. కేంద్ర మంత్రుల్లో ఇద్దరి శాఖలను మార్చుతూ మోడీ సర్కారు నిర్ణయం తీసుకుంది. న్యాయశాఖ మంత్రిగా ఉన్న కిరణ్ రిజిజును ఆ బాధ్యతల నుంచి తొలగించారు. కేంద్ర సహాయ మంత్రి అర్జున్ రామ్ మేఘ్వాల్‌కు న్యాయ మంత్రిత్వ శాఖ అదనపు బాధ్యతలను అప్పగించారు. ఇక రిజిజుకు భూ విజ్ఞానశాస్త్ర శాఖ బాధ్యతలను అప్పగించారు. ఈ మేరకు రాష్ట్రపతి భవన్ నుంచి గురువారం ఒక ...5లో

నేడు సుందరయ్య వర్ధంతి



ముఖ్య అతిథిగా లోక్‌సభ రిటైర్డు సెక్రటరీ జనరల్ పీడీటీ చారి

నవతెలంగాణ బ్యూరో-హైదరాబాద్

దక్షిణ భారత కమ్యూనిస్టు ఉద్యమ నిర్మాత పుచ్చలపల్లి సుందరయ్య వర్ధంతి సందర్భంగా 38వ స్మారకోపన్యాసాన్ని హైదరాబాద్‌లోని ...5లో

మోడీ, కేసీఆర్ బ్రాండ్లకు కాలం చెల్లింది

కర్నాటక తీర్పు దేశానికి దశ, దిశ



- త్వరలో కాంగ్రెస్ తరపున బీసీ డిక్లరేషన్
- కేసీఆర్‌ను ఓడించడం బీజేపీతో కాదు
- పార్టీని వీడిన వారికి ఇదే మా ఆహ్వానం : టీపీసీసీ అధ్యక్షులు రేవంత్ 5లో..

ప్రపంచానికి మార్గదర్శి మార్క్సిజమే

కర్నాటకలో మోడీకి దిమ్మతిరిగే షాక్

- సుందరయ్య ఆదర్శ రాజకీయనేత
- నవతెలంగాణ నూతన వెబ్‌సైట్ ప్రారంభోత్సవంలో తమ్మినేని



నవతెలంగాణ బ్యూరో-హైదరాబాద్

మార్క్సిజం, లెనినిజం విశ్వసిద్ధాంతమని, ఇదే ప్రపంచానికి మార్గదర్శి అని సీపీఐ(ఎం) రాష్ట్ర కార్యదర్శి తమ్మినేని వీరభద్రం అన్నారు. నవతెలంగాణ దినపత్రిక నూతన వెబ్‌సైట్‌ను హైదరాబాద్‌లోని ఎమ్‌హెచ్ భవన్‌లో గురువారం ఆయన ప్రారంభించారు. సుందరయ్య వర్ధంతి సందర్భంగా రూపొందించిన ప్రత్యేక పేజీలను సీజీఎం ప్రభాకర్ ప్రారంభించారు. పుచ్చలపల్లి సుందరయ్య 38వ వర్ధంతి సందర్భంగా సుందరయ్య చిత్ర పటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం సీజీఎం ప్రభాకర్ అధ్యక్షతన నిర్వహించిన సభలో తమ్మినేని మాట్లాడారు. మారుతున్న రాజకీయ పరిణామాలను గమనించాలని అన్నారు. 30ఏండ్లలో మార్క్సిస్టు సిద్ధాంతానికి వ్యతిరేక పరిస్థితులుండేవని, ప్రస్తుతం అనుకూలంగా వాతావరణం ఉందని తెలిపారు. బద్ధ శత్రువులైన సౌదీ, ఇరాన్ మిత్రులుగా మారారని, అందుకు చైనా మధ్యవర్తిత్వమే కారణమని చెప్పారు. ప్రపంచ స్థాయి మీడియా సోషలిజం, కమ్యూనిజంవైపు చూస్తున్నదని అన్నారు. ప్రపంచ రాజకీయాల్లో అమెరికాను చైనా అధిగమిస్తోందని అన్నారు. అమెరికా దివాళా దశలో ఉందని, రాబోయే కాలంలో డాలర్ పతనమయ్యే అవకాశముందని అన్నారు. అంతర్జాతీయ స్థాయిలో కొత్త కరెన్సీ ముందుకొచ్చే ...5లో

బీజేపీ ఎంపీని అరెస్టు చేయాలి

- లైంగిక వేధింపులపై చర్యలు తీసుకోవాలి : సీఐటీయూ రాష్ట్ర అధ్యక్షులు చుక్క రాములు
- రెజ్లర్లకు మద్దతుగా రాష్ట్ర వ్యాప్తంగా నిరసన
- దిష్టిబొమ్మలు దహనం

నవతెలంగాణ-ముషీరాబాద్/విలేకరులు

మహిళా రెజ్లర్లపై లైంగిక వేధింపులకు పాల్పడిన బీజేపీ ఎంపీ బ్రిజ్ భూషణ్ శరణ్ సింగ్‌ను అరెస్టు చేసి, రెజ్లింగ్ ఫెడరేషన్ అధ్యక్ష బాధ్యతల నుంచి తప్పించాలని సీఐటీయూ రాష్ట్ర అధ్యక్షులు చుక్క రాములు డిమాండ్ చేశారు. సీఐటీయూ, ఏఐకేఎస్, ఆల్ ఇండియా అగ్రికల్చర్ వర్కర్స్ యూనియన్, ఐద్వా, డీవైఎఫ్ఐ ఎస్ డబ్ల్యూ ఎఫ్, ఎస్ఎఫ్ఐ సంఘాల జాతీయ కమిటీ పిలుపులో భాగంగా గురువారం రాష్ట్ర వ్యాప్తంగా నిరసన కార్యక్రమాలు చేపట్టారు. హైదరాబాద్ ఆర్టీసీ క్రాస్ రోడ్స్‌లో ఐద్వా రాష్ట్ర అధ్యక్షులు అరుణ జ్యోతి అధ్యక్షతన జరిగిన నిరసన కార్యక్రమంలో చుక్క రాములు మాట్లాడారు. తమకు న్యాయం చేయాలంటూ 25 రోజులుగా ఢిల్లీలో మహిళా రెజ్లర్లు నిరసన వ్యక్తం చేస్తుంటే.. ప్రధాని మోడీ, కేంద్ర హోంమంత్రి అమిత్‌షా పట్టీపట్టనట్టుగా వ్యవహరిస్తున్నారని విమర్శించారు. మహిళా రెజ్లర్లు దేశ ప్రతిష్టను అంతర్జాతీయ వేదికల మీద ఇనుమడింపజేశారని, వారికి రక్షణ కల్పించకపోవడం కేంద్ర ప్రభుత్వ నిర్లక్ష్యానికి నిదర్శనం అన్నారు. ఎంపీ బ్రిజ్ భూషణ్‌పై చర్యలు తీసుకోక పోగా దోషులకు అండగా నిలుస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రధాని మోడీ ఓవైపు భేటి బచావో భేటి పడావో అంటూ.. మరోవైపు మహిళలపై దాడులు జరుగుతుంటే పట్టించుకోవట్లేదన్నారు. అలాగే, నిరసన దీక్ష చేపట్టిన మహిళా రెజ్లర్లపై పోలీసు నిర్బంధం ప్రయోగించడం బాధాకర మన్నారు. ఇప్పటికైనా కేంద్ర ప్రభుత్వం స్పందించి ఎంపీని అరెస్టు చేసి నిష్పక్షపాతంగా కేసును విచారించాలని కోరారు. ఈ కార్యక్రమంలో సీఐ టీయూ రాష్ట్ర ఉపాధ్యక్షులు ఎస్.వీరయ్య, కార్యదర్శులు భూపాల్, జె. వెంకటేష్, రాష్ట్ర నాయకులు యాటల సోమన్న, ఎస్.రామ, డీవైఎఫ్ఐ రాష్ట్ర అధ్యక్షులు కోట రమేష్, ఎస్ఎఫ్ఐ రాష్ట్ర కార్యదర్శి నాగరాజు, ఐద్వా రాష్ట్ర ఉపాధ్యక్షులు ఆశాలత, డీవైఎఫ్ఐ రాష్ట్ర కార్యదర్శి ఆమనగంటి వెంకటేష్, రాష్ట్ర ఉపాధ్యక్షులు శోభన్ నాయక్, సీఐటీయూ నగర అధ్యక్ష కార్యదర్శులు ఎం.వెంకటేష్, జె.కుమారస్వామి, కోశాధికారి ఆర్.వాణి, అజ య్ బాబు, డీవైఎఫ్ఐ నగర కార్యదర్శి ఎండీ జావేద్, ఎస్ఎఫ్ఐ నగర కార్య దర్శి అశోక్ రెడ్డి, అంజనేయులు, మల్లికార్జున తదితరులు పాల్గొ న్నారు. హైదరాబాద్ ఈసీఐఎల్ అంబేద్కర్ చౌరస్తా దగ్గర నిరసన తెలిపారు.

మహిళా రెజ్లర్స్‌పై లైంగిక వేధింపులకు పాల్పడిన బీజేపీ ఎంపీ బ్రిజ్ భూషణ్ చరణ్‌సింగ్‌ను అరెస్టు చేసి, పార్లమెంటు సభ్యత్వాన్ని రద్దు చేయాలని ప్రజా సంఘాల నాయకులు డిమాండ్ చేశారు. హనుమకొండ జిల్లా కాకతీయ యూనివర్సిటీ జంక్షన్‌లో సీఐటీయూ, ఐద్వా, గిరిజన సంఘం, కేవీపీఎస్, ఆధ్వర్యంలో భారీ నిరసన ప్రదర్శన, రాస్తారోకో నిర్వహించారు. జనగామ జిల్లా కేంద్రంలోని అంబేద్కర్ చౌరస్తాలో సీపీఐ(ఎం), ఏఐకేఎస్, సీఐటీయూ, ఐద్వా, ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో ప్లకార్డులు పట్టుకొని నిరసన ప్రదర్శన చేపట్టారు.

మహిళా రెజ్లర్స్‌పై లైంగిక వేధింపులకు పాల్పడిన బీజేపీ ఎంపీని వెంటనే అరెస్టు చేయాలని డిమాండ్ చేస్తూ ఉమ్మడి రంగారెడ్డి జిల్లాలోని పలు మండలాల్లో సీపీఐ(ఎం) ఆధ్వర్యంలో ఆందోళన చేపట్టారు. వికారాబాద్ జిల్లా పరిగి పట్టణంలో సీపీఐ(ఎం), వ్యకాస ఆధ్వర్యంలో ప్లకార్డులు ప్రదర్శిస్తూ నిరసన తెలిపారు. మహిళా రెజ్లర్లను లైంగికంగా వేధించిన బీజేపీ ఎంపీ బ్రిజ్ భూషణ్‌ను వెంటనే అరెస్టు చేసి, రెజ్లర్లకు న్యాయం చేయాలని సీఐటీయూ రాష్ట్ర ఉపాధ్యక్షులు భూపాల్ డిమాండ్ చేశారు. ఢిల్లీలో రెజ్లర్ల చేస్తున్న న్యాయపోరానికి సంఘీభావం తెలుపుతూ కాటేదాన్ చౌరస్తాలో ప్రధాని మోడీ దిష్టిబొమ్మ దహనం చేశారు.

ఐద్వా, సీఐటీయూ, రైతు సంఘం, ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో నల్లగొండ జిల్లా కేంద్రంలోని సుభాష్ విగ్రహం వద్ద నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ఐద్వా రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మల్లు లక్ష్మి, రైతు సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి టి.సాగర్ మాట్లాడారు. బీజేపీ ఎంపీని వెంటనే అరెస్టు చేయాలని డిమాండ్ చేశారు. సూర్యాపేట జిల్లా కేంద్రంలో సీఐటీయూ, ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో నిరసన తెలిపారు. భువనగిరి జిల్లా కేంద్రంలో వ్యకాస, ఐద్వా సీఐటీయూ, ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో నిరసన తెలిపారు.



ఎన్టీఆర్ విగ్రహాన్ని పెట్టొద్దు

- హైకోర్టు మధ్యంతర ఉత్తర్వులు

నవతెలంగాణ -హైదరాబాద్

ఖమ్మంలోని లకారం చెరువు వద్ద ఏర్పాటు చేయబోయే ఎన్టీఆర్ విగ్రహ ప్రతిష్టాపనకు బ్రేక్ పడింది. ఎన్టీఆర్ విగ్రహం శ్రీకృష్ణుని పోలి ఉన్నట్టుగా తయారుచేసి ఏర్పాటు చేయడానికి జరుగుతున్న ప్రయత్నాలను వ్యతిరేకిస్తూ దాఖలైన పిటీషన్లను గురువారం హైకోర్టు అత్యవసరంగా విచారణ జరిపింది. ఈ మేరకు ఎన్టీఆర్ విగ్రహం ఏర్పాటుపై హైకోర్ట్ స్టే విధించింది. తదుపరి ఉత్తర్వులు వచ్చేంత వరకు విగ్రహాన్ని ఏర్పాటు చేయ కూడదని హైకోర్టు న్యాయమూర్తి జస్టిస్ అభినంద్ కుమార్ షావలి ఆదేశాలు జారీ చేశారు. ఖమ్మంలో శ్రీకృష్ణుడి రూపంలో ఎన్టీఆర్ విగ్రహం రూపొందడంపై శ్రీకృష్ణ జాక్, ఆదిబట్ల కళాపీఠం, భారతీయ యాదవ సంఘాలు అభ్యం తరం వ్యక్తం చేస్తూ హైకోర్టులో 14 పిటిషన్లు దాఖలు చేశాయి. ఈ పిటిషన్లను విచారణకు స్వీకరించిన హైకోర్టు.. విగ్రహం ఏర్పాటుపై స్టే విధించింది. ఎన్టీఆర్ శతజయంతి వేడుకల్లో భాగంగా లకారం ట్యాంక్ బండ్ వద్ద 54 అడుగు ల ఎత్తయిన ఎన్టీఆర్ విగ్రహాన్ని మంత్రి పువ్వాడ అజయ్ కుమార్ ఏర్పాటు చేయాలనుకున్నారు. అయితే ఈ విగ్ర హం శ్రీకృష్ణుడి రూపంలో ఉండటం వివా దానికి కారణ మైంది. తమ మనోభావాలు దెబ్బ తినే విధంగా హిందూ మత భావాలను దెబ్బతీసే విధంగా విగ్రహ ఏర్పాటు చేస్తున్నారని పిటిషనర్ వాదన. సమయం ఇస్తే పూర్తి వివరాలతో కౌంటర్ దాఖలు చేస్తామని ప్రభుత్వం చెప్పింది. అయితే తదుపరి ఉత్తర్వు జారీ చేసే వరకు విగ్రహ ప్రతిష్టాపన చేయొద్దని నిర్వాహకులకు హైకోర్టు ఉత్తర్వులు జారీ చేసింది. ప్రతివాదులకు నోటీసులు జారీ చేసింది. కౌంటర్ దాఖలు చేయాలని ఆదేశించింది.

బెయిల్ పిటిషన్ కొట్టివేత

టీఎస్‌పీఎస్సీ పేపర్ లీకేజీ కేసులో ఇద్దరు నిందితులు సాయి లౌకిక్, సాయి సుష్మిత దాఖలు చేసిన బెయిల్ పిటి షన్లను హైకోర్టు కొట్టేసింది. ఈ మేరకు గురువారం జస్టిస్ సాంబశివరావు నాయుడు మధ్యంతర ఆదేశాలు జారీ చేశా రు. 42 రోజులుగా జైల్లో ఉన్నారని, దర్యాప్తునకు పిటిషన ర్లు సహకరిస్తారని ఇతర నిందితులకు బెయిల్ కూడా వచ్చి ందని వీరికీ బెయిలివ్వాలని వారి న్యాయవాది వాదించారు.

తెలంగాణకు మరో భారీ పెట్టుబడి

హైదరాబాద్‌లో మెడ్‌ట్రానిక్ సెంటర్

- రూ.3వేల కోట్ల పెట్టుబడులు
- ఐదేండ్లలో 1500 మంది ఉపాధి అవకాశాలు

నవతెలంగాణబ్యూరో-హైదరాబాద్

తెలంగాణలో మరో అంతర్జాతీ య సంస్థ భారీ పెట్టుబడి పెట్టనుంది. వైద్య పరికరాల ఉత్పత్తి, హెల్త్ కేర్ రంగంలో ప్రపంచ ప్రఖ్యాతిగాంచిన మెడ్‌ట్రానిక్ సంస్థ విస్తరణ ప్రణా ళికలో భాగంగా రాష్ట్రంలో పెట్టుబడు లు పెట్టేందుకు ముందుకొచ్చింది. రూ.3వేల కోట్లతో హైదరాబాద్‌లో మెడ్‌ట్రానిక్ ఇంజినీరింగ్ అండ్ ఇన్నో వేషన్, మెడికల్ డివైజెస్ ఆర్అండ్‌డీ సెంటర్‌ను ఏర్పాటు చేయనున్నది. ఐదేండ్లలో 1500మందికి పైగా ఉపాధి అవకాశాలు కల్పించనున్నట్టు ప్రకటించింది. అమెరికా పర్యటనలో ఉన్న రాష్ట్ర ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి కేటీఆర్‌తో ఆ కంపెనీ ప్రతి నిధులు సమావేశమయ్యారు. తమ విస్తరణ ప్రణాళికల గురించి వివరిం చారు. లైఫ్ సైన్సెస్, హెల్త్ కేర్ రంగంలో హైదరాబాద్‌ను గ్లోబల్ లీడర్‌గా మార్చే తెలంగాణ ప్రభుత్వ ప్రయత్నంలో భాగస్వాములమవుతు న్నందుకు సంతోషంగా ఉందని చెప్పారు. మెడ్‌ట్రానిక్ సర్జికల్ ఎగ్జి క్యూటివ్ వైస్ ప్రెసిడెంట్, ప్రెసిడెంట్ మైక్ మరీనా మాట్లాడుతూ మానవ జీవితాలను మార్చే టెక్నాలజీ ఆవిష్క రణలకు భారతదేశం నయా గమ్య స్థానంగా మారిందని తెలిపారు. లైఫ్ సైన్సెస్, హెల్త్‌కేర్ రంగంలో హైదరా బాద్ ప్రాధాన్యతను గుర్తించిన తర్వాతే తాము ఈ పెట్టుబడి ప్రకటన చేస్తు న్నామని తెలిపారు. తెలంగాణ ప్రభు త్వంతో కలిసి పనిచేస్తున్నందుకు గర్వం గా ఉందని మైక్ మరీనా చెప్పారు.

లైఫ్ సైన్సెస్, హెల్త్‌కేర్ రంగాల్లో తెలంగాణను అగ్రగామిగా నిలిపేం దుకు కొన్ని సంవత్సరాలుగా తెలంగాణ ప్రభుత్వం చేస్తున్న ప్రయత్నాలు అభినందనీయమని అన్నారు. మెడ్‌ట్రా నిక్స్ వైస్ ప్రెసిడెంట్, సైట్ లీడర్ దివ్య ప్రకాష్‌జోషి మాట్లాడుతూ హెల్త్ కేర్ టెక్నాలజీలో ఆవిష్కరణలు, పురో గతికి ఆర్అండ్‌డీలో తాము పెడు తున్న పెట్టుబడి పునాది అవుతుందని ధీమా వ్యక్తం చేశారు. వైద్య పరికరాల ఉత్పత్తికి భారతదేశంలో అపారమైన మార్కెట్ ఉందని గుర్తించిన తొలి రాష్ట్రం తెలంగాణేనని అన్నారు. లైఫ్ సైన్సెస్ రంగంలో తమ పోటీ ప్రపంచంతోనే అని మంత్రి కేటీఆర్ అన్నారు. లైఫ్ సైన్సెస్, హెల్త్‌కేర్ రంగంలో హైదరాబాద్‌కు ఉన్న పట్టుకు, పెరుగుతున్న ప్రాధాన్యతకు మెడ్‌ట్రానిక్ తాజా పెట్టుబడే నిదర్శ నమని తెలిపారు. హెల్త్‌కేర్, లైఫ్ సైన్సెస్ రంగాన్ని ప్రోత్సహించ డానికి తెలంగాణ ప్రభుత్వం అమలు చేస్తున్న పథకాలు, తీసుకున్న చర్యలను ఈ సమావేశంలో వివరించారు. రాష్ట్రంలో హెల్త్‌కేర్ టెక్నాలజీ రంగం వృద్ధికి తోడ్పాటు అందించడంతోపాటు మెడ్ ట్రానిక్స్ విస్తరణ ప్రణాళికలకు సంపూర్ణ సహకారం అందిస్తామని భరోసా ఇచ్చారు. ఈ కార్యక్రమంలో పరిశ్రమలు, వాణిజ్య శాఖ ముఖ్య కార్య దర్శి జయేష్ రంజన్, తెలంగాణ ప్రభుత్వ లైఫ్‌సైన్సెస్ సీఈఓ శక్తి ఎం నాగప్పన్ తదితరులు పాల్గొన్నారు.

వీఆర్‌ఏల పోరాటాల ఫలితమే.. రెగ్యులరైజేషన్

- సీఐటీయూ హర్షం

నవతెలంగాణ బ్యూరో-హైదరాబాద్

వీఆర్‌ఏల పోరాటాల ఫలితం గానే రాష్ట్ర ప్రభుత్వం రెగ్యులరైజేషన్ చేసిందనీ, సానుకూలంగా స్పందిం చిన రాష్ట్ర కేబినెట్ నిర్ణయం పట్ల సీఐటీయూ రాష్ట్ర అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు గురువారం ఒక ప్రకటన లో హర్షం వ్యక్తం చేశారు. రాష్ట్ర వ్యా ప్తంగా సుదీర్ఘ కాలం నిరవధిక సమ్మె, ఆందోళనా పోరాటాలతో సాగిన వీఆ ర్ఏల ఉద్యమం పట్ల ప్రభుత్వం సాను కూలంగా స్పందించటం హర్షణీయ మని తెలిపారు.ఈ పోరాటంలో నిక రంగా నిలబడిన సీఐటీయూ అనుబ ంధ వీఆర్‌ఏల యూనియన్ నాయక త్వాన్ని సీఐటీయూ అభినందించింది.

ఎడ్‌సెట్‌కు 86.6 శాతం హాజరు



హైదరాబాద్ :రాష్ట్రంలో బీఎడ్ కోర్సుల్లో ప్రవే శాల కోసం గురువారం నిర్వహించిన ఎడ్‌సెట్-2023 రాత పరీక్ష ప్రశాంతంగా ముగిసింది. ఈ మేరకు ఎడ్‌సెట్ కన్వీనర్ ఎ రామకృష్ణ ఒక ప్రకటన విడుదల చేశారు. ఎడ్ సెట్‌కు 31,725 మంది అభ్యర్థులు దరఖాస్తు చేశారని తెలిపారు. వారిలో 27,495 (86.6 శాతం) మంది అభ్య ర్థులు హాజరయ్యారని వివరించారు. 4,230 మంది అభ్యర్థులు గైర్హాజర య్యారని పేర్కొన్నారు. ఈ పరీక్ష నిర్వహణ కోసం రాష్ట్రవ్యాప్తంగా 49 పరీక్షా కేంద్రాలను ఏర్పాటు చేశామని తెలిపారు. మొదటి విడతకు 10,562 మందిని కేటాయిస్తే, 8, 991 మంది, రెండో విడతకు 10,583 మందిని కేటాయించగా, 9,169 మంది, మూడో విడతకు 10,580 మందికి కేటాయిస్తే, 9,335 మంది అభ్యర్థులు పరీక్ష రాశారని పేర్కొన్నారు. ఈ పరీక్ష ను ఉన్నత విద్యామండలి చైర్మెన్ ఆర్ లింబాద్రి, ఎంజీయూ వీసీ సిహెచ్ గోపాల్‌రెడ్డి, రిజిస్ట్రార్ టి కృష్ణారావు, ఎడ్‌సెట్ కో కన్వీనర్ పి శంకర్, కోఆర్డినేటర్ అలువాల రవి పర్యవేక్షిం చారని తెలిపారు. లింబాద్రి పలు పరీక్షా కేంద్రాలను సందర్శించి పరిశీ లించారని పేర్కొన్నారు. ఈనెల 21న ఎడ్‌సెట్ ప్రాథమిక కీని విడుదల చేస్తామని తెలిపారు.

ఇండ్లు సాధించేదాక పోరాడండి...

- అండగా ఉంటాం
- జర్నలిస్టుల ఇండ్లస్థలాల కోసం టీడబ్ల్యూజేఎఫ్ ఆధ్వర్యం జరిగిన మహాధర్నాలో తమ్మినేని వీరభద్రం
- మ్యానిఫెస్టోలో పెడతాం : షర్మిల
- కాంగ్రెస్, టీజేఎస్, సీపీఐ, బీయస్పీ మద్దతు



నవతెలంగాణ బ్యూరో - హైదరాబాద్

"మీ తరపున సీఎంతో మాట్లాడుతం... కొట్లాడుతం...ఇండ్ల స్థలాల సమస్య సాధించే వరకు వదిలిపెట్టం. సమస్య పరిష్కారానికి రాజకీయ పార్టీలు, బాహ్యశక్తుల మద్దతు కొంత వరకు సమస్యను సాధించడంలో తోడ్పడుతుంది. అది మాత్రమే సరిపోదు. జర్నలిస్టులు ఐక్య పోరాటంతోనే సమస్యను సాధించగలరు. రాబోయే కాలంలో ఈ పోరాటాన్ని కొనసాగించాలి. సీపీఐ(ఎం) మీ పక్షాన నిలబడుతుంది. ఇది ఎన్నికల సంవత్సరం. ఊరించడానికి కొంత మందికైనా ఇచ్చే అవకాశముంది..... " అని సీపీఐ(ఎం) రాష్ట్ర కార్యదర్శి తమ్మినేని వీరభద్రం అన్నారు. తెలంగాణ వర్కింగ్ జర్నలిస్ట్స్ ఫెడరేషన్(టీడబ్ల్యూజేఎఫ్) ఆధ్వర్యంలో గురువారం హైదరాబాద్‌లోని ధర్నాచౌక్ వద్ద మహాధర్నా నిర్వహించారు. సీనియర్ ఉపాధ్యక్షులు పిల్లి రాంచందర్ అధ్యక్షతన జరిగిన మహాధర్నాను రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బి.బసవపున్నయ్య సమన్వయం చేశారు. ఈ ధర్నాకు కాంగ్రెస్, సీపీఐ(ఎం), సీపీఐ, వైఎస్సార్టీపీ, టీజేఎస్, బీయస్పీ పార్టీలు సంపూర్ణ మద్దతు తెలిపాయి. ఈ సందర్భంగా తమ్మినేని వీరభద్రం మాట్లాడుతూ సీపీఐ (ఎం) రాష్ట్ర కమిటీ తరపున జర్నలిస్టుల ఇండ్ల స్థలాల డిమాండ్‌కు సంపూర్ణ మద్దతు ఇస్తున్నట్టు ప్రకటించారు. ప్రపంచ చరిత్రలో అనేక రాజ్యాలు, రాజులు మారారనీ, ప్రతి సందర్భంలో పాలనను విమర్శించడంలో సరిదిద్దడంలో సమాజంలో జర్నలిస్టులు కీలకపాత్ర పోషించారని గుర్తుచేశారు. ఆయుధాలతో హింసావాదం వస్తే, రక్తపాతం లేకుండానే భావవిప్లవాన్ని సాధించింది జర్నలిస్టులేనని అభిప్రాయ పడ్డారు. ప్రభుత్వాలనే మార్చగలిగిన శక్తి కలిగిన జర్నలిస్టులు, అవే ప్రభుత్వాలను ఇండ్ల స్థలాల కోసం అడిగే పరిస్థితి వచ్చిందని ఆవేదన వ్యక్తం చేశారు. వాస్తవం, సత్యం, ప్రజల్లో ఉన్న అసంతృప్తిని వ్యక్తీకరించేదే జర్నలిజం అని అన్నారు. ఆ రకమైన విలువలను జర్నలిస్టులు పాటించాలని వ్యాఖ్యానించారు. సమాజం, ప్రభుత్వం సక్రమంగా నడవడానికి ప్రయత్నిస్తున్న జర్నలిస్టులకు కూడా కుటుంబాలు ఉంటాయన్న సంగతిని ప్రభుత్వం గుర్తించాలని తమ్మినేని డిమాండ్ చేశారు. ఇదివరకే జర్నలిస్టులకు త హామీ ఇచ్చిందనీ, ఊరించిందనీ, నమ్మించిందని, సుప్రీంకోర్టులో కేసు ఇండ్ల స్థలాలిచ్చేందుకు అడ్డంకిగా ఉందనీ, తాము ఏదో చేద్దామనుకుంటే సుప్రీంకోర్టు దుర్మార్గంగా అడ్డుపడిందన్నట్టు నమ్మబలికారని విమర్శిం చారు. కేసు పరిష్కారమైన ప్రభుత్వం స్పందించకపోవడంతో ఇచ్చే సంకల్పం లేదని అర్థమైందని తమ్మినేని చెప్పారు. సుప్రీంకోర్టు తీర్పు తర్వాత సీఎం కేసీఆర్‌తో తాము కలిసిన సమయంలో 20 డిమాండ్లను చేశామనీ, అందులో జర్నలిస్టులకు ఇండ్ల స్థలాల డిమాండ్ ఉందని తెలిపారు. దానికి సీఎం కేసీఆర్ సానుకూలంగా స్పందించారని చెప్పారు. మరో సందర్భంలో ఖమ్మం బీఆర్ఎస్ ఆవిర్భావ సభలో సీఎం కేసీఆర్‌కు మౌఖికంగా ఈ విషయాన్ని గుర్తు చేస్తే అదే సానుకూలతను మాటల్లో కనబరిచినా అమలు చేయలేదని విమర్శించారు.

గతంలో ఇచ్చాం...మళ్లీ అధికారంలో వచ్చాక ఇస్తాం...చామల కిరణ్ కుమార్ రెడ్డి

గతంలో అధికారంలో ఉండగా కాంగ్రెస్ పార్టీ జర్నలిస్టులకు ఇండ్ల కోసం స్థలం కేటాయించిందని టీపీసీసీ ఉపాధ్యక్షులు, మీడియా ఇన్‌ఛార్జీ చామల కిరణ్ కుమార్ రెడ్డి గుర్తుచేశారు. మళ్లీ అధికారంలోకి వచ్చాక జర్నలిస్టులకు ఇండ్ల స్థలాలిస్తామనీ, ఈ అంశాన్ని మ్యానిఫెస్టోలో పొందుపరుస్తామని ఆయన హామీ ఇచ్చారు. ప్రజలకు, ప్రభుత్వానికి అనుసంధానంగా ఉండే జర్నలిజాన్ని సీఎం కేసీఆర్ బతుకనియ్యడం లేదని విమర్శించారు. బీఆర్ఎస్ ప్రభుత్వంపై జర్నలిస్టుల పోరాటం కొనసాగించాలనీ, కాంగ్రెస్ పార్టీ పోరాటానికి అండగా ఉంటుందని తెలిపారు.

మ్యానిఫెస్టోలో పెడతాం...షర్మిల

జర్నలిస్టులకు ఇండ్ల స్థలాల డిమాండ్‌ను వైఎస్సార్టీపీ ఎన్నికల మ్యానిఫెస్టోలో పెడతామని ఆ పార్టీ అధ్యక్షురాలు షర్మిల హామీ ఇచ్చారు. సాధించుకున్న బంగారు తెలంగాణలో తమ కనీస అవసరాలు తీర్చమని జర్నలిస్టులు ధర్నా చేస్తున్నారంటే, బీఆర్ఎస్ ప్రభుత్వం ఎంత దౌర్భాగ్యమైందో అర్థమవుతుందని విమర్శించారు. దివంగత ముఖ్యమంత్రి వై.ఎస్.రాజశేఖర్‌రెడ్డి జవహర్ లాల్ నెహ్రూ హౌజింగ్ సొసైటీ పేరుతో 70 ఎకరాలను కేటాయించిన విషయాన్ని గుర్తుచేశారు. జర్నలిస్టులు, వారి కుటుంబ సభ్యుల కోసం వైఎస్సార్ అనేక సంక్షేమ కార్యక్రమాలు చేపట్టారని తెలిపారు. ఆ తర్వాత అధికారంలో కొనసాగిన కాంగ్రెస్ ముఖ్యమంత్రులతో పాటు సీఎం కేసీఆర్ జర్నలిస్టులను పట్టించుకోలేదని ఆగ్రహం వ్యక్తం చేశారు.జర్న లిస్టులు చేసే ప్రతి పోరాటంలో వైఎస్సార్టీపీ భాగస్వామి అవుతుందని తెలిపారు.

సంఘటిత పోరాటంతోనే సాధ్యం...కోదండరాం

సంఘటిత పోరాటంతోనే జర్నలిస్టులు ఇండ్ల స్థలాలను సాధించుకోగలుగుతారని టీజేఎస్ అధ్యక్షులు ప్రొఫెసర్ కోదండరాం తెలిపారు. రాష్ట్రంలో భూములు ఉన్నప్పటికీ, జర్నలిస్టులకు మాత్రం ఇవ్వడం లేదని తెలిపారు. తెలంగాణ ఉద్యమం నిలబడిందే జర్నలిస్టుల వల్ల అని గుర్తుచేశారు. గతంలో మాదిరిగా సామాన్యులు భూములను కొనే పరిస్థితి లేదనీ, వాటి రేట్లు పెరిగేలా ప్రాజెక్టుల పేరుతో ప్రచాకం చేశారన్నారు. ఇక ప్రభుత్వం ఇవ్వాల్సిందేనని డిమాండ్ చేశారు. అనంతరం సీపీఐ రాష్ట్రకార్యదర్శివర్గ సభ్యులు బాలమల్లేశ్, బీయస్పీ హైదరాబాద్ జిల్లా అధ్యక్షులు రుద్రవరం సునీల్, జర్నలిస్టు అధ్యయన వేదిక అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు వేణుగోపాల్ రెడ్డి, సాధిక్, జేసీహెచ్ సీఎల్ కార్యదర్శి ఎం.ఎస్.హాష్మీ తదితరులు మాట్లాడారు.

తీర్మానం

'అర్హులైన జర్నలిస్టులందరికి ఇండ్ల స్థలాలివ్వాలని' టీడబ్ల్యూజేఎఫ్ రాష్ట్ర ప్రధానకార్యదర్శి బి. బసవపున్నయ్య ప్రవేశపెట్టిన ఏకవాక్య తీర్మానాన్ని మహాధర్నాలో పాల్గొన్న వందలాది మంది జర్నలిస్టులు చప్పట్ల ద్వారా ఏకగ్రీవంగా ఆమోదించారు. ఇండ్లస్థలాను ప్రభుత్వం మంజూరు చేసేవరకు ఆందోళన కొనసాగిస్తామని బసవపున్నయ్య ప్రకటించారు. ఈ కార్యక్రమంలో ఫెడరేషన్ ఆఫీస్ బేరర్లు పి.ఆనందం, గుడిగ రఘు, బి.రాజశేఖర్, గంద్ర నవీన్, సలీమా, ఇ చంద్రశేఖర్, కె.వివేక్, బి.విజయకుమార్, ఆర్.వెంకటేశ్వర్లు, టి.కృష్ణ, పి.భిక్షపతి, నిరంజన్, విజయానంద్, టి శ్రీనివాస్, దామోదర్, రామక్రిష్ణ, హెచ్‌యూజే అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు బి.అరుణ్ కుమార్, బి.జగదీశ్వర్, నాయకులు రత్నాకర్, రేణయ్య, మాధవరెడ్డి, సర్వేశ్వర్‌రావు, అశోక్ జిల్లాల నాయకులు, కార్యకర్తలు పెద్ద ఎత్తున హాజరయ్యారు.

భారీగా జర్నలిస్టుల హాజరు

ఇండ్ల స్థలాలు కేటాయించాలంటూ ఫెడరేషన్ నిర్వహించిన ధర్నాకు జర్నలిస్టులు వందలాదిగా హాజరయ్యారు. హైదరాబాద్‌తోపాటు అన్ని జిల్లాల నుంచి వచ్చారు. ఇండ్ల స్థలాలు ఇవ్వాలంటూ నినాదాలు ఇచ్చారు. దీంతో ధర్నా చౌక్ ప్రాంతం మార్మోమోగింది. ప్లకార్డులు, జెండాలు, ఫ్లెక్సీలు ప్రదర్శించారు. జర్నలిస్టుల ధర్నా నేపథ్యంలో పోలీసులు భారీ భద్రత ఏర్పాటు చేశారు.

అర్హులైన జర్నలిస్టులందరికి ఇండ్ల స్థలాలు...ఆర్‌యస్పీ

అధికారంలోకి వచ్చాక అర్హులైన జర్నలిస్టులందరికి ఇండ్ల స్థలాలిస్తామని బీయస్పీ రాష్ట్ర అధ్యక్షులు ఆర్.ఎస్.ప్రవీణ్ కుమార్ హామీ ఇచ్చారు. టీడబ్ల్యూజేఎఫ్ ఆధ్వర్యంలో నిర్వహించిన మహాధర్నాకు ఆయన సంఘీభావం ప్రకటించారు. ఈ మేరకు గురువారం ఒక ప్రకటన విడుదల చేశారు. 2014 ఎన్నికల మ్యానిఫెస్టోలో రూ.10 కోట్లతో జర్నలిస్టు సంక్షేమ నిధి, జర్నలిస్టులకు ఇండ్ల స్థలాలు, ఇండ్లు ఇస్తామని హామీ ఇచ్చి బీఆర్ఎస్ పార్టీ మరిచి పోయిందని విమర్శించారు. భూపాలపల్లి, ఇతర కొన్ని జిల్లాల్లో జర్నలిస్టుల కోసం కేటాయించిన ఇండ్ల స్థలాలను అధికార పార్టీకి చెందిన నాయకులు కబ్జా చేసేందుకు చేసిన యత్నాలను జర్నలిస్టులు తిప్పికొట్టారని తెలిపారు. హైదరాబాద్‌లో జర్నలిస్ట్ భవన్ నిర్మిస్తామనీ, అందరికి జర్నలిస్ట్ అక్రిడియేషన్ కార్డులు, హెల్త్ కార్డులు అందజేస్తామని చెప్పి ఇంత వరకు ఎంత మందికి ఇచ్చారో లెక్క జెప్పాలని డిమాండ్ చేశారు.

చదవడమనేది కేవలం కుతూహలానికి, మానసిక ఆనందానికి మాత్రమే పరిమితం కాకుండా సమాజాన్ని మార్చడానికి ఉపయోగపడాలి.
- పుచ్చలపల్లి సుందరయ్య

జపాన్‌లోని హిరోషిమా నగరంలో మేనెల 19-21 తేదీల్లో జరిగే జీ7 శిఖరాగ్ర సమావేశాల్లో పాల్గొని స్వదేశం చేరుకొని ప్రతిపక్షంతో మంతనాలు జరిపేందుకు బైడెన్ నిర్ణయించుకున్నారు. సాధారణంగా ప్రపంచ నేతల పర్యటనలు అనేక అంశాలను పరిగణనలోకి తీసుకొని ఎంతో ముందుగానే నిర్ణయిస్తారు. అలాంటి బైడెన్ యంత్రాంగం రుణ పరిమితి అంశాన్ని, ప్రతిపక్ష పార్టీ ఎత్తుగడను ఎలా విస్మరించిందన్నది అందరూ సంధిస్తున్న ప్రశ్న. ఇప్పటికే డాలరును పక్కకు నెట్టి చైనా కరెన్సీని అనేక దేశాలు స్వీకరిస్తున్నాయి. కొన్ని దేశాలు డాలర్లకు బదులు బంగారాన్ని కొనుగోలు చేసి జాగ్రత్త పడుతున్నాయి. జీతాలు చెల్లించలేక చేతులు ఎత్తేస్తే రేటింగ్ తగ్గుతుంది. అన్నింటికీ మించి అమెరికాను లెక్కచేసే వారు ఉండరు.

అప్పులోడు-చెప్పులోడు-అమెరికావాడు!

ఈ నెల 24న సిడ్నీలో జరగాల్సిన చైనా వ్యతిరేక అమెరికా, భారత్, ఆస్ట్రేలియా, జపాన్ కూటమి క్వాడ్ (చతుష్టయం) సమావేశాలకు తాను హాజరు కావటం లేదని అమెరికా అధినేత జో బైడెన్ చివరి నిమిషంలో చెప్పటంతో అసలా సమావేశాన్నే రద్దు చేస్తున్నట్లు ఆతిధ్య ఆస్ట్రేలియా ప్రకటించింది. దాంతో అక్కడేదో వీర శూర నిర్ణయాలు చేస్తారు, చైనాను కట్టడి చేస్తారని ఎన్నో కలలు గంటూ అమెరికాను నమ్ముకున్న దేశాలు ఆశాభంగం చెందాయి. కుక్కతోక పట్టుకొని గోదావరి ఈదాలని చూసే వారి పరిస్థితిని ఇది గుర్తుకు తెచ్చింది. కూటమిలోని నాలుగు దేశాలూ సమాన భాగస్వాములని చెప్పారు. జరిగిన పరిణామాలను చూస్తే విశ్వగురువుగా, అమెరికాను కూడా కట్టడి చేస్తున్నారని భక్తుల నుంచి నీరాజనాలు అందుకుంటున్న మన ప్రధాని నరేంద్రమోడీతో సహా ఎవరితోనూ సంప్రదింపులు జరిపినట్లు కనపడదు. సమావేశం రద్దైనా మన ప్రధాని నరేంద్రమోడీ సిడ్నీ వెళతారట. పెళ్లి రద్దయినా వండిన వంట వృధా అవుతుంది ఏమనుకోకుండా వచ్చి తిని వెళ్లండి అన్నట్లుగా ఎలాగూ వస్తామన్నారుగా రండి ఏదో ఒకటి మాట్లాడుకుందాం అని ఆతిధ్యం దేశం కోరి ఉండవచ్చు. కొత్తగా చేసుకొనే ఒప్పందాలు, మన దేశానికి ఒరగబెట్టే అంశాలు కూడా ఏమీ లేవు. అలాంటప్పుడు వెళ్లటం ద్వారా మన పరువు సంగతేమిటి అన్నది ప్రశ్న. ఆస్ట్రేలియా వెళుతూ 22వ తేదీన పాపువా న్యూగినియా(పిఎన్‌జి)లో పసిఫిక్ సముద్ర దీవుల దేశాల సమావేశంలో పాల్గొనే పర్యటనను కూడా బైడెన్ రద్దు చేసుకున్నాడు. సమావేశం సంగతి తరువాత ఆ రోజు తమ ప్రభుత్వం ప్రకటించిన సెలవు రద్దైందే అని పిఎన్‌జి



పౌరులు నిట్టూర్పు విడిచి ఉంటారు. వైట్ హౌస్‌లో ఎవరు ఉన్నప్పటికీ అమెరికాకు అగ్రస్థానం అన్నదే విధానంగా ఉంటుంది. ఇప్పుడు కూడా జరిగింది. దక్షిణ చైనా సముద్రం, ఆసియా పసిఫిక్ ప్రాంతంలో చైనా పెత్తనం పెరిగిపోతోంది, దాన్ని అడ్డుకొనేందుకు అందరూ కలవాలన్న అమెరికా పథకంలో మన దేశం కూడా భాగస్వామిగా ఉందన్నది పచ్చినిజం. మన ప్రయోజనాలను కాపాడుకొనేందుకు ఏమి చేసినా దాన్ని తప్పుపట్టనవసరం లేదు. కానీ అమెరికా వాడి కోసం మనం అర్రులు చాచటమే తిప్పలు తెస్తోంది. సిడ్నీ సమావేశానికి డుమ్మా కొట్టటానికి రావటం లేదన్న సమాచారం తప్ప దానికి బైడెన్ చెప్పిన కారణం ఏమిటో ఎవరు చెప్పరు.

ప్రస్తుతం అమెరికా ప్రభుత్వ రుణపరిమితి 31.4లక్షల కోట్ల డాలర్లు. దాన్ని మించి అసాధారణ పరిస్థితి అనే నిబంధనను సాకుగా చూపి జనవరిలో ఇప్పటికే అప్పులు చేశారు. జూన్ ఒకటవ తేదీనాటికి అమెరికా రుణ పరిమితిని ఇంకా పెంచి చేసిన అప్పులకు లేదా కొత్త అప్పులకు పార్లమెంటు అనుమతి ఇవ్వకపోతే ఆ రోజున చెల్లించాల్సి ప్రభుత్వ, మిలిటరీ సిబ్బంది వేతనాలు, పెన్షన్లు ఖాతాల్లో పడవు. అదే జరిగితే అమెరికా అర్థిక వ్యవస్థకు తీవ్ర నష్టం జరుగుతుంది. ప్రభుత్వ పరువు గంగలో కలుస్తుంది. గడచిన 63సంవత్సరాల్లో 78సార్లు అమెరికా పార్లమెంటు రుణపరిమితి ప్రతిపాదనలను ఆమోదించింది. ప్రజాప్రతినిధుల సభలో మెజారిటీగా ఉన్న ప్రతిపక్ష రిపబ్లికన్లు వచ్చే ఏడాది జరిగే ఎన్నికల్లో డెమోక్రాట్లను దెబ్బతీసేందుకు రుణ పరిమితిని ఆయుధంగా చేసుకొనేందుకు చూస్తున్నారని, ఈ సారి గతం మాదిరి అమోదముద్ర పడదని బైడెన్‌కు తెలుసు. చతుష్టయం, ఇతర సమావేశాలు, సభల పేరుతో ఊరేగుతూ ఉంటే జూన్ ఒకటి గడువులోగా ప్రతిపక్షాన్ని బతిమిలాడుకోకపోతే పరువు దక్కదు. అందువలన ఒక్క రోజు ఆలస్యం చేసినా కుదరదని అర్థమైంది. జపాన్‌లోని హిరోషిమా నగరంలో మేనెల 19-21 తేదీల్లో జరిగే జీ7 శిఖరాగ్ర సమావేశాల్లో పాల్గొని స్వదేశం చేరుకొని ప్రతిపక్షంతో మంతనాలు జరిపేందుకు బైడెన్ నిర్ణయించుకున్నారు. సాధారణంగా ప్రపంచ నేతల పర్యటనలు అనేక అంశాలను పరిగణనలోకి తీసుకొని ఎంతో ముందుగానే నిర్ణయిస్తారు. అలాంటి బైడెన్ యంత్రాంగం రుణ పరిమితి అంశాన్ని, ప్రతిపక్ష పార్టీ ఎత్తుగడను ఎలా విస్మరించిందన్నది అందరూ సంధిస్తున్న ప్రశ్న. ఇప్పటికే డాలరును పక్కకు నెట్టి చైనా కరెన్సీని అనేక దేశాలు స్వీకరిస్తున్నాయి. కొన్ని దేశాలు డాలర్లకు బదులు బంగారాన్ని కొనుగోలు చేసి జాగ్రత్త పడుతున్నాయి. జీతాలు చెల్లించలేక చేతులు ఎత్తేస్తే రేటింగ్ తగ్గుతుంది. అన్నింటికీ మించి అమెరికాను లెక్కచేసే వారు ఉండరు.

అప్పులోడు చెప్పులోడి వెంట వెళ్ల కూడదన్నది ఒక లోకోక్తి. అప్పులిచ్చిన వారు ఎక్కడబడితే అక్కడ నిలవేస్తారు గనుక వారిని తప్పించుకొనేందుకు అప్పులోడు వెంట ఉన్నవారిని ఎటువైపు తీసుకువెళతాడో చెప్పలేం. చెప్పులోడు తాను ఎటునడిచినా ఏమీ కాదు గనుక ముళ్ల, మీద రాళ్ల మీద తాను నడుస్తూ వెంట ఉన్నవారిని ఇబ్బంది పెడతాడు. తాజాపరిణామంతో అమెరికా వెనుక నడుస్తున్నవారి పరిస్థితి ఇప్పుడు అలాగే ఉంది. మామ చివాట్లు వేసినందుకు కాదు తోడల్లుడు తొంగిచూసినందుకు అన్నట్లుగా సిడ్నీ సమావేశానికి డుమ్మా కొట్టి ఉపగ్రహాలను నిరాశకు గురిచేసిన జో బైడెన్‌ను ఏమీ అనలేక చతుష్టయ సమావేశ రద్దు గురించి చైనా తనకు అనుకూల ప్రచారం చేసుకుంటుంది కదా! అని అనేక మంది వాపోతున్నారు. ప్రపంచ రాజకీయాలు, విదేశాంగ విధానాల్లో స్వతంత్ర వైఖరికి బదులు ఒక దేశం అందునా ఎక్కడ వదిలి వేస్తుందో తెలియని అమెరికా తోకపట్టుకుపోతే ఇలాగే ఉంటుంది. ■

పార్టీ అంతర్గత ప్రజాస్వామ్యం అంటే పార్టీ కామ్రేడ్స్ ఎవరైనా భిన్నాభిప్రాయం ఉంటే పార్టీ వేదికలలో వాటిని వెలిబుచ్చేందుకు హక్కు కలిగివుంటారు. అందుకు ఎలాంటి ఆటంకాలు ఉండకూడదు. భిన్నాభిప్రాయాలను తొక్కిపట్టే ప్రయత్నం అనుమతించకూడదు. కేంద్రీకృత ప్రజాస్వామ్య సూత్రాన్ని అన్వయించడం అంటే ఒకసారి నిర్ణయం తీసుకున్నాక మెజార్టీ అభిప్రాయం సమిష్టి నిర్ణయం అవుతుంది. వ్యక్తిగత అభిప్రాయాలు లేదా మైనార్టీ అభిప్రాయం గలవారు కూడా దాన్ని ఆమోదించి అమలు చేయాలి. మైనార్టీ అభిప్రాయాన్ని బేఖాతరు చేయడం గానీ పార్టీ వెలుపల వ్యక్తిగత అభిప్రాయాలు లేదా మైనార్టీ అభిప్రాయం అమలుకు ప్రయత్నించడం కేంద్రీకృత ప్రజాస్వామ్య సూత్రాలకు విరుద్ధం.

1967 నిర్మాణ రంగంలో మన కర్తవ్యాలు అనే సిద్ధాంత పత్రం ఆయన ప్రధాన కార్యదర్శిగా ఉన్నప్పడే ఆమోదించబడింది. ఉమ్మడి కమ్యూనిస్టు పార్టీలో కార్యకర్తల పట్ల సరైన క్యాడర్ విధానం రూపొందించుకోవడంలో వైఫల్యాన్ని ఆ పత్రం సూటిగా పేర్కొంది. మార్క్సిజం, లెనినిజానికే అంకితమైన క్యాడర్ లేకుండా ఒక కమ్యూనిస్టుపార్టీ గాని విప్లవోద్యమం గాని నిర్మించడం సాధ్యం కాదు. ఇందుకోసం భవిష్యత్తులో ఉపయోగపడే పార్టీ కార్యకర్తలను గుర్తించాలి. వివిధ తరగతుల ప్రజలలో పని చేసేందుకు అవసరమైన విధంగా వారిని అభివృద్ధి చేసి శిక్షణ ఇవ్వాలి. పూర్తికాలం కార్యకర్తల, వారి కుటుంబాల కనీస అవసరాలకు తగువిధంగా పార్టీ ఏర్పాట్లు చేయాలి.

సుందరయ్య వారసత్వాన్ని కొనసాగిద్దాం


ప్రకాష్ కరత్

మన దేశ కమ్యూనిస్టు ఉద్యమ ప్రసిద్ధ నేతల్లో కామ్రేడ్ పుచ్చలపల్లి సుందరయ్య ఒకరు. ఉద్యమానికి ఆయన అందించిన అనేకానేక సేవలలో రెండు ప్రధానమైనవి. దీర్ఘకాలం నిలిచి ఉండేవి. అందులో ఒకటి పార్టీ నిర్మాణంలో ఆయన నిర్వహించిన పాత్ర. గ్రామసీమలలో వ్యావసాయక సమస్య పట్ల ఆయన రూపొందించిన మార్క్సిస్టు దృక్పథం. విప్లవాత్మక పార్టీ నిర్మాణంలో ఆయన పాత్ర గురించి ఈ వ్యాసంలో నేను దృష్టి కేంద్రీకరిస్తాను. తాను 1930లో కమ్యూనిస్టునయ్యానని సుందరయ్య స్వయంగా చెప్పుకున్నారు. దక్షిణ భారత దేశంలో కమ్యూనిస్టు పార్టీ నిర్మాణం కోసం నియోగించబడిన అమీర్ హైదర్ ఖాన్ అరెస్టు తర్వాత ఆయన నిర్మాణ దక్షత బాగా ప్రస్ఫుటమైంది. యువ సుందరయ్య పార్టీ ఆర్గనైజర్‌గా 1934లో బాధ్యతలలో ప్రవేశించారు. అప్పుడాయన వయస్సు 22. అవిభక్త కమ్యూనిస్టు పార్టీ సీపీఐ కేంద్ర కమిటీలో ఆయన సభ్యుడయ్యారు. మీరట్ కుట్ర కేసు ఖైదీల విడుదల తర్వాత దేశంలో కమ్యూనిస్టు పార్టీ నిర్మాణం కోసం ఏర్పడిన తొలి సంఘటిత వేదిక అదే. కేంద్రీకృత ప్రజాస్వామ్య సూత్రాల ప్రాతిపదికన కమ్యూనిస్టు పార్టీని నిర్మించవలసిన అవసరాన్ని తొలిగా గుర్తించిన వారిలో సుందరయ్య ఒకరు. అలాగే పార్టీకి ఒక అఖిల భారత కేంద్రం ఉండాలనీ ఆయన అర్థం చేసుకున్నారు. సుందరయ్యలోని ఈ విశిష్టతను కామ్రేడ్ బి.టి రణదివే ఆయన అంతిమ యాత్ర సభలో గొప్పగా చెప్పారు. "పార్టీ మూల సూత్రాల కోసం పోరాటం, మరే అంశం కన్నా పార్టీయే సర్వోన్నత్యం కోసం పోరాటం, పార్టీ విప్లవ క్రమశిక్షణ కోసం పోరాటం ఇవే కామ్రేడ్ సుందరయ్య చేసిన పోరాటాలు. ఇవే ఆయనను పార్టీలో అత్యున్నత నాయకుడుగా నిలిపాయి." కమ్యూనిస్టు పార్టీ నిర్మాణ స్వరూపంలో కీలకమైన అంశం కేంద్రీకృత ప్రజాస్వామ్యం. ఈ ప్రాతిపదికపై పోరాటమే కామ్రేడ్ సుందరయ్య, కామ్రేడ్ బసవపున్నయ్య తదితరులు భారత కమ్యూనిస్టు పార్టీ (మార్క్సిస్టు) నిర్మించేలా చేశాయి. సైద్ధాంతిక రాజకీయ నిర్మాణ రంగాలలో రివిజనిస్టు సూత్రాలపై పోరాటానికి నడిపించాయి.

కేంద్రీకృత ప్రజాస్వామ్యం విశిష్టత

పార్టీ నిర్మాణంలో కర్తవ్యాలు పేరిట 1967లో రూపొందిన పత్రాన్ని కామ్రేడ్ సుందరయ్య, కామ్రేడ్ బసవపున్నయ్యలు రాశారు. పార్టీలో కేంద్రీకృత ప్రజాస్వామ్యాన్ని పునరుద్ధరించడం ఈ పత్రం ఉద్దేశం. కేంద్రీకృత ప్రజాస్వామ్యం అంటే ఏమిటో ఆ పత్రం ఇలా వివరించింది... మన పార్టీలో పై కమిటీలు పార్టీ సభ్యులతో ఎన్నుకోబడతాయి గనక వారి విశ్వాసం

పార్టీ నిర్మాణంలో కర్తవ్యాలు పేరిట 1967లో రూపొందిన పత్రాన్ని కామ్రేడ్ సుందరయ్య, కామ్రేడ్ బసవపున్నయ్యలు రాశారు. పార్టీలో కేంద్రీకృత ప్రజాస్వామ్యాన్ని పునరుద్ధరించడం ఈ పత్రం ఉద్దేశం. కేంద్రీకృత ప్రజాస్వామ్యం అంటే ఏమిటో ఆ పత్రం ఇలా వివరించింది... మన పార్టీలో పై కమిటీలు పార్టీ సభ్యులతో ఎన్నుకోబడతాయి గనక వారి విశ్వాసం పొందినవారై ఉంటారు. అందువల్లనే వారికి పార్టీ వ్యవహారాలు నిర్వహించడానికి అవసరమైన సాధికారత లభిస్తుంది. వ్యక్తి సంస్థ పట్ల విధేయత కలిగి ఉండటం, మైనారిటీగా ఉన్నవారు మెజారిటీకి లోబడి ఉండటం, దిగువ కమిటీ పై కమిటీకి లోబడి ఉండటం, అన్ని భాగస్వామ్య వ్యవస్థలూ కేంద్ర కమిటీకి లోబడి ఉండటం జరగాలి. కేంద్రీకృత అనేది ప్రజాస్వామ్యం నుంచి వేరుగా ఉండదు. ఆ ప్రజాస్వామ్యమే దాని ప్రాతిపదికగా ఉంటుంది.

పొందినవారై ఉంటారు. అందువల్లనే వారికి పార్టీ వ్యవహారాలు నిర్వహించడానికి అవసరమైన సాధికారత లభిస్తుంది. వ్యక్తి సంస్థ పట్ల విధేయత కలిగి ఉండటం, మైనారిటీగా ఉన్నవారు మెజారిటీకి లోబడి ఉండటం, దిగువ కమిటీ పై కమిటీకి లోబడి ఉండటం, అన్ని భాగస్వామ్య వ్యవస్థలూ కేంద్ర కమిటీకి లోబడి ఉండటం జరగాలి. కేంద్రీకృత అనేది ప్రజాస్వామ్యం నుంచి వేరుగా ఉండదు. ఆ ప్రజాస్వామ్యమే దాని ప్రాతిపదికగా ఉంటుంది.

'మన పార్టీలో ప్రజాస్వామ్యం అంటే పార్టీ సమావేశాలు జరపడం, సరైన నాయకత్వంలో వాటిని నిర్వహించడం, అవసరమైన సన్నాహాలతో సావధాన చర్చలతో తీర్మానాలు ఆమోదించడం, జాగ్రత్తగా ప్రతిపాదనలు తయారు చేసిన తర్వాత ఎన్నికలు నిర్వహించడం. మా పార్టీలో ప్రజాస్వామ్యం అంటే నాయకత్వం లేని ప్రజాస్వామ్యం కాదు, కుహనా ప్రజాస్వామ్యం గానీ పార్టీలో



అరాచకం గానీ కాదు."

"పార్టీ అంతర్గత ప్రజాస్వామ్యాన్ని ఉన్నత ప్రమాణాలకు తీసుకు వస్తేనే ఆ ప్రాతిపదికన పార్టీ నాయకత్వంలో ఉన్నత స్థాయి కేంద్రీకృత నాయకత్వాన్ని సాధించగలం'. సుందరయ్య దృష్టిలో కేంద్రీకృత ప్రజాస్వామ్యం ప్రాతిపదికగా నడిచే క్రమశిక్షణాయుతమైన పార్టీ అన్నిటికన్నా కీలకం. వర్గ పోరాటాలు ప్రజా పోరాటాలు పెంపొందించడం, కార్మిక కర్షక ఐక్యత, పాలక వర్గాలకు వ్యతిరేకంగా పోరాటం, బూర్జువా భూస్వామ్య రాజ్యం శ్రామికవర్గంపై సాగించే నిర్బంధానికి వ్యతిరేకంగా పోరాడటం ఇవన్నీ కూడా ఆ విధమైన క్రమశిక్షణ గల పార్టీపైనే ఆధారపడి ఉంటాయి. 1964 నుంచి 1976 వరకూ ఆయన సీపీఐ(ఎం) ప్రధాన కార్యదర్శిగా బాధ్యతలు నిర్వహించిన పన్నెండేండ్ల కాలంలో ఈ లక్ష్య సాధనకే ఆయన కృషి చేశారు. సరైన మార్క్సిస్టు, లెనినిస్టు మూలసూత్రాల ప్రాతిపదికన అలాంటి పార్టీ నిర్మాణం కోసం మనం సుందరయ్య వారసత్వాన్ని ముందుకు తీసుకుపోవాలి.

దిద్దుకోవలసిన అంశాలు

కేంద్రీకృత ప్రజాస్వామ్య సూత్రాల ప్రాతిపదికన పార్టీ నిర్మాణాన్ని, పని విధానాన్ని పటిష్టం చేసుకోవడం అవసరం. సమిష్టి పని విధానం వ్యక్తిగత బాధ్యత, విమర్శ, ఆత్మ విమర్శ పద్ధతిలో పార్టీ కృషిని వ్యక్తిగత కృషిని సమీక్షించుకోవడం అవసరం. పార్టీ శాఖలలో స్వేచ్ఛగా నిర్మొహమాటంగా చర్చల ద్వారా పార్టీ అంతర్గత ప్రజాస్వామ్యాన్ని అమలు చేయాలి. మెజార్టీ అభిప్రాయాన్ని కమిటీ అభిప్రాయంగా అమలు చేయడం మైనార్టీ అభిప్రాయాన్ని కూడా పార్టీ వేదికలలో వినిపించే అవకాశం ఉండేలా హామీ కల్పించడం జరగాలి. పార్టీ కేంద్ర కమిటీ జూన్ నుంచి ఆగస్టు మధ్య కాలంలో దిద్దుబాటు కార్యక్రమాన్ని అమలు చేయాలని పిలుపునిచ్చింది. పార్టీ కమిటీల పని పద్ధతులు తీరు కూడా దిద్దుబాటు అంశాల్లో భాగంగా ఉన్నాయి. కమిటీలు కేంద్రీకృత ప్రజాస్వామ్య పద్ధతిలో పని చేయిస్తున్నామా లేదా అనేది మనం పరీక్షించుకోవాలి. కేంద్రీకృత ప్రజాస్వామ్య పద్ధతి నుంచి వైదొలగడం, ఉల్లంఘించడం ఏమైనా జరిగిందా అని నిశితంగా పరిశీలించి తప్పులను ఎత్తిచూపాలి. పార్టీ అంతర్గత ప్రజాస్వామ్యం అంటే పార్టీ కామ్రేడ్స్ ఎవరైనా భిన్నాభిప్రాయం ఉంటే పార్టీ వేదికలలో వాటిని వెలిబుచ్చేందుకు హక్కు కలిగివుంటారు. అందుకు ఎలాంటి ఆటంకాలు ఉండకూడదు. భిన్నాభిప్రాయాలను తొక్కిపట్టే ప్రయత్నం అనుమతించకూడదు. కేంద్రీకృత ప్రజాస్వామ్య సూత్రాన్ని అన్వయించడం అంటే ఒకసారి నిర్ణయం తీసుకున్నాక మెజార్టీ అభిప్రాయం సమిష్టి నిర్ణయం అవుతుంది. వ్యక్తిగత అభిప్రాయాలు లేదా మైనార్టీ అభిప్రాయం గలవారు కూడా దాన్ని ఆమోదించి అమలు చేయాలి. మైనార్టీ అభిప్రాయాన్ని బేఖాతరు చేయడం గానీ పార్టీ వెలుపల వ్యక్తిగత అభిప్రాయాలు లేదా మైనార్టీ అభిప్రాయం అమలుకు ప్రయత్నించడం కేంద్రీకృత ప్రజాస్వామ్య సూత్రాలకు విరుద్ధం. ఇది ముఠాతత్వానికి లేదా గ్రూపులు కట్టడానికి దారితీస్తుంది.

అదే సమయంలో నిరంకుశాధికార పద్ధతులు గానీ, వ్యక్తిగత అభిప్రాయాల లేదా మైనార్టీ అభిప్రాయాలను తొక్కిపట్టడానికి ప్రయత్నించడం కూడా కేంద్రీకృత ప్రజాస్వామ్య పద్ధతులకు వ్యతిరేకమే. పార్టీ నిబంధనావళిలో పొందుపర్చబడిన కేంద్రీకృత ప్రజాస్వామ్యం అన్ని కోణాలనూ అమలు చేసేవిధంగా కమిటీలు పనిచేస్తున్నాయా అనే విషయాన్ని అన్ని కమిటీలు సమీక్షించవలసి ఉంటుంది.

వ్యక్తిగత ధోరణి, స్వీయ మానసిక ధోరణి, నిరంకుశాధికార పోకడలు, ఉదారవాదం కేంద్రీకృత ప్రజాస్వామ్య సూత్రాల ఉల్లంఘనకు మూల కారణాలుగా వస్తున్నాయని నిర్మాణంపై కోల్‌కతా ప్లీనం నిర్దిష్టంగా ఎత్తిచూపింది. సమీక్షలో అలాంటివి ఉన్నాయని గుర్తిస్తే వాటిని దిద్దుకోవడానికి చర్యలు చేపట్టాలి. పార్టీ పనికి వచ్చే కార్యకర్తలను గుర్తించడం వారిని తీర్చిదిద్దడం అనే మరో గొప్ప లక్షణం సుందరయ్యలో ఉండేది. తొలి రోజుల్లో ఆయన ఆంధ్రా, తెలంగాణలలో పార్టీ శాఖలు స్థాపించడం మొదలుపెట్టినప్పుడు తర్వాత తను పార్టీ కేంద్రంలో ఆర్గనైజర్‌గా బాధ్యతలు అప్పగించబడినప్పుడు ఈ లక్షణం ప్రస్ఫుటమైంది.

క్యాడర్ విధానం కీలకం

1967 నిర్మాణ రంగంలో మన కర్తవ్యాలు అనే సిద్ధాంత పత్రం ఆయన ప్రధాన కార్యదర్శిగా ఉన్నప్పుడే ఆమోదించబడింది. ఉమ్మడి కమ్యూనిస్టు పార్టీలో కార్యకర్తల పట్ల సరైన క్యాడర్ విధానం రూపొందించుకోవడంలో వైఫల్యాన్ని ఆ పత్రం సూటిగా పేర్కొంది. మార్క్సిజం, లెనినిజానికే అంకితమైన క్యాడర్ లేకుండా ఒక కమ్యూనిస్టుపార్టీ గాని విప్లవోద్యమం గాని నిర్మించడం సాధ్యం కాదు. ఇందుకోసం భవిష్యత్తులో ఉపయోగపడే పార్టీ కార్యకర్తలను గుర్తించాలి. వివిధ తరగతుల ప్రజలలో పని చేసేందుకు అవసరమైన విధంగా వారిని అభివృద్ధి చేసి శిక్షణ ఇవ్వాలి. పూర్తికాలం కార్యకర్తల, వారి కుటుంబాల కనీస అవసరాలకు తగువిధంగా పార్టీ ఏర్పాట్లు చేయాలి. దురదృష్టవశాత్తూ మనం ఈనాటి అవసరాలకు తగినట్టుగా ఈ క్యాడర్ విధానం అమలుపర్చలేకపోతున్నాం. మన పూర్తికాలం కార్యకర్తలు వివిధ స్థాయిల్లో రాజకీయ నిర్మాణ వ్యవహారాల నాయకులుగా ఉండాలి. కాని మన లోపభూయిష్టమైన దృష్టి కోణం కారణంగా చాలామంది కార్యకర్తలు కేవలం పని చేసే (ఉద్యోగస్తులుగా) వారిగా మిగిలిపోతున్నారు.

నాయకత్వ స్థాయి కార్యకర్తలకు అవసరమైన రాజకీయ, సైద్ధాంతిక స్థాయి లేకుండా పోతున్నది. అందువల్ల పార్టీ నిర్మాతగా సుందరయ్య పని విధానం నుంచి నేర్చుకోవలసిన ఒక అతి ముఖ్యమైన పాఠం పార్టీ క్యాడర్‌ను పెంపొందించడం, తీర్చిదిద్దడం. ఆయన వేసిన బాటలో ముందుకు సాగుదాం. సీపీఐ(ఎం)ను, కమ్యూనిస్టు ఉద్యమాన్ని శక్తివంతం చేసి ముందుకు నడిపించేందుకు మనం చేసే పోరాటంలో మనం సుందరయ్య అందించిన ఈ మహత్తర వారసత్వాన్ని కొనసాగించేందుకు దీక్షబూనుదాం.

(నేడు పి.ఎస్ 38వ వర్ధంతి)

- అనువాదం: తెలకపల్లి రవి

రెడ్ సెల్యూట్ సుందరయ్యా...



ఒకరో ఇద్దరో
వారసులుంటే అది
రక్త సంబంధం

లక్షలాది మంది నీ
వారసులుంటే అది
కమ్యూనిస్టు సంబంధం!

పిల్లలు లేరని మీకు
ఎవరంటారు చెప్పు!
మా చూపుల్లో మీ రూపం
చూడకుండా ఉంటారా!

అందరూ నావాళ్ళేనని
అనుకున్నారు మీరు
అందుకే మీ ఆశయానికి
వారసులమయ్యాం మేము

ఈ తెలుగు నేల నిన్ను కనీ
ధన్యభూమిగా మారింది
నీ చరితను భరతజాతి
నింపుకొని మెరిసింది!

త్యాగాలను తనువంతా
కప్పుకొని బ్రతికినోళ్ళు
నీలాంటి నిప్పులాంటి
నేతలు మాకున్నందుకు
గర్వంగా, ధైర్యంగా
మునుముందుకు పోతున్నం

సుందరయ్యా! మా సుందరయ్యా
మా అందరి అడుగుజాడ నీవయ్యా!
కామ్రేడ్ సుందరయ్యా! సుందర కామ్రేడువయ్యా!

- కె. ఆనందాచారి

పెరియార్ సచ్చీరామాయణ్ : ఒక కనువిప్పు

సుప్రసిద్ధ నాస్తికవాది, సంఘ సంస్కర్త, ద్రవిడ ఉద్యమానికీ ఆత్మగౌరవ ఉద్యమానికీ రూపకల్పన చేసిన పెరియార్ ఇరోడ్ వెంకట రామస్వామి నాయకర్ (1879-1973) చేసిన పనుల్లో 'కీమాయణం' రాయడం కూడా ఒకటి! ఆయన వాల్మీకి రామాయణానికి 1944లో 'కీమాయణం' అనే పేరుతో అరవైనాలుగు పేజీల వ్యాఖ్యానం ప్రకటించారు. అది వాల్మీకి రామాయణానికి హేతుబద్ధమైన విశ్లేషణ! ఆయన రాసింది తమిళంలో అయితే హిందీ, ఇంగ్లీషు ఇంకా ఇతర భారతీయ భాషల్లో అనువాదాలు వచ్చాయి. అవన్నీ పెరియార్ భావజాలాన్ని ఈ దేశ ప్రజలకు అందించాయి. హిందీలో 'సచ్చీ రామాయణ్' అని, ఇంగ్లీషులో RAMAYANAM A TRUE READING అని, తెలుగులో 'యదార్థ రామాయణం' అనీ వచ్చాయి. రామాయణం అందరికీ తెలిసిందే కదా? ఇంకా, మళ్ళీ పెరియార్ ఏం రాశారూ? అని కొందరికి అనుమానం రావచ్చు. రామాయణాలదేం ఉంది? భారతీయ భాషల్లో వివిధ కాలాల్లో రాసిన రామాయణాలు వేల సంఖ్యలో ఉన్నాయి. ఎవరి సృజనాత్మకతను వారు జోడించి, చిలువలు పలువలుగా రాసేసుకున్నారు. వేయి పడగలు రాసిన తెలుగు సంప్రదాయకవి విశ్వనాథ సత్యనారాయణ కూడా ఓ రామాయణమే రాసి, జ్ఞానపీఠానికెక్కారు. అయితే, ఇవన్నీ ఒకే మూసలో పోసిన విధంగా... రాముడనే కల్పిత పాత్ర - అయిన 'దేవుడి' మీద భక్తి పారవశ్యంలో రాసినవి. వీరంతా వాల్మీకి రామాయణాన్ని మార్చి, అందులో కొత్త సంగతులు చేర్చి రాశారు. రామాయణం రాయని వాడు కవే కాదు - అనే అభిప్రాయం గతంలో ఉండేది కూడా!


డాక్టర్ దేవరాజు మహారాజు

పెరియార్ నాస్తికుడు గనుక, వాల్మీకి రామాయణంలోని కథను పాత్రల్ని, ఒక్కొక్కటిగా విశ్లేషించి పాఠకుల కళ్ళు తెరిపించాడు. "రామాయణం కల్పిత గాథ" అని స్వయంగా శంకరాచార్యే ప్రకటించాడు. ఎందుకూ? అంటే... ఆయన దేవుడు - శంకరుడు. విష్ణుదేవుడి మహిమలు ఆయన ఒప్పుకోడు. ఆ వైరుధ్యం వల్లనే కదా వీరశైవులు, వీరవైష్ణవులు హెూరాహెూరి పోట్లాడుకునే వారు? "దక్షిణ భారతదేశంలో ఉన్న ద్రావిడుల్ని లొంగదీసుకోవడానికి వారిని బానిసలుగా చేసుకోవడానికి ఉత్తరాది నుంచి వచ్చిన ఆర్యులు రాసుకున్న కల్పిత గాథ ఇది" అని డిస్కవరీ ఆఫ్ ఇండియాలో భారత తొలి ప్రధాని పండిట్ జవహర్‌లాల్ నెహ్రూ రాశారు. ఈ అభిప్రాయాలన్నింటినీ పెరియార్ తన రచనలో తెలియజేపుతూనే, మరో విషయం కూడా నిర్ధారించారు. మన పంచతంత్రం, అరేబియన్ నైట్స్ కథల్లాగా రామాయణం కూడా కల్పిత గాథే... అని!! వాల్మీకి రామాయణంలో రాముడు దుర్మార్గుడని, మోసగాడని రాస్తే, తర్వాత కాలంలో వచ్చిన వైదిక మత రచయితలు, అనువాదకులు - రాముడు మంచివాడని, సచ్ఛీలుడని మార్చి రాసి, ఆ పాత్రకు దైవత్వం అంటగట్టారని అన్నాడు పెరియార్. అసలైతే రామాయణం ధర్మస్థాపనకు సంబంధించిన రచనే కాదని కూడా కొట్టిపారేశాడు.

నిజమనేది ఎప్పుడూ ఒక్కటే ఉంటుంది. అబద్ధాలు మాత్రమే అనేకం ఉండే ఆస్కారముంది. రామాయణంలోని అబద్ధాలు పరిశీలిస్తే... రామభక్తులే మూర్ఛపోవాల్సిన పరిస్థితి ఉంది. ఉదాహరణకు వాల్మీకి రామాయణంలో రాముడి తండ్రి దశరథుడికి 350మంది భార్యలు. అదే కంభ రామాయణంలో ఆయనకు 60వేల మంది భార్యలు. ఇందులో ఏది నిజం? కైకేయిని వివాహం చేసుకునే సమయంలో దశరథుడు కైకేయి తండ్రికి ఒక వాగ్దానం చేస్తాడు. అదేమంటే... కైకేయికి పుట్టిన వాడికే పట్టాభిషేకం చేస్తానని! మరి కైకేయి పుత్రుడు భరతుడయినప్పుడు అతనికి పట్టాభిషేకం ఎందుకు చేయలేదు? తన దగ్గరే ఉంచుకుని, పరిపాలనకు సంబంధించిన అంశాలు ఎందుకు నేర్పించలేదూ? పైగా కైకేయి తండ్రి పాలించే కేకయ రాజ్యానికి పంపించాడెందుకూ? రాముడి పాదుకలు తీసుకుపోవడానికి భరతుడు అడవికి వెళ్ళి రాముణ్ణి కలిసినప్పుడు - స్వయంగా రాముడే భరతుడికి ఈ విషయం గుర్తు చేసాడు. (అరణ్యకాండ 107వ అధ్యాయం) దశరథుడు చేతకాని వాడు, శక్తిహీనుడు అయినప్పుడు - మనిషి ఆకారంలో ఒక మాంసం ముద్దగా భావించబడ్డప్పుడు... అతనికి నలుగురు కుమారులు ఎలా పుడతారు? పైగా, వారు దృఢకాయులు, సకల గుణ సంపన్నులు ఎలా అవుతారూ?

భరతుడికే పట్టాభిషేకం చేస్తానని - దశరథుడు వాగ్దానం చేసిన విషయం తెలిసి కూడా వశిష్టుడు అక్రమంగా 'రామపట్టాభిషేకం' ఎలా జరిపించాడూ? కైకేయి చాలా ధైర్యవంతురాలు. రెండుసార్లు భర్త దశరథుడి ప్రాణాలు కాపాడుతుంది. అందుకు కృతజ్ఞతాపూర్వకంగానైనా దశరథుడు ఇచ్చిన మాట నిలబెట్టుకోవాల్సింది. కానీ, మాటతప్పి, కుట్ర పూరితంగా వ్యవహరించడమే కనిపిస్తోంది. ఆ రకంగా ఇచ్చిన మాటకు విలువ లేకుండా పోయింది. వాల్మీకి రామాయణంలోని ఇలాంటి విషయాల్నే పెరియార్ తన కీమాయణంలో ఎత్తి చూపాడు. గాంధీజీ కూడా 'నా రాముడు రామాయణంలో ఉన్న రాముడు కాదు' అని స్పష్టంగా ప్రకటించాడు. వాల్మీకి కూడా తన రచనలో రాముడికి దైవత్వాన్ని అంటగట్టలేదు. పెరియార్ మాత్రమే కాదు, ఎంతో మంది పరిశోధకులు, పండితులు, తత్త్వవేత్తలు రాముణ్ణి దేవుడి అవతారంగా భావించలేదు.

ఇకపోతే రావణుడు వేదశాస్త్ర పురాణాలను మథించిన గొప్ప పండితుడనీ మూల రచయిత వాల్మీకే స్వయంగా పొగడిన విషయం పెరియార్ ఎత్తి చూపారు. ఒక బెంగాలి రామాయణంలో రావణుడు బౌద్ధుడు అని కూడా ఉంది. ఏమైనా బ్రాహ్మణులు యాగాలు చేస్తూ, సోమరసం తాగుతూ లెక్కలేనన్ని మూగజీవాల్ని బలి ఇస్తూ ఉండడాన్ని రావణుడు సహించలేకపోయాడు. ఎందుకంటే, రాజుగా ఆయన చేసిన చట్టాల్ని బ్రాహ్మణులు ఉల్లంఘించారు. యజ్ఞయాగాల పేరిట



జంతు బలులు చేస్తూ వచ్చారు. వాటిని ఆపటానికి వచ్చిన తాటకిని రాముడు చంపాడు. శూద్రుడయి ఉండి, శంభుకుడు వేదాలు చదివాడని రాముడు అతణ్ణి చంపాడు. (వాల్మీకి రామాయణం: ఉత్తరాకాండ 75వ అధ్యాయం) మరి ఇవన్నీ దుర్మార్గాలే కదా?

రావణుడు సీతను ఎత్తుకు పోయాడూ అంటే... దానికి ఒక నేపథ్యం ఉంది. రావణుడికి ప్రీతిపాత్రమైన సోదరి శూర్పణఖ. ఆ శూర్పణఖ ముక్కు, చెవులు, స్తనాలు, జుట్టూ లక్ష్మణుడు కోసేస్తే... రావణుడు ఊరికే ఉండలేడు కదా? సీతను ఎత్తుకు పోయి, తన అశోక వనంలో అన్ని సౌకర్యాలు కల్పించి ఉంచాడు. సీతనే కాదు, రావణుడు అంతకు ముందు ఏ స్త్రీని ఎత్తుకుపోయి అనుభవించిన దాఖలాలు లేవు - అనే విషయం వాల్మీకి రామాయణం: సుందరకాండ 95వ అధ్యాయంలో ఉంది. వాస్తవ దృక్కోణంలోంచి ఆలోచించే వారిని దుర్మార్గులుగా - దుర్మార్గంగా ఆలోచించే వారిని సన్మార్గులుగా తర్వాత కాలాలలో వైదిక మతస్థులు చిత్రీకరించి, అబద్ధాలు ప్రచారం చేయడాన్ని పెరియార్ తీవ్రంగా నిరసించారు. అర్ధరాత్రి లంకా నగరాన్ని దహించి, అమాయక పౌరుల్ని చంపిరావడం హనుమంతుడి సాహసకృత్యమా? వీరి గొడవలతో లంకలోని సామాన్య ప్రజలకు ఏమిటీ సంబంధం? యుద్ధంలో సుగ్రీవుణ్ణి చంపనని వాలి తన భార్యకు వాగ్దానం చేసి, తమ్ముడికి బుద్ధి చెపుదామని వస్తాడు. మరి సుగ్రీవుడేం చేశాడూ? రాముడి శరణుకోరి స్వంత అన్నను చంపడంలో సహకరించమని వేడుకున్నాడు. అంటే కుట్ర పన్నాడు. కుట్రలో భాగమైన ధీరోధాత్తుడైన రాముడేం చేశాడూ? చెట్టు చాటున నిలబడి వాలిపైకి బాణం వదిలాడు. అది రాముడి సాహస కార్యమా? దొంగదెబ్బ తీయడం వీరుడి లక్షణమా? సరే, ఇది అలా ఉంచి విభీషణుడి సంగతి చూద్దాం! సోదరుడైన రావణున్ని చంపించి, లంకకు రాజు కావాలనుకుని రాముడికి ఆత్మార్పణ చేసుకున్న విభీషణుడిది సాహసకార్యమా? ఏముంది రామాయణంలో నీతి, ధర్మం, న్యాయం? కుటుంబ సంబంధాలు, మానవ సంబంధాలు లేనేలేవు. అలాంటప్పుడు ఇది గొప్ప ఉదాత్తమైన రచన ఎలా అవుతుందని పెరియార్ ప్రశ్నించడంలో, నిరసించ డంలో న్యాయం ఉంది. వాస్తవాల్ని పక్కనపెట్టి, అభూత కల్పనల్ని నమ్మి భజనలు చేస్తామనే వారిని ఎవ్వరూ కాపాడలేరు.

బంగారులేడి ఉండదని తెలిసి కూడా రాముడు దానికోసం ఎందుకు పరుగెత్తాడూ? అని ప్రశ్నించాడు కదా మన వేమన. వాల్మీకి రామాయణంలోని అయోధ్యకాండ 45వ అధ్యాయంలో సీత, లక్ష్మణున్ని నిందిస్తుంది. "ప్రమాదంలో ఉండి సహాయం కోసం పిలుస్తున్న నీ అన్న రాముడి పిలుపు వినిపించుకోకుండా నువ్వు ఇక్కడే నా దగ్గరే ఎందుకు తిరుగుతున్నావూ? నన్ను అనుభవించాలన్న కోరికతోనేనా?" అని నిందారోపణ చేస్తుంది! సీత అగ్ని ప్రవేశం చేసి వచ్చినా, రాముడికి ఆమెపై అనుమానం పోదు. సీత పవిత్రురాలని వాల్మీకి చెప్పినా రాముడు నమ్మడు.

బంగారులేడి ఉండదని తెలిసి కూడా రాముడు దానికోసం ఎందుకు పరుగెత్తాడూ? అని ప్రశ్నించాడు కదా మన వేమన. వాల్మీకి రామాయణంలోని అయోధ్యకాండ 45వ అధ్యాయంలో సీత, లక్ష్మణున్ని నిందిస్తుంది. "ప్రమాదంలో ఉండి సహాయం కోసం పిలుస్తున్న నీ అన్న రాముడి పిలుపు వినిపించుకోకుండా నువ్వు ఇక్కడే నా దగ్గరే ఎందుకు తిరుగుతున్నావూ? నన్ను అనుభవించాలన్న కోరికతోనేనా?" అని నిందారోపణ చేస్తుంది! సీత అగ్ని ప్రవేశం చేసి వచ్చినా, రాముడికి ఆమెపై అనుమానం పోదు. సీత పవిత్రురాలని వాల్మీకి చెప్పినా రాముడు నమ్మడు. పైగా గర్భిణిగా ఉన్న సీతను అడవిలో వదిలిరమ్మని లక్ష్మణున్ని ఆజ్ఞాపిస్తాడు. చివరికి ఆమె భూమిలో కూరుకుపోయి ప్రాణాలు వదులుతుంది. ఇలాంటి పనులు దయార్ద్ర హృదయుడు, కరుణామయుడు చేయవల్సిన పనులేనా?

పైగా గర్భిణిగా ఉన్న సీతను అడవిలో వదిలిరమ్మని లక్ష్మణున్ని ఆజ్ఞాపిస్తాడు. చివరికి ఆమె భూమిలో కూరుకుపోయి ప్రాణాలు వదులుతుంది. ఇలాంటి పనులు దయార్ద్ర హృదయుడు, కరుణామయుడు చేయవల్సిన పనులేనా? అని పెరియార్ తన వ్యాఖ్యానంలో ప్రశ్నించాడు. ఇవేకాదు ఇంకా చాలా చాలా అంశాలు లేవనెత్తారు. అయితే చెప్పుకోవాల్సిన ముఖ్య విషయమేమంటే... 'కీమాయణం' హిందీలో 'సచ్చీరామాయణ్' పేరుతో ప్రసిద్ధి పొందింది. (యూట్యూబ్‌లో వీడియోలున్నాయి) 1967లో ఉత్తరప్రదేశ్ ప్రభుత్వం 'సచ్చీ రామాయణ్'ను నిషేధించింది. ఆ నిషేధం చెల్లదని నాలుగేళ్ళ తర్వాత 1971లో అలహాబాదు హైకోర్టు కొట్టేసింది. జరిగిన అవమానం చాలని అప్పటి ఉత్తరప్రదేశ్ కాంగ్రెస్ ప్రభుత్వం ఊరుకుంటే పోయేది. దాన్ని ఇంకా పొడిగించి, తాము ఆ పుస్తకాన్ని నిషేధించడం సబబేనని సుప్రీంకోర్టులో అప్పీలు చేసుకుంది. ఐదేండ్ల తర్వాత 1976లో సుప్రీంకోర్టు తుది తీర్పు చెప్పింది. పెరియార్ కీమాయణం - సచ్చీరామాయణ్ - వాల్మీకి రామాయణంపై ఆధారపడి రాసిందేననీ, అందువల్ల దాన్ని నిషేధించాల్సిన అవసరం కనబడటం లేదని జస్టిస్ కృష్ణయ్యర్ తీర్పిచ్చారు. ఆరకంగా పెరియార్ వ్యాఖ్యానం విజయం సాధించింది. పెరియార్ వ్యాఖ్యానం సరైనదేనని, అది అందరూ చదవాల్సిన గ్రంథమని సుప్రీంకోర్టు చెప్పకనే చెప్పినట్టయింది! ఇంకా చెప్పాలంటే వాస్తవాల్ని సుప్రీంకోర్టు బలపర్చినట్టయ్యింది. అబద్ధాలే అధికారం చేజిక్కించుకుంటున్న ఈ కాలంలో... ఒక విచిత్రం జరిగింది! ఈ దేశానికి అబద్ధాల 'కేరళ సినిమా' చూపించాలనుకున్న వారికి, ప్రజలు పిడిగుద్దులు గుద్ది 'కర్నాటక సినిమా' చూపించారు కదా? సామాన్య ప్రజలు మేల్కొంటున్నారు. నిజాలు గ్రహిస్తూ, చైతన్యవంతులవుతున్నారు!

- వ్యాసకర్త: కేంద్ర సాహిత్య అకాడెమీ అవార్డు విజేత, విశ్రాంత బయాలజీ ప్రొఫెసర్.



మహిళల పట్ల మహనీయుని ఆలోచనలు

'ఇంటి పనుల కోసమే ఇల్లాలు. భర్తను ఆమె సుఖపెట్టాలి. ఆమె అవసరాలు భర్త తీర్చాలి. ఇది సామాజిక ఒప్పందం. దీనికి కట్టుబడి ఉన్నంత వరకే కాపురం. ఉల్లంఘిస్తే భర్త భార్యను విడిచిపెడతాడు' ఇది ఆర్‌ఎస్‌ఎస్‌ చీఫ్‌ భగవత్‌ తాజా వ్యాఖ్యలు. కానీ, 'భార్యాభర్తలిద్దరూ ఉద్యోగాలలో, వృత్తులలో చేరితే బిడ్డల పోషణ, సంరక్షణ, ఇంటిపనులు నిర్వహించడంలో ఇబ్బందులు వుండవచ్చు. ఇద్దరూ కలిసి ఒకరికొకరు సహాయం చేసుకుంటూ, ఆ పనులనన్నింటిని పంచుకొని ఓపికగా చేసుకోవాలి. తమ స్త్రీల మీద బరువును తగ్గించాలనే ధోరణి పురుషులలో ముఖ్యంగా యువకులలో రావాలి' అన్నారు స్త్రీ సమానత్వం కోసం తుది వరకు తపించిన పుచ్చలపల్లి సుందరయ్య. మహిళల పట్ల ఎవరి ఆలోచన ఎలా ఉందో చెప్పడానికి ఈ చిన్న ఉదాహరణ చాలు. సమాజం చూపుతున్న వివక్షను ప్రశ్నించిన మహనీయుడు సుందరయ్య. తన జీవన సహచరి లీలమ్మను స్త్రీ విముక్తి ఉద్యమాలకు అంకితం చేసిన స్త్రీ పక్షపాతి. ఈ రోజు ఆయన వర్ధంతి సందర్భంగా మహిళల పట్ల ఆ మహనీయుని ఆలోచనలు ఓసారి మననం చేసుకుందాం...

తమ సంబంధం జీవితాంతం కొనసాగాలని ప్రతి జంటా కోరుకుంటుంది. తమ బిడ్డలను ప్రేమ - ఆదరాభిమానాలతో అభివృద్ధి చేయాలనుకుంటారు. కాని ఈ ఆకాంక్షలను పూర్తి చేసుకోడానికి పాత సామాజిక పరిస్థితులు తోడ్పడడం లేదనేది వాస్తవం. ఒక కులం, ఒక తెగ, ఒక మతం లేదా ఆర్థికంగా ఒకే అంతస్తులోనే వివాహ సంబంధాలు ఏర్పరచుకోవాలనేది అయా కాలంలో, ఆయా దేశాలలో ఏర్పడిన నిబంధనలు. అయితే వివాహబంధం వున్నప్పటికీ, ఒకరిపై ఒకరికి ఆకర్షణ తగ్గి, మరోవ్యక్తితో సంబంధాలు ఏర్పరచుకోవడం పారంపర్యంగా వస్తూనేవుంది. అయితే పురుషుడు ఈ పనిచేస్తే సంఘం చూసీచూడకుండా ఉంటుంది. స్త్రీ చేస్తే అది తప్పుగా, పాపంగా, చెడిపోయిందిగా సంఘం నిరసిస్తూ వచ్చింది.

స్త్రీ చేస్తే పాపం

నియమాలు, ఆచారాలు ఎంతగా అమలు జరగడానికి ఎంతగా పూనుకున్నా స్త్రీ ఆర్థికంగా తన జీవితాన్ని తానే గడుపుకోగల్గిన స్థితి వచ్చేకొద్దీ భగ్నమైపోతున్నాయి. వరకట్నాలు, తల్లిదండ్రులు ఎంచి ఏర్పాటుచేసే వివాహాలు, ఒకే వర్ణంలో పెండ్లి జరగాలనే ఆచారాలు, స్త్రీకి ఆర్థిక స్వాతంత్ర్యం, తగిన విద్య, స్వతంత్రం పెరిగేకొద్దీ మటుమాయమవుతున్నాయి. పరస్పర పరిచయంతో, పరస్పర ఆదరాభిమానాలు, గౌరవంలో వైవాహిక సంబంధాలేర్పరచుకుంటారు. అయినా అలా జరిగిన వివాహాలు కూడా కలిసి జీవించేటప్పుడు, ఆర్థిక హక్కుతోగానీ, కలసి మెలసి నివసించడంలో పరస్పర సహకారం, తోడ్పాటు, గౌరవం, ఆదర లోపించినప్పుడుగాని భగ్నమవుతున్నాయి. అప్పుడు ఐచ్ఛికంగా విడిపోవడం, విడాకులు ఇచ్చుకోవడమే నిజమయిన నీతి. ఒక సారి వివాహం విచ్ఛిన్నమయితే మరోసారి తిరిగి వైవాహిక సంబంధాలు మరొకరితో పెట్టుకోవడం సహజమని చూడాలి. స్త్రీ అలాచేస్తే పాపమని, తప్పుని అనుకొనే మూఢాచారంపోవాలి.



తేలిక మనుషులవుతారు

తాత్కాలిక ఆకర్షణలకు లోనయిన యువతీ యువకులు గాని, స్త్రీ పురుషులు గాని సంబంధాలు పెట్టుకోవచ్చు. అంతమాత్రాన స్త్రీ చెడిపోయిందనీ, అలాంటి సంబంధాలకు లోనయిన స్త్రీ, పురుషులు నీతి బాహ్యులని అనుకోవడం కూడా తప్పే. అయితే అలాంటి సంబంధాలనే పదేపదే తాత్కాలింగా పెట్టుకునేవారు, పదే పదే తాత్కాలిక ఆకర్షణలకు లోబడేవారు మాత్రం తమ వ్యక్తిగత జీవితాన్నిగాని, సామాజిక జీవితాన్నిగాని ఉపయోగప్రదంగా నడుపుకోలేని తేలిక మనుషులుగా పరిగణింపబడతారు.

పూర్తి మార్పు వస్తేనే...

జీవితం గడువక తన దేహాన్ని డబ్బుకు అమ్ముకోవలసి వచ్చే స్త్రీలు, క్రమక్రమంగా దానికి అలవాటు పడిపోయే వారు వున్నారు. సమాజంలో పూర్తి మార్పు తీసుకునిరానిదే వారిని సరియయిన మార్గంలో పెట్టలేము. స్త్రీ శారీరక స్వభావాన్ని బట్టి పురుషుడు బలాత్కారం చేయడం సాధ్యమవుతుంది. దాని పర్యవసానంగా గర్భవతులు కావడం కూడా జరుగుతుంది. అలాంటి వారిని, స్త్రీలను బలాత్కరించేవారిని కఠినంగా శిక్షించాలి. ఏ ఆర్థిక రాజకీయ దృక్కోణము నుండి అయితేనేమీ, సమాజం వివిధ దశలలోను దీనిని తీవ్రనేరంగా పరిగణిస్తూవచ్చింది. అలాంటి స్త్రీలు తమకిష్టంలేని గర్భాన్ని తీసివేయించుకోడానికి పూర్తి స్వేచ్ఛ గలిగివుండాలి.

తిరిగి కృషి చేయాలి

స్త్రీకి వివాహబంధంతో నిమిత్తంలేకుండా సంతానం కలిగినా దానిని నేరంగా, పాపంగా భావించరాదు. ఆమె బిడ్డకు సర్వసాధారణ సమానహక్కులుండాలి. ఏ స్త్రీ అయినా తనకిష్టం వచ్చిన పురుషునితో సంబంధం పెట్టుకున్న తర్వాత తన భ్రమలు, ఆశలు భగ్నమయి విడిపోయినా ఇక జీవితమంతా చెడిపోయిందనే అభిప్రాయానికి తావుయివ్వక తన జీవితాన్ని సంతోష ప్రదంగా, ఉపయోగప్రదంగా నడుపుకోడానికి తిరిగి కృషిచేయాలి. సమాజం - పురుషులు ముఖ్యంగా యువకులు దానికి తగిన అవకాశం కలిగించాలి. పురుషుని యెడల చూపే ఔదార్యం, సహనత, న్యాయం స్త్రీ పట్లకూడా చూపాలి. అలాగే కుటుంబ నియంత్రణ పద్ధతులు. పరిమిత కుటుంబం వల్ల స్త్రీ ఆరోగ్యానికి, కుటుంబం ఆర్థికంగా సుఖంగా జీవించడానికి తగిన అవకాశం వుంటుంది. తక్కువమంది బిడ్డలయితే తగిన విద్యా శిక్షణ, ఉపాధులు కలిగించడం సాధ్యమవుతుంది. వీనిని గూర్చి కూడా బోధించాల్సి వుంటుంది.

ఆర్థిక స్వయం పోషణ అవసరం

స్త్రీ పురుషులు సమాన గౌరవాదరణలతో, పరస్పర అభిమానాలతో జీవించాలంటే ఇద్దరూ ఆర్థికంగా స్వయం పోషకంగా ఉండటానికి కావలసిన వృత్తులు, ఉద్యోగాలు చేసుకోవడానికి అలవాటు పడాలి. కుటుంబ జీవితం ఆర్థికంగా సవ్యంగా, తేలికగా జరగడానికి ఒక ఆర్జనమీద కన్నా ఇరువురి ఆర్జనవల్ల తేలిక అవుతుంది. నేటి పరిస్థితులలో ఇరువురు ఆర్జించటం అత్యవసరమవుతుందనేగాక పరస్పర గౌరవం, సమాన హోదాతో కుటుంబం నడవడానికి కూడా ఇది అవసరం. పైగా స్త్రీ పురుషులిరువురూ ఆర్జించడం వల్ల, మొత్తం దేశ ఆర్థికోత్పత్తి పెరిగి సమాజ మంతా త్వరత్వరగా అన్ని విధాల అభివృద్ధి పొందడానికి తోడ్పడుతుంది. సోషలిస్టు దేశాలన్నింటిలోనూ స్త్రీ పురుషులం దరూ పనిచేసే అవకాశాలుండ బట్టే అక్కడ స్త్రీ సమాన కుటుంబ భారాన్ని కలిగి వుండి, పెట్టుబడిదారీ దేశాలకన్నా సున్నితంగా ముందుకు పోతూ వుంటుంది.



ఇంటి బాధ్యతలు పంచుకోవాలి

భార్యభర్తలిద్దరూ ఉద్యోగాలలో, వృత్తులలో చేరితే బిడ్డలపోషణ, సంరక్షణ, ఇంటిపనులు నిర్వహించడంలో ఇబ్బందులు వుండవచ్చు. కాని ఇద్దరూ కలిసి ఒకరికొకరు సహాయంచేసుకుంటూ, ఆ పనులనన్నింటిని పంచుకొని ఓపికగా చేసుకోవాలి. స్త్రీయే ఇంటి పనులన్నింటినీ చూడాలనడం సరికాదు. ఇతర బాధ్యతలతోపాటు తమ తమ ఉద్యోగాలు, వృత్తులతోపాటు, ఇంటిపనులన్నిటినీ కూడా పురుషులు కూడా పంచుకొని చేయాలి. తమ స్త్రీల మీద బరువును తగ్గించాలనే ధోరణి పురుషులలో ముఖ్యంగా యువకులలో రావాలి.

అప్పుడే నూతన సమాజం సాధ్యం

ఇవన్నీ సోషలిస్టు సమాజంలో అది కూడా బాగా అభివృద్ధి చెందిన దశలోనే పూర్తిగా సాధ్యమవుతాయి. అలాంటి సమాజాన్ని నిర్మించే వరకు యువజనులు ముఖ్యంగా యువకులు తమ వ్యక్తి జీవితాన్ని, స్త్రీల యెడల తమ ప్రవర్తనను తాము చదువుకునే కాలంలోను, తమ వైవాహిక జీవితంలోను, కుటుంబ జీవితంలోను ఈ దృక్కోణంతో, ఈ ఆశయంతో మలచుకోవాలి. అప్పుడే వారు కోరుకునే నూతన రాజకీయాల కోసం నేటి దోపిడీ సమాజంలోని కుళ్ళు రాజకీయాలను, నీతినియమాలను అధిగమించి పనిచేయగలుగుతారు.

స్త్రీ కూడా మనిషే

సహవిద్య, యువతీ యువకులు కలసి మెలసి ఆటలు, పాటలు, సామాజిక చర్యలను ప్రోత్సహించాలి. అవి తప్పుదారులకు, తాత్కాలిక ప్రలోభాలకు దారితీస్తాయనే భయంతో తలుపులు బిగించి నీతి నియమాలు పాటింపజేయడం అసంభవం. స్త్రీ ఒక ఆటవస్తువుకాదు. స్త్రీ కూడా ఒక మనిషే. పురుషుని వలె ఆత్మాభిమానాలు గలిగి తన బాగోగులు చూచుకోగల మనిషి అనే అవగాహన వుండాలి. పురుషునికి వర్తింపజేసే ప్రమాణాలే స్త్రీ యెడల కూడా వర్తింపజేస్తే ఈ భయాలుండవు. అయితే స్త్రీకి వున్న ప్రత్యేక దేహ లక్షణాలు, బిడ్డలు కనడమన్న విశిష్ట బాధ్యతను అవకాశంగా తీసుకొని ఆమెను అణచిపెట్టకుండా వుండటానికి తగిన అదనపు రక్షణలు, సౌకర్యాలు ఆమెకు కలుగజేయాల్సి వుంటుంది.

- సుందరయ్య రచనల సంకలనం నుండి

సీఎంగా సిద్ధూ...డిప్యూటీగా డీకే

(మొదటిపేజీ తరువాయి)

కొనసాగుతారని వేణుగోపాల్‌ చెప్పారు. అంతకుముందు సిద్దరామయ్య, శివకుమార్‌లు వేణుగోపాల్‌ నివాసంలో జరిగిన సమావేశానికి హాజరయ్యారు. సిద్ధరామయ్య, శివకుమార్‌ ఇద్దరూ ముఖ్యమంత్రి పదవిని పంచుకుంటారంటూ అంతకుముందు వచ్చిన వార్తలను వేణుగోపాల్‌ కానీ, సుర్జేవాలా కానీ ధృవీకరించలేదు. ప్రజలతో అధికారాన్ని ఎలా పంచుకోవాలన్న విషయం పైనే అధిష్టానం చర్చించిందని వేణుగోపాల్‌ వ్యాఖ్యానించారు. ఇరువురు నేతల మధ్య అధికారం కోసం జరిగిన పోటీ గురించి అడిగిన ప్రశ్నకు ఆయన సమాధానమిస్తూ తమది ప్రజాస్వామిక పార్టీ అని, తమకు ఏకాభిప్రాయం పైనే తప్పించి నియంతృత్వంపై నమ్మకం లేదని చెప్పారు. గత రెండు మూడు రోజులుగా ఏకాభిప్రాయం కోసం ప్రయత్నిస్తున్నామని ఆయన అన్నారు. పార్టీ విజయం కోసం సిద్దరామయ్య, శివకుమార్‌ చేసిన కృషిని ఆయన కొనియాడారు. ఇద్దరూ సీఎం పదవికి అర్హులేనని చెప్పారు. సుదీర్ఘ చర్చల అనంతరం సిద్ధరామయ్యను ముఖ్యమంత్రి పదవికి ఎంపిక చేశామని వివరించారు.

కర్నాటక ముఖ్యమంత్రిగా సిద్ధరామయ్య పని చేయడం ఇది రెండోసారి. గతంలో ఆయన జనతాదళ్‌ ప్రభుత్వంలో ఉప ముఖ్యమంత్రిగా, ఆర్థిక మంత్రిగా బాధ్యతలు నిర్వహించారు. ఆయన మొత్తం 13 సార్లు బడ్జెట్‌ను ప్రవేశపెట్టారు. 2006లో జనతాదళ్‌ను వీడి కాంగ్రెస్‌లో చేరారు. 2013 ఎన్నికలలో కాంగ్రెస్‌ పార్టీకి 122 స్థానాలు అందించిన సిద్ధరామయ్యను కాంగ్రెస్‌ నాయకత్వం ముఖ్యమంత్రిగా నియమించింది.

మోడీ, కేసీఆర్‌ బ్రాండ్లకు కాలం చెల్లింది

నవతెలంగాణబ్యూరో-హైదరాబాద్‌

దేశంలో మోడీ, రాష్ట్రంలో కేసీఆర్‌ బ్రాండ్లకు కాలం చెల్లిందని టీపీసీసీ అధ్యక్షులు రేవంత్‌రెడ్డి వ్యాఖ్యానించారు.మోడీని ఓడించొచ్చని కర్నాటక ఎన్నికల ఫలితాలతో తేలిపోయిందన్నారు.కర్నాటక ప్రజల తీర్పును ప్రపంచ మంతా స్వాగతించిందని తెలిపారు. అన్ని రకాల ఒత్తిళ్లను ఎదుర్కొని నిలిచిన అక్కడి ప్రజలు ప్రజాస్వామ్యానికి అండగా నిలిచారని కొనియాడారు. హైదరాబాద్‌లోని గాంధీ భవన్‌లో పార్టీ నేతలు అంజన్‌కుమార్‌యాదవ్‌, షబ్బీర్‌ అలీ, వి.హనుమంతరావు, పొన్నం ప్రభాకర్‌, రాములునాయక్‌తో కలిసి రేవంత్‌ విలేకర్లతో గురువారం మాట్లాడారు. కాంగ్రెస్‌ పార్టీ బద్ధ వ్యతిరేకులు కూడా కర్నాటక ప్రజలు ఇచ్చిన తీర్పును అభినందించారని గుర్తు చేశారు.

బీజేపీ, బీఆర్‌ఎస్‌లది నాటకం

తెలంగాణ సీఎం కేసీఆర్‌ నుంచి తాము ఎలాంటి సానుకూల స్పందన ఆశించడంలేదని రేవంత్‌ అన్నారు. కాంగ్రెస్‌ను అభినందించాలని కూడా తాము కోరుకోవడంలేదన్నారు. కానీ, కర్నాటక ప్రజలు ఇచ్చిన తీర్పు గౌరవించి, ప్రజలు ప్రజాస్వామ్యాన్ని కాపాడేందుకు గొప్ప నిర్ణయం తీసుకున్నారనే మాటను కేసీఆర్‌ అనుంటే ఎవరైనా ఆయన్ను అభినందించేవారని స్పష్టం చేశారు. 'కర్నాటక ఫలితాల గురించి పట్టించుకో వాల్సిన పనిలేదంటూ బండి సంజయ్‌ చెప్పిన విషయాన్నే...నాలుగు రోజుల తర్వాత కేసీఆర్‌ కూడా చెప్పాడు' అని ఎద్దేవా చేశారు. ప్రభుత్వ వ్యతిరేక ఓట్లను చీల్చేందుకే బీజేపీ, బీఆర్‌ఎస్‌ విడిపోయినట్టు నాటకమాడుతున్నాయని తెలిపారు.

బీజేపీకి ఇప్పుడు బీసీలు గుర్తొచ్చారా?

బీజేపీకి ఇప్పుడు బీసీలు గుర్తుకు వచ్చారా? అని రేవంత్‌ ప్రశ్నించారు. మండల్‌ కమిషన్‌ ద్వారా బీసీలకు కాంగ్రెస్‌ రిజర్వేషన్లు కల్పిస్తే దానికి వ్యతిరేకంగా కమండల్‌ పేరుతో దేశవ్యాప్తంగా కార్యక్రమాలు చేపట్టిందని విమర్శించారు. బీసీ జనాభా లెక్కించడాన్ని ఎవరు అడ్డుకుంటున్నారో మోడీ చెప్పాలని డిమాండ్‌ చేశారు. త్వరలో బీసీలకు కాంగ్రెస్‌ ఏమి చేయబోతుందో బీసీ డిక్లరేషన్‌ రూపంలో వివరిస్తామని ఈ సందర్భంగా రేవంత్‌ చెప్పారు.

పార్టీ కోసం ఒక మెట్టు కాదు...పది మెట్లు దిగుతా

వివేక్‌ వెంకటస్వామి, ఈటల రాజేందర్‌, కోమటిరెడ్డి రాజగోపాల్‌రెడ్డి, కొండా విశ్వేశ్వరరెడ్డి బీజేపీ సిద్ధాంతాలను నమ్మరనీ, వారిని బీజేపీ కూడా నమ్మదని రేవంత్‌ చెప్పారు. వారంతా క్షణికావేశంలో బీజేపీలో చేరారని తెలిపారు. సీఎం కేసీఆర్‌ వ్యతిరేక పునరేకీకరణ చేయాలనుకునే వాళ్ళు కాంగ్రెస్‌లోకి రావాలని విజ్ఞప్తి చేశారు. తన వల్ల ఇబ్బంది అవుతుందనుకుంటే, ఒక మెట్టు కాదు... పది మెట్లు దిగడానికి తాను సిద్ధం' అన్నారు. కేసీఆర్‌ను ఓడించడం బీజేపీతో కాదని గుర్తు చేశారు. రాష్ట్ర అవతరణ దినోత్సవం పేరిట రూ. 200 కోట్ల ప్రభుత్వ ధనంతో ఇతర రాష్ట్రాల్లో ప్రకటనలు ఇస్తారా? అని ప్రశ్నించారు. ఈ వేడుకలకు ఇతర రాష్ట్రాలకు ఏం సంబంధమని ఆయన ప్రశ్నించారు.

ప్రపంచానికి మార్గదర్శి మార్క్సిజమే

(మొదటిపేజీ తరువాయి)

పరిస్థితులు కనిపిస్తున్నాయని చెప్పారు. ఎదురులేదని భావించిన మోడికి కర్నాటక ఫలితాలతో దిమ్మతిరిగిందని అన్నారు. ప్రజాసమస్యలను పక్కనపెట్టి మతం పేరుతో ప్రజలను తప్పుదోవపట్టించారని, బీజేపీ మైండ్‌గేమ్‌ రాజకీయం ప్రజలకు అర్థమైందని, ఇక నుంచి ఆ పార్టీ ఆటలు సాగవని అన్నారు. రాష్ట్రంలో సీఎం కేసీఆర్‌ బీజేపీ వ్యతిరేక పోరాటంతోపాటు ప్రజాస్వామికంగా వ్యవహరించాలని, ఇచ్చిన వాగ్దానాలను అమలు చేయాలని సూచించారు. పోడు భూములు, డబుల్‌బెడ్‌రూం ఇండ్ల పంపిణీ, ధరల నియంత్రణ, షెడ్యూల్‌ పరిశ్రమలకు సంబంధించిన కనీస వేతనాల జీవోలు వంటివాటిపై కేసీఆర్‌ వైఖరి మారాలని అన్నారు.

సుందరయ్య స్థిరత్వం కల్గిన ఆదర్శ రాజకీయ నేత అని కొనియాడారు. కమ్యూనిస్టు మేనిఫెస్టోను భారతదేశ పరిస్థితులకు అన్వయించిన దార్శనికుడని చెప్పారు. ఆదర్శం, నిరాడంబరత కల్గిన నేత అని, కార్యకర్తల పట్ల ప్రేమను చూపించేవారని తెలిపారు. భావజాల రంగంలో పత్రికలు, సోషల్‌ మీడియా, డిజిటల్‌ మీడియా కీలకపాత్ర పోషిస్తున్నాయని అన్నారు. ప్రస్తుత రాజకీయాలను అర్థం గావించి, ప్రజలను చైతన్యవంతం చేసే బాధ్యత పత్రికల మీద ఉందని, అందుకనుగుణంగానే నవతెలంగాణ సిబ్బంది పని చేయాలని అన్నారు. సీజీఎం ప్రభాకర్‌ మాట్లాడుతూ పత్రిక రంగంలో డిజిటల్‌ రంగం వేగంగా విస్తరిస్తోందని అన్నారు. అందులో భాగంగానే ఈ-పేపర్‌ తీసుకొచ్చామని, దీన్ని 25లక్షలకుపైగా మంది చూస్తున్నారని తెలిపారు. ఈ-పేపర్‌, వెబ్‌సైట్‌ను ఎక్కువ మంది చూసేవిధంగా ఉద్యోగులు కృషి చేయాలని సూచించారు. మొబైల్‌ ఫోన్లు పెరగడంతో డిజిటల్‌ మీడియా ప్రాధాన్యత పెరిగిందని అన్నారు. సుందరయ్య వర్ధంతి రోజున వెబ్‌సైట్‌ను ప్రారంభించడం సంతోషంగా ఉందని అన్నారు. ఎన్నో నిర్బంధాలను ఎదుర్కొని ప్రజాశక్తిని ఏర్పాటు చేశారని, అదే స్ఫూర్తితో నవతెలంగాణ కొనసాగుతున్నదని అన్నారు. సుందరయ్య కన్న కలలను సాకారం చేయడానికి కృషి చేయాలని పిలుపునిచ్చారు. ఇన్‌చార్జి ఎడిటర్‌ రాంపల్లి రమేష్‌ మాట్లాడుతూ ఆనాడు సుందరయ్య 'పత్రిక ఒక్కటుంటే పదివేల సైన్యం' అని అన్నారని గుర్తుచేశారు. పత్రిక ఏర్పాటుకు బీజాలేసింది ఆయనేనని అన్నారు. ఆయన ఆశయాలు, ఆకాంక్షలకు అనుగుణంగా పత్రిక పనిచేయాలని సూచించారు. నేడు వెబ్‌మీడియా విశ్వసనీయ సమాచారం అందిస్తున్నదని అన్నారు. నవతెలంగాణ వెబ్‌సైట్‌ ఆకర్షణీయంగా, ఆకట్టుకునేవిధంగా, పాఠకులను చదివించేవిధంగా ఉండాలని సూచించారు. స్వేచ్ఛ ఇన్‌చార్జి ప్రవీణ్‌ మాట్లాడుతూ ఆధునిక పరిజ్ఞానంతో భావజాల వ్యాప్తిని పెంచాలని అన్నారు. సాంకేతిక పరిజ్ఞానాన్ని అందిపుచ్చుకుని ప్రజలకు మెరుగైన సమాచారాన్ని అందించాలని పిలుపునిచ్చారు. టాప్‌5 వెబ్‌సైట్‌లలో నవతెలంగాణ ఒకటిగా ఉంటుందని ధీమా వ్యక్తంచేశారు. నవతెలంగాణ బుక్‌ హౌస్‌ ఎడిటర్‌ ఆనందాచారి, 10టీవీ మాజీ ఎండీ వేణుగోపాల్‌, స్వేచ్ఛ ఇంచార్జ్‌ ప్రతినిధులు భువన్‌, దివ్య, నవతెలంగాణ వెబ్‌ డెస్క్‌ ఇంచార్జీ అనంతోజు మోహన్‌ కష్ణ, నవతెలంగాణ బోర్డు సభ్యులు, జనరల్‌ మేనేజర్లు, మేనేజర్లు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

'ద కేరళ స్టోరీ' కల్పితమే

- డిస్‌క్లయిమర్‌ ప్రదర్శించాలని నిర్మాతలకు సుప్రీం ఆదేశం

న్యూఢిల్లీ : 'ది కేరళ స్టోరీ' చిత్రం పూర్తిగా కల్పిత కథాంశంతో తెరకెక్కించిన సృజనాత్మక సృష్టిగా డిస్‌క్లయిమర్‌ ప్రదర్శించాల్సిందేనని సుప్రీంకోర్టు ఆ చిత్ర నిర్మాతలకు స్పష్టమైన ఆదేశాలు జారీ చేసింది. కేరళలో 32 వేల మంది మహిళలను ఇస్లాం మతంలోకి మార్చారని చెప్పడానికి ఎలాంటి ప్రామాణికత లేదని కూడా సర్వోన్నత న్యాయస్థానం పేర్కొంది. ఈ విషయాలను సూచిస్తూ డిస్‌క్లయిమర్‌ ప్రదర్శించాలని చిత్ర నిర్మాతలకు సుప్రీంకోర్టు ఆదేశాలిచ్చింది. ఈ నెల 20వ తేదీ సాయంత్రం 5 గంటల్లోగా డిస్‌క్లయిమర్‌తో చిత్రానికి మార్పులు చేయాలని ఆదేశించింది. కాగా ఈ చిత్ర ప్రదర్శనపై పశ్చిమ బెంగాల్‌ ప్రభుత్వం విధించిన నిషేధంపై కోర్టు స్టే విధించింది. అలాగే తమిళనాడులో ఈ చిత్రాన్ని ప్రదర్శించిన థియేటర్ల వద్ద భద్రత కల్పించాలని ఆ రాష్ట్ర ప్రభుత్వాన్ని ఆదేశించింది. ఈ మేరకు 'ది కేరళ స్టోరీ' చిత్ర నిర్మాతలు, తమిళనాడులోని థియేటర్ల యజమానులు దాఖలు చేసిన పిటిషన్లపై భారత ప్రధాన న్యాయమూర్తి జస్టిస్‌ డివై చంద్రచూడ్‌ నేతృత్వంలోని ముగ్గురు సభ్యులతో కూడిన ధర్మాసనం గురువారం నాడు విచారణ చేపట్టింది. ఈ చిత్రంలో 'కేరళలో 32 వేల మంది మహిళలను ఇస్లాంలోకి మార్చారు' అంటూ పేర్కొన్నారని, ఇది పూర్తిగా వాస్తవాలను వక్రీకరించడమేనని ప్రధాన న్యాయమూర్తి చంద్రచూడ్‌ అభిప్రాయపడ్డారు. ఇలంటి వక్రీకరణలపై 'మీరేం చేస్తున్నారు' అంటూ చిత్ర నిర్మాతల తరపున హాజరైన న్యాయవాది హరీష్‌ సాల్వేను జస్టిస్‌ చంద్రచూడ్‌ నిలదీశారు. భావ ప్రకటనా స్వేచ్ఛను రక్షించేందుకు తామున్నామని, కానీ అదే పేరుతో సమాజంలో ద్వేషం రెచ్చకొట్టాలని చూస్తే సహించబోమని హెచ్చరించారు. మతమార్పిడులకు సంబంధించి ఎలాంటి ప్రామాణిక సంఖ్య లేదని న్యాయవాది సాల్వే కూడా అంగీకరించారు.

వృత్తికి చేయూత

(మొదటిపేజీ తరువాయి)

జరపాలనీ, రాష్ట్ర సాధన తర్వాత సాధించిన అభివృద్ధిని ప్రజలకు వివరించేలా ఈ కార్యక్రమాలు ఉండాలనీ, ప్రభుత్వం నుంచి లబ్దిపొందిన వారిని ఈ ఉత్సవాల్లో భాగస్వాములు చేయాలని నిర్ణయించారు. ముఖ్యమంత్రి కే చంద్రశేఖరరావు అధ్యక్షతన డాక్టర్‌ బీఆర్‌ అంబేద్కర్‌ సచివాలయంలో తొలిసారి మంత్రివర్గ సమావేశం జరిగింది. దాదాపు మూడు గంటలకు పైగా జరిగిన మంత్రివర్గ సమావేశం నిర్ణయాలను మంత్రి హరీశ్‌రావు విలేకరుల సమావేశంలో తెలిపారు.

కాళేశ్వరం నీటితో హిమాయత్‌సాగర్‌, గండిపేట జలాశయాల అనుసంధానానికి మంత్రివర్గం ఆమోదం తెలిపింది. అలాగే హుస్సేన్‌సాగర్‌ను గోదావరి జలాలకు అనుసంధానం చేయాలని నిర్ణయించింది. 111 జీవోను పూర్తిగా ఎత్తివేసేందుకు అమోదం ఆమోదం తెలిపారు. ఈ జీవో పరిధిలోని 84 గ్రామాల ప్రజలు అభివద్ధికి దూరంగా ఉన్నామని ఎన్నో ఏండ్లుగా విజ్ఞప్తులు చేస్తున్నారనీ, హెచ్‌ఎండీఏ పరిధిలోని గ్రామాలకు వర్తించే విధి విధానాలు, నిబంధనలే ఇక్కడా అమల్లో ఉంటాయని చెప్పారు. రాష్ట్ర వ్యాప్తంగా 38 డీఎంహెచ్‌ఓ పోస్టులు మంజూరుకు ఓకే చెప్పారు. కొత్తగా ఏర్పడిన 40మండలాలకు పీహెచ్‌సీలను మంజూరు చేశారు. పట్టణ ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల్లో శాశ్వత ఉద్యోగుల నియామకానికి కూడా మంత్రివర్గం ఆమోదం తెలిపింది. యాసంగి పంటను నెలరోజులు ముందుకు తెచ్చే అంశాన్ని పరిశీలించి, వ్యవసాయరంగంలో చేయాల్సిన మార్పులపై అధ్యయనం చేసేందుకు ఆ శాఖ మంత్రి నిరంజన్‌రెడ్డి ఆధ్వర్యంలో మంత్రివర్గ ఉపసంఘాన్ని ఏర్పాటు చేయాలని నిర్ణయించారు. వనపర్తిలో జర్నలిస్టు భవన్‌ కోసం 10గుంటల భూమి ఇచ్చేందుకు మంత్రివర్గం ఆమోదం తెలిపింది. అలాగే ఖమ్మం జిల్లాలో జర్నలిస్టు భవన్‌, ఇళ్ల స్థలాల కోసం 23 ఎకరాలు కేటాయింపునకూ ఆమోదం తెలిపారు. జైనులను మైనారిటీలుగా గుర్తించాలని మంత్రివర్గం నిర్ణయించింది. ఆ వర్గం నుంచి వచ్చిన విజ్ఞప్తులను పరిగణనలోకి తీసుకొని రాష్ట్రంలో జైనులకు మైనారిటీ హోదా ఇస్తున్నట్టు తెలిపారు. ఇప్పుడున్న మైనారిటీ కమిషన్‌లో జైనుల ప్రతినిధిని కూడా సభ్యుడిగా చేర్చాలని నిర్ణయించారు. దీనితో ఈ కమిటీలో సభ్యుల సంఖ్య 9కి చేరుతుందని మంత్రి హరీశ్‌రావు తెలిపారు. తెలంగాణ స్టేట్‌ పబ్లిక్‌ సర్వీస్‌ కమిషన్‌ (టీఎస్‌పీఎస్సీ)లో పాలనా సౌలభ్యం కోసం కొత్తగా పది పోస్టులు మంజూరు చేసేందుకు మంత్రివర్గం అంగీకరించింది. నకిలీ విత్తనాల విషయంలో కఠినంగా వ్యవహరించాలని మంత్రివర్గం నిర్ణయించింది. ఎక్కడైనా నకిలీల బెడద తలెత్తితే కచ్చితంగా పీడీ యాక్ట్‌ కింద కేసులు పెట్టి దోషుల్ని జైళ్లకు పంపాలని మంత్రివర్గ సమావేశంలో పాల్గొన్న డీజీపీ అంజన్‌కుమార్‌ను సీఎం కేసీఆర్‌ ఆదేశించారు. మక్కలు, జొన్నలు కొనుగోలు చేసేలా ప్రభుత్వం తరుపున గ్యారెంటీ ఇచ్చేందుకు మంత్రివర్గ సమావేశం అంగీకరించింది. అచ్చంపేట ఉమా మహేశ్వర లిఫ్ట్‌ ఇరిగేషన్‌ ఫేస్‌ 1, ఫేస్‌ 2 మంజూరుకు మంత్రివర్గం ఆమోదం తెలిపింది. రెండో విడత గొర్రెల పంపిణీ 15 రోజుల్లో ప్రారంభించాలని నిర్ణయించారు. సమావేశంలో మంత్రులు తలసాని శ్రీనివాస్‌యాదవ్‌, గంగుల కమలాకర్‌, వేముల ప్రశాంత్‌ రెడ్డి, సీహెచ్‌ మల్లారెడ్డి పాల్గొన్నారు.

కిరణ్‌ రిజిజు తొలగింపు

(మొదటిపేజీ తరువాయి)

ప్రకటన వెలువడింది. ప్రధానమంత్రి నరేంద్ర మోడీ సలహా మేరకు రాష్ట్రపతి ద్రౌపదీ ముర్ము.. కేంద్ర మంత్రుల శాఖల్లో మార్పులు చేసినట్టు రాష్ట్రపతి భవన్‌ ప్రకటనలో వెల్లడించింది. ప్రస్తుతం అర్జున్‌ మేఘ్వాల్‌ పార్లమెంటరీ వ్యవహారాల శాఖ, సాంస్కృతిక శాఖ సహాయ మంత్రిగా ఉండగా.. ఇకపై వీటితో పాటు న్యాయశాఖకు స్వతంత్ర మంత్రిగా వ్యవహరించనున్నారు. కాగా.. క్యాబినెట్‌ హోదా లేకుండా న్యాయశాఖను స్వతంత్ర మంత్రికి అప్పగించడం ఇటీవలి కాలంలో ఇదే తొలిసారి. మరోవైపు ప్రస్తుతం భూ విజ్ఞాన శాస్త్ర శాఖ బాధ్యతలను కేంద్రమంత్రి జితేంద్ర సింగ్‌ చూస్తుండగా.. ఇప్పుడు ఆ శాఖను కిరణ్‌ రిజిజుకు అప్పగించారు. జితేంద్ర సింగ్‌ వద్ద ఇప్పటికే శాస్త్ర, సాంకేతికాభివృద్ధి, పీఎంఓ, సిబ్బంది వ్యవహారాలు, పెన్షన్‌ తదితర శాఖలు ఉన్నాయి. ఈ ఏడాది చివరిలో రాజస్థాన్‌ అసెంబ్లీ ఎన్నికలు, వచ్చే ఏడాది లోక్‌సభ ఎన్నికలు జరగనున్న నేపథ్యంలో ఈ మార్పులు ప్రాధాన్యత సంతరించుకున్నాయి. గతంలో దళిత వర్గానికి చెందిన అర్జున్‌ రామ్‌ మేఘ్వాల్‌ చీఫ్‌ విప్‌గానూ, భారీ పరిశ్రమల శాఖ సహాయ మంత్రిగానూ పని చేశారు. ఆయన రాజస్థాన్‌లోని బికనీర్‌ నియోజకవర్గం నుంచి 2009లో లోక్‌సభ సభ్యునిగా మొదటిసారి గెలిచారు. కిరణ్‌ రిజిజు న్యాయ మంత్రి పదవిని 2021 జూలై 8న చేపట్టారు. ఆయన 2019 మే నుంచి 2021 జూలై వరకు యువజన వ్యవహారాలు, క్రీడల మంత్రిత్వ శాఖ సహాయ మంత్రి (ఇండిపెండెంట్‌ ఛార్జి)గా వ్యవహరించారు. న్యాయమూర్తుల నియామకానికి సంబంధించిన కొలీజియం వ్యవస్థపై కిరణ్‌ రిజిజు గతేడాది నవంబరులో వివాదాస్పద వ్యాఖ్యలు చేసిన విషయం తెలిసిందే. న్యాయమూర్తులను నియమించే కొలీజియం విధానం పారదర్శకంగా లేదనీ, కొలీజియంలో ప్రభుత్వ ప్రతినిధులను చేర్చాలని అప్పట్లో ఆయన అభిప్రాయం వ్యక్తం చేశారు. ఈ క్రమంలోనే సుప్రీంకోర్టు, కేంద్రం మధ్య అభిప్రాయభేదాలు తలెత్తాయి. ఈ పరిణామాల నేపథ్యంలో న్యాయశాఖ మంత్రి మార్పు ప్రాధాన్యత సంతరించుకుంది.

నేడు సుందరయ్య వర్ధంతి

(మొదటిపేజీ తరువాయి)

సుందరయ్య విజ్ఞాన కేంద్రంలో శుక్రవారం సాయంత్రం 6గంటలకు జరగనుంది.ఈ సందర్భంగా 'భారత పార్లమెంటరీ ప్రజాస్వామ్యం-సవాళ్లు, రాజ్యాగ విలువలు' అంశంపై లోక్‌సభ రిటైర్డు సెక్రటరీ జనరల్‌ పీడీటీ చారి స్మారకోపన్యాసం చేయనున్నారు. ఎస్‌వీకే ట్రస్టు చైర్మెన్‌ బీవీ రాఘవులు అధ్యక్షత వహించనున్నారు. ఎస్‌వీకే మేనేజింగ్‌ కమిటీ కార్యదర్శి ఎస్‌ వినయ్‌కుమార్‌ గురువారం ఒక ప్రకటనలో తెలిపారు.

క్యాబినెట్‌లో నిర్ణయాల పట్ల సీపీఐ(ఎం) హర్షం

నవతెలంగాణ బ్యూరో-హైదరాబాద్‌

రాష్ట్ర మంత్రి వర్గంలో తీసుకున్న సానుకూల నిర్ణయాల పట్ల సీపీఐ(ఎం) రాష్ట్ర కార్యదర్శి తమ్మినేని వీరభద్రం గురువారం ఒక ప్రకటనలో హర్షం వ్యక్తం చేశారు. వ్యవసాయ రంగం, కులవృత్తుల బలోపేతం, తదితర అంశాలపై ఏర్పాటు చేసిన మంత్రి వర్గ సబ్‌కమిటీలకు వెంటనే విధివిధానాలను రూపొందించి, అధ్యయనం చేసి సమస్యలను త్వరితగతిన పరిష్కరించేలా నిర్దిష్టమైన చర్యలు తీసుకోవాలని ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. తమ న్యాయమైన డిమాండ్ల పరిష్కారం కోసం సుదీర్ఘకాలం పోరాడిన వీఆర్‌ఏలను రెగ్యులరైజ్‌ చేయడం, నకిలీ విత్తనాల విషయంలో కఠినంగా వ్యవహరించాలని నిర్ణయించడం, రెండో విడత గొర్రెల పంపిణీ, ప్రైమరీ హెల్త్‌ సెంటర్ల బలోపేతం, డీఎంహెచ్‌ఓ పోస్టుల మంజూరు, ఒకటి రెండు జిల్లాల్లో జర్నలిస్టులకు ఇంటి స్థలాల కేటాయింపు వంటి నిర్ణయాలపై తమ్మినేని వీరభద్రం హర్షం వ్యక్తం చేశారు. ఎన్నో ఏండ్లుగా పెండింగ్‌లో ఉన్న పోడు భూముల పంపిణీ, పేదలకు ఇండ్ల స్థలాల కేటాయింపుపై మంత్రి మండలి వెంటనే నిర్ణయం తీసుకోవాలని సీపీఐ(ఎం) ప్రభుత్వాన్ని కోరింది.

షట్లర్లకు ఏమైంది?



• సుదిర్మన్ కప్‌లో భంగపాటు • ఆందోళనగా భారత షట్లర్ల ప్రదర్శన

మే 15, 2022 భారత బ్యాడ్మింటన్ చరిత్రలోనే సువర్ణ అధ్యాయం. భారత మెన్స్ జట్టు ప్రతిష్టాత్మక థామస్ కప్ (ప్రపంచ చాంపియన్‌షిప్స్) పసిడి పతకాన్ని కొల్లగొట్టింది. సరిగ్గా ఏడాది అనంతరం.. భారత షట్లర్లు మరో ప్రతిష్టాత్మక టోర్నీలో పతకం ఆశించి దారుణంగా భంగపడ్డారు. ప్రపంచ జట్టు చాంపియన్‌షిప్స్ (సుదిర్మన్ కప్) నుంచి గ్రూప్ దశలోనే నిష్క్రమించింది. ఆసియా క్రీడలు, పారిస్ ఒలింపిక్స్ అర్హత ప్రక్రియ ముంగిట భారత బ్యాడ్మింటన్ క్రీడాకారుల ఫామ్ ఆందోళనగా మారింది.



నవతెలంగాణ క్రీడావిభాగం

సుదిర్మన్ కప్. మిక్స్‌డ్ టీమ్ ప్రపంచ చాంపియన్‌షిప్స్. ఇప్పటి వరకు ఈ టోర్నీలో కేవలం మూడు జట్లు మాత్రమే పసిడి పతకాలు సొంతం చేసుకున్నాయి. నాల్గో జట్టుకు స్వర్ణం అందని ద్రాక్షగానే మిగిలింది. అత్యంత పోటీ నెలకొని ఉండే సుదిర్మన్ కప్‌లో పతకం ఆశించిన టీమ్ ఇండియా.. మంచి జట్టునే చైనాకు పంపించింది. నిరుడు భారత మెన్స్ జట్టు థామస్ కప్ (ప్రపంచ మెన్స్ జట్టు చాంపియన్‌షిప్స్) విజేతగా నిలువటంతో.. ఈ ఏడాది సుదిర్మన్ కప్‌లో పతక ఆశలు ఎక్కువగా ఉన్నాయి. దాదాపుగా థామస్ కప్ నెగ్గిన షట్లర్లు అందరూ సుదిర్మన్ కప్ జట్టులోనూ ఉన్నారు. నిరుడు మలేషియాపై 5-0తో ఎదురులేని విజయం సాధించిన భారత్ థామస్ కప్ విజేతగా నిలిచింది. తాజాగా అదే జట్టు చేతిలో 0-5తో దారుణ పరాజయం చవిచూసి సుదిర్మన్ కప్ గ్రూప్ దశ నుంచే నిష్క్రమించింది. సుదిర్మన్ కప్‌లో తొలుత చైనీస్ తైపీ చేతిలో 1-4తో ఓడిన భారత్.. రెండో మ్యాచ్‌లో 0-5 మలేషియా చేతిలో మట్టికరిచింది. వరుస మ్యాచుల్లో ఓటములతో సుదిర్మన్ కప్ గ్రూప్ దశ దాటలేదు. వరుస ఏడాదుల్లో రెండు ప్రతిష్టాత్మక జట్టు ఈవెంట్లలో టీమ్ ఇండియా పూర్తి భిన్నమైన ప్రదర్శన కనబరిచింది. థామస్ కప్, సుదిర్మన్ కప్ ఫలితాల్లో వ్యత్యాసం భారత బ్యాడ్మింటన్‌పై పలు పదునైన ప్రశ్నలను లేవనెత్తుతుంది. ఆసియా క్రీడలు, 2024 పారిస్ ఒలింపిక్స్ అర్హత ప్రక్రియ షురూ కానున్న నేపథ్యంలో భారత బ్యాడ్మింటన్ క్రీడాకారుల ఫామ్ చర్చనీయాంశంగా మారింది.

ఆసియాలో మెరిసినా..: సుదిర్మన్ కప్‌లో భారత్‌కు క్లిష్టమైన డ్రా లభించింది. గ్రూప్-సిలో చైనీస్ తైపీ, మలేషియా, ఆస్ట్రేలియాలతో కూడిన గ్రూప్‌లో భారత్ నిలిచింది. చైనీస్ తైపీ, మలేషియాలు బ్యాడ్మింటన్‌కు సంప్రదాయ దిగ్గజాలు. గ్రూప్-సిని గ్రూప్ ఆఫ్ డెత్‌గా పిలిచినా.. భారత పరాజయం వ్యత్యాసం సమర్థనీయం కాదు. చైనీస్ తైపీ చేతిలో 1-4తో, మలేషియా చేతిలో 0-5తో టీమ్ ఇండియా ఓటమి పాలైంది. ప్రపంచ బ్యాడ్మింటన్ టోర్నీలో మరో మెడల్ ఖాయం అనుకున్న తరుణంలో ఇటువంటి ఫలితం ఆమోదయోగ్యం కాదు. కామన్‌వెల్త్ క్రీడల ఫైనల్లో మలేషియా చేతిలో ఓడిన భారత్.. ఈ ఏడాది ఫిబ్రవరిలో ఆసియా మిక్స్‌డ్ టీమ్ చాంపియన్‌షిప్స్ గ్రూప్ దశలో అదే జట్టుపై భారత్ విజయం సాధించింది. ఆ విజయంతో క్వార్టర్‌ఫైనల్లో చైనా సవాల్‌ను దాటేసిన భారత్.. సెమీఫైనల్స్‌కు చేరుకుని పతకం ఖాయం చేసుకుంది. బ్యాడ్మింటన్ ఆసియా మిక్స్‌డ్ టీమ్ చాంపియన్‌షిప్స్‌లో పతకం భారత బ్యాడ్మింటన్‌లో ఉత్సాహం నింపింది.

ఎందుకిలా..? : ఆసియా మిక్స్‌డ్ టీమ్ చాంపియన్‌షిప్స్, సుదిర్మన్ కప్ ఫార్మాట్‌లు ఒకటే. రెండు టోర్నీల్లో జట్టు విభాగంలో ఐదు మ్యాచులు ఉంటాయి. మెన్స్, ఉమెన్స్ సింగిల్స్.. మిక్స్‌డ్, మెన్స్, ఉమెన్స్ డబుల్స్ విభాగాల్లో పోటీలు ఉంటాయి. బ్యాడ్మింటన్‌లో సహజంగానే ఆసియా జట్లదే హవా. ఆసియా చాంపియన్‌షిప్స్‌లో మెరిసిన జట్టు సాధారణంగా ప్రపంచ చాంపియన్‌షిప్స్‌లోనూ పతకం కొడుతుంది. అదే దీమా భారత జట్టుపై కనిపించింది. నిలకడ లేమి భారత జట్టును దారుణంగా దెబ్బతీసింది. ఆసియా చాంపియన్‌షిప్స్‌లో మలేషియాను ఓడించిన భారత్.. మూడు నెలల విరామంలో ఆ జట్టు చేతిలోనే ఓడటం పెద్ద విషయం కాదు, కానీ ఓడిన తీరు విమర్శలకు దారితీసింది. ఆసియా టోర్నీలో హెచ్.ఎస్ ప్రణయ్ మెన్స్ సింగిల్స్‌లో 18-21, 21-13, 25-23తో వరల్డ్ నం.4 లీ జి జియపై గెలుపొందాడు. తాజాగా మెన్స్ సింగిల్స్‌లో కిదాంబి శ్రీకాంత్ 16-21, 11-21తో వరల్డ్ నం.8 లీ జి జియ చేతిలో మట్టికరిచాడు. చైనీస్ తైపీతో పోరులో ప్రణయ్ పరాజయంతో మలేషియాతో మ్యాచ్‌లో శ్రీకాంత్ బరిలోకి దిగాడు. అయినా, శ్రీకాంత్ ఎక్కడా లయ అందుకోలేదు. మిక్స్‌డ్ డబుల్స్ ఈవెంట్ ఎప్పుడూ భారత్‌కు బలహీనతే. ధ్రువ్ కపిల, అశ్విని పొన్నప్ప జంట.. వరల్డ్ నం.8 జోడీతో పోరులో అంచనాల మేరకు ఆడి ఓడింది. ఇక భారత్ భారీగా ఆశలు పెట్టుకున్న పోరు మహిళల సింగిల్స్. మలేషియాపై భారత్ అలవోకగా నెగ్గే మ్యాచ్ ఏదైనా ఉంటే అది మహిళల సింగిల్సే. ఫిబ్రవరిలో లింగ్ చింగ్ వాంగ్‌తో పి.వి సింధు ఆడింది. అలవోకగా ఆ మ్యాచ్‌లో గెలుపొందింది. సుదిర్మన్ కప్‌లో సింధు మూడు గేముల్లో పోరాడింది. వరల్డ్ నం.30 జిన్ వీ చేతిలో తొలిసారి పరాజయం చవిచూసింది. తొలి గేమ్‌ను 21-14తో నెగ్గిన సింధు.. రెండో గేమ్‌ను 10-21తో చేజార్చుకుంది. నిర్ణయాత్మక మూడో గేమ్‌లో 2-11తో వెనుకంజ వేసింది. కానీ ఆ తర్వాత 15 పాయింట్లలో సింధు ఏకంగా 12 పాయింట్లు సొంతం చేసుకుంది. 14-15తో పుంజుకుని 19-19తో స్కోర్లు సమం చేసింది. 20-20తో మ్యాచ్ పాయింట్ కాచుకున్న సింధు.. ఆ తర్వాత రెండు పాయింట్లను కాపాడుకోలేదు. 20-22తో అనూహ్య ఓటమి చవిచూసింది. ఆసియా చాంపియన్‌షిప్స్‌లో మెన్స్ డబుల్స్ మ్యాచ్‌కు ముందే భారత్ విజయం ఖాయమైంది. అప్పుడూ.. ఇప్పుడూ ప్రపంచ చాంపియన్లు, ప్రియ ప్రత్యర్థులు అరోన్ చియా, సో వూ యిక్‌ల చేతిలో మనోళ్లు వరుసగా ఎనిమిదో ఓటమి చెందారు. 18-21, 19-21తో పోరాడి ఓడారు. చివరగా మహిళల డబుల్స్‌లో గాయత్రి పుల్లెల, ట్రెసా జాలి జంట ఆసియా చాంపియన్‌షిప్స్‌లో కామన్‌వెల్త్ చాంపియన్లు పీర్లీ టాన్, టిన్నా మురళీథరన్‌లను 23-21, 21-15తో మట్టికరిపించారు. కానీ సుదిర్మన్ కప్‌లో వరుస గేముల్లోనే గాయత్రి, ట్రెసా పరాజయం పాలయ్యారు. మలేషియాతో మ్యాచ్‌లో సింధు మినహా మరో షట్లర్ మూడు గేముల పాటు పోరాడలేదు. చైనీస్ తైపీతో మ్యాచ్‌లో హెచ్.ఎస్ ప్రణయ్ మినహా మరొకరు మూడో గేమ్ ఆడలేదు. గాయత్రి, ట్రెసా చైనీస్ తైపీపై మహిళల డబుల్స్‌లో విజయం సాధించటమే అతిపెద్ద ఊరట.

అదే అసలు సమస్య! : చైనీస్ తైపీ, మలేషియాలు ఉత్తమ జట్టు. ఆ జట్ల చేతిలో ఓడటం అనూహ్యం ఏమీ కాదు. కానీ ఓటమి వ్యత్యాసమే బాధాకరం. భారత్ మరీ 1-4, 0-5 తేడాతో ఓడాల్సిన జట్టు కాదు. భారత షట్లర్లలో పోరాట స్ఫూర్తి కనుమరుగైంది. ఈ రెండు మ్యాచుల్లో భారత్ ఆశించిన పోరాటం చేయలేదు. అందుకు కారణం భారత బ్యాడ్మింటన్ క్రీడాకారులు నిలకడ చూపించలేదు. థామస్ కప్‌లో ముగ్గురు ఉత్తమ మెన్స్ సింగిల్స్ షట్లర్లు భారత్‌కు ఆడారు. ఆ వెసులుబాటు సుదిర్మన్ కప్‌లో లేదు. ప్రణయ్ మినహా ఎవరూ ప్రస్తుతం ఫామ్‌లో లేరు. కిదాంబి శ్రీకాంత్, లక్ష్యసేన్ ప్రపంచ ర్యాంకింగ్స్‌లో టాప్-20ల్లో కూడా చోటు కోల్పోయారు. సాత్విక్‌సాయిరాజ్ రాంకిరెడ్డి, చిరాగ్ శెట్టిలు ఏ రెండు వరుస టోర్నీల్లో నిలకడగా రాణించలేదు. ప్రత్యేకించి ప్రపంచ చాంపియన్లు మలేషియా జోడీపై మనోళ్లకు మంచి రికార్డు లేదు. సింధు గాయం నుంచి కోలుకుని ఇప్పుడిప్పుడే మళ్లీ దూకుడుగా ఆడేందుకు ప్రయత్నిస్తుంది. చైనీస్ తైపీతో మ్యాచ్‌లో తైజుయింగ్‌కు గట్టి పోటీనిచ్చిన సింధు.. వరల్డ్ నం.30 మలేషియా షట్లర్ చేతిలో ఓడటం అనూహ్యమే. ఆసియా క్రీడలు, పారిస్ 2024 ఒలింపిక్స్ అర్హత ప్రక్రియ ముంగిట సుదిర్మన్ కప్ ఓటమి నుంచి భారత బ్యాడ్మింటన్ పాఠాలు నేర్చుకోవాలి. బలహీనతలను అధిగమించేందుకు అవసరమైన కార్యాచరణ అవసరం. అప్పుడే ఆసియా క్రీడల్లో, పారిస్ ఒలింపిక్స్‌లో బ్యాడ్మింటన్ నుంచి భారత్ పతకాలు ఆశించగలదు!.

ఆటలు

విరాట్ 'వంద'నం

ఛేదనలో శతకబాదిన విరాట్ కోహ్లి
హైదరాబాద్‌పై బెంగళూర్ గెలుపు



నవతెలంగాణ-హైదరాబాద్

విరాట్ కోహ్లి (100, 63 బంతుల్లో 12 ఫోర్లు, 4 సిక్స్‌లు) ఉప్పల్‌లో వీర విహారం చేశాడు. 12 ఫోర్లు, 4 సిక్సర్లతో చెలరేగిన కోహ్లి.. ఐపీఎల్‌లో ఆరో శతకం నమోదు చేశాడు. 187 పరుగుల ఛేదనలో కోహ్లి శతకానికి తోడు కెప్టెన్ డుప్లెసిస్ (71, 47 బంతుల్లో 7 ఫోర్లు, 2 సిక్స్‌లు) రాణించటంతో 19.2 ఓవర్లలోనే రాయల్ చాలెంజర్స్ బెంగళూర్ లాంఛనం ముగించింది. గ్లెన్ మాక్స్‌వెల్ (5 నాటౌట్), బ్రాస్‌వెల్ (4 నాటౌట్) చివర్లో ఆకట్టుకున్నారు. కోహ్లి, డుప్లెసిస్ తొలి వికెట్‌కు 172 పరుగుల భారీ భాగస్వామ్యం నమోదు చేయగా.. కోహ్లి 62 బంతుల్లో శతకం సాధించగా, డుప్లెసిస్ 24 బంతుల్లోనే అర్థ సెంచరీ కొట్టాడు. ఆఖర్లో ఓపెనర్లు నిష్క్రమించినా.. బెంగళూర్ 8 వికెట్ల తేడాతో ఘన విజయం సాధించింది. ఈ విజయంతో బెంగళూర్ ప్లే ఆఫ్స్ అవకాశాలను మరింత మెరుగుపర్చుకుంది. చివరి మ్యాచ్‌లో టైటాన్స్‌పై నెగ్గితే కోహ్లి గ్యాంగ్ నేరుగా ప్లే ఆఫ్స్‌లో అడుగుపెట్టనుంది. ఇక తొలుత బ్యాటింగ్ చేసిన సన్‌రైజర్స్ హైదరాబాద్ హెన్రిచ్ క్లాసెన్ (104, 51 బంతుల్లో 8 ఫోర్లు, 6 సిక్స్‌లు) శతకంతో 186 పరుగులు చేసింది. ఓ మ్యాచ్‌లో ఇరు జట్ల ఆటగాళ్లు సెంచరీలు చేయటం ఐపీఎల్ చరిత్రలో ఇదే ప్రథమం.

ఖతర్నాక్ క్లాసెన్ : టాస్ నెగ్గిన బెంగళూర్ తొలుత బౌలింగ్ ఎంచుకుంది. ఓపెనర్లు అభిషేక్ శర్మ (11), రాహుల్ త్రిపాఠి (15) హైదరాబాద్‌కు మంచి ఆరంభం ఇవ్వలేదు. కెప్టెన్ మార్క్‌రామ్ (18, 20 బంతుల్లో) ఓ ఎండ్‌లో యాంకర్ పాత్ర పోషించాడు. నం.4 బ్యాటర్ హెన్రిచ్ క్లాసెన్ వన్ మ్యాన్ షోతో చెలరేగాడు. మార్క్‌రామ్ స్ట్రయిక్ రొటేట్ చేయగా.. క్లాసెన్ బౌండరీల మీద దండెత్తాడు. 24 బంతుల్లో అర్థ సెంచరీ సాధించిన క్లాసెన్.. హర్షల్ పటేల్ ఓవర్లో స్ట్రయిట్ సిక్సర్‌తో ఐపీఎల్‌లో తొలి శతకం సాధించాడు. 8 ఫోర్లు, ఆరు సిక్సర్లతో 49 బంతుల్లోనే క్లాసెన్ సెంచరీ కొట్టాడు. మార్క్‌రామ్‌తో కలిసి మూడో వికెట్‌కు 76 పరుగులు జోడించిన క్లాసెన్.. హ్యారీ బ్రూక్ (27 నాటౌట్)తో కలిసి నాల్గో వికెట్‌కు 74 పరుగులు పిండుకున్నాడు. హెన్రిచ్ నిష్క్రమణతో చివరి రెండు ఓవర్లలో బెంగళూర్ పరుగుల పొదుపు పాటించింది. లేదంటే, సన్‌రైజర్స్ 200కి పైగా పరుగులు సాధించేదే!. సన్‌రైజర్స్ తరఫున క్లాసెన్ మినహా మరో బ్యాటర్ రాణించలేదు. ఓ ఎండ్‌లో క్లాసెన్ బాదగా.. మరో ఎండ్ నుంచి మార్క్‌రామ్, హ్యారీ బ్రూక్ సహకారం అందించారు. అతడి నిష్క్రమణతో సన్‌రైజర్స్ ఇన్నింగ్స్‌కు మంచి ముగింపు దక్కలేదు.

నిఖత్ జరీన్‌కు రూ.2 కోట్లు

హైదరాబాద్ : ప్రపంచ బాక్సింగ్ చాంపియన్, భారత స్టార్ మహిళా బాక్సర్ నిఖత్ జరీన్‌కు తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం రూ. 2 కోట్ల భారీ నగదు ప్రోత్సాహకం ప్రకటించింది. ఇటీవల ఐబీఏ మహిళల ప్రపంచ బాక్సింగ్ చాంపియన్‌షిప్స్‌లో పసిడి పతకం సాధించిన నిజామాబాద్ ముద్దు బిడ్డ నిఖత్ జరీన్ రానున్న పారిస్ ఒలింపిక్స్ పసిడి ఫేవరేట్లలో ఒకరు!. ఒలింపిక్స్ సన్నద్ధత, ఇతర ఖర్చుల నిమిత్తం నిఖత్‌కు రూ.2 కోట్లు అందించేందుకు చర్యలు తీసుకోవాలని సిఎస్ శాంతి కుమారిని సిఎం ఆదేశించారు. ప్రపంచ చాంపియన్‌గా నిలిచిన నిఖత్ జరీన్‌ను



గురువారం రాష్ట్ర సచివాలయంలో సిఎం కెసిఆర్ అభినందించారు. కార్యక్రమంలో మంత్రులు వి. శ్రీనివాస్ గౌడ్, ప్రశాంత్ రెడ్డి, మల్లారెడ్డి సహా శాట్స్ చైర్మెన్ డాక్టర్ ఆంజనేయ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

ఎన్ఎంఎంఎస్ ఫలితాలు విడుదల

నవతెలంగాణ బ్యూరో - హైదరాబాద్

నేషనల్ మీన్స్ కం మెరిట్ స్కాలర్‌షిప్ పథకం గతేడాది డిసెంబర్ 18న నిర్వహించిన రాతపరీక్ష ఫలితాలు విడుదలయ్యాయని ప్రభుత్వ పరీక్షల విభాగం డైరెక్టర్ ఎ కృష్ణారావు గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. ఫలితాల కోసం http//bse.telangana.gov.in వెబ్‌సైట్‌ను సంప్రదించాలని కోరారు.

ఎమ్మెల్సీలుగా ముదిరాజ్‌లకు అవకాశమివ్వాలి

నవతెలంగాణ బ్యూరో - హైదరాబాద్

ఎమ్మెల్సీలుగా ముదిరాజ్‌లకు అవకాశమివ్వాలని ముదిరాజ్ ఎంప్లాయిస్ అండ్ ప్రొఫెషనల్స్ అసోసియేషన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పులి దేవేందర్ ముఖ్యమంత్రి కేసీఆర్‌ను కోరారు. గవర్నర్ కోటాలో ఈనెల 27వ తేదీన ఖాళీ అవుతున్న రెండు ఎమ్మెల్సీ స్థానాలు తమ సామాజిక వర్గానికి కేటాయించి న్యాయం చేయాలని గురువారం ఒక ప్రకటనలో తెలిపారు.

దోస్త్‌కు 14,259 మంది రిజిస్ట్రేషన్

నవతెలంగాణ బ్యూరో - హైదరాబాద్

రాష్ట్రంలో బీఏ, బీఎస్సీ, బీకాం, బీకాం ఒకేషనల్, బీకాం ఆనర్స్, బీబీఏ, బీసీఏ, బీబీఎం, బీఎస్‌డబ్ల్యూ, బీసీఏ కోర్సుల్లో 2023-24 విద్యాసంవత్సరంలో ప్రవేశాల కోసం డిగ్రీ ఆన్‌లైన్ సర్వీసెస్ తెలంగాణ (దోస్త్)కు 14,259 మంది రిజిస్ట్రేషన్ చేసుకున్నారని ఉన్నత విద్యామండలి చైర్మెన్, దోస్త్ కన్వీనర్ ఆర్ లింబాద్రి గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. ఇంటర్మీడియెట్ ఉత్తీర్ణులైన విద్యార్థులు వచ్చేనెల 10వ తేదీ వరకు రిజిస్ట్రేషన్ చేసుకునేందుకు గడువున్నదని తెలిపారు. విద్యార్థులు పూర్తి వివరాలకు https://dost.cgg.gov.in వెబ్‌సైట్‌ను సంప్రదించాలని సూచించారు.

బీసీ డిక్లరేషన్‌ను ప్రకటించిన బీజేపీ

నవతెలంగాణ బ్యూరో-హైదరాబాద్

భారతీయ జనతా పార్టీ తెలంగాణలో బీసీ డిక్లరేషన్ ను ప్రకటించింది. అధికారంలోకి వస్తే బీసీ జనాభా ఆధారంగా బడ్జెట్‌లో కేటాయింపులు చేస్తామని హామీ ఇచ్చింది. రాష్ట్రంలో కోరల్లేని బీసీ కమిషన్‌కు రాజ్యాంగ హోదా కల్పించి, అన్ని అధికారాలు అప్పగిస్తామని పేర్కొంది. విదేశాల్లో విద్యనభ్యసించాలనుకునే బీసీ విద్యార్థులందరికీ పరిమితి లేకుండా స్వాచ్ఛురేషన్ పద్ధతిలో అందరికీ ఆర్థిక సాయం అందిస్తామని ప్రకటించింది. నామినేటెడ్ పదవుల్లో బీసీలకు పెద్ద పీట వేస్తామని, ఎన్నికల్లో పోటీపడలేని, గెలవలేని బీసీల్లోని చిన్న కులాలకు ప్రాధాన్యత ఇస్తామని స్పష్టం చేసింది. గురువారం హైదరాబాద్‌లో జరిగిన తెలంగాణ బీజేపీ, ఓబీసీ సమ్మేళనం జరిగింది. పార్టీ రాష్ట్ర అధ్యక్షులు, ఎంపీ బండి సంజయ్ కుమార్, ఓబీసీ మోర్చా జాతీయ అధ్యక్షులు, ఎంపీ డాక్టర్ లక్ష్మణ్, మాజీ ఎంపీ బూర నర్సయ్యగౌడ్ హాజరయ్యారు. ఈ సందర్భంగా డాక్టర్ లక్ష్మణ్ బీసీ డిక్లరేషన్‌ను ప్రవేశపెట్టగా బండి సంజయ్ ఆమోదించారు.


111 జీవో ఎత్తివేత హర్షణీయం

• ఎంపీ రంజిత్‌రెడ్డి

నవతెలంగాణబ్యూరో-హైదరాబాద్

రాష్ట్ర ప్రభుత్వం జీవో 111ని ఎత్తివేయడం పట్ల చేవెళ్ల పార్లమెంట్ సభ్యులు డాక్టర్ జి. రంజిత్ రెడ్డి హర్షం వ్యక్తం చేశారు. ఈ మేరకు గురువారం ఆయన ఒక ప్రకటన విడుదల చేశారు. 1996 లో హిమాయత్ సాగర్, ఉస్మాన్ సాగర్ పరిరక్షణ కోసం అప్పటి ప్రభుత్వం 111 జీవో తెచ్చిందని పేర్కొన్నారు. 84 గ్రామాల్లో ఆంక్షలు అమలు అవుతున్నాయని తెలిపారు. ఈ సందర్భంగా ఆయన సీఎం కేసీఆర్‌కు, రాష్ట్ర మంత్రి మండలికి ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు.

ప్రపంచాన్ని కుదుపుతున్న కృత్రిమ మేధ పయనం ఎటు?



న్యూయార్క్ : మన జీవితకాలంలోనే కృత్రిమ మేధ కల్లోలాన్ని సృష్టించగలదని చాలా మంది విశ్వసిస్తున్నారు. అయితే మనం అది సృష్టించబోయే కల్లోలం గురించి ఆలోచించి నప్పుడు సమస్య సాంకేతికత అభివృద్ధిలో లేదని అర్థమౌ తుంది. ఒక ప్రత్యేకమైన రాజకీయార్థిక వ్యవస్థలో కృత్రిమ మేధను ప్రవేశపెట్టినప్పుడు అది కొన్ని సార్లు ప్రమాదకర మైనదిగా మారుతుంది. సూటిగా చెప్పాలంటే పెట్టుబడిదారీ వ్యవస్థకు కృత్రిమ మేధను నియంత్రించే శక్తి, సామర్థ్యాలు ఉండవు. కృత్రిమ మేధకు వర్తమాన యుగాన్ని నిర్వచించే స్థాయి ఉందని ఒప్పు కుంటూనే దానితో వచ్చే కుంగుబాట్లు, ప్రమాదాలు కూడా ఉంటాయనేది సుస్పష్టం.

ఫ్యూచర్ ఆఫ్ లైఫ్ ఇనిస్టిట్యూట్ మార్చి నెలలో ఒక బహిరంగ లేఖను ప్రచురించింది. జీపీటీ-4 స్థాయిని మించిన కృత్రిమ మేధపై పనిచేసే ప్రయోగశాలలు ఆరు నెలలపాటు తమ పరిశోధ నలను నిలిపివేయాలని ఆ బహిరంగ లేఖ కోరింది. ఇటువంటి స్థాయిలో అభివృద్ధి చేయబడిన కృత్రిమ మేధతో మానవాళి ఎదుర్కోబోయే ప్రమాదాలను ఈ కాలంలో అధ్యయనం చేయాలనే ఆలోచనతో ఈ లేఖను విడుదల చేశారు. ఫ్యూచర్ ఆఫ్ లైఫ్ ఇనిస్టిట్యూట్ సలహాదారుడైన ఇలోన్ మస్క్ తో సహా అనేక వందలమంది ప్రముఖులు ఈ లేఖపై సంతకం చేసిన వారిలో ఉన్నారు.

కృత్రిమ మేధ తన సృష్టికర్తల నియంత్రణలో కూడా ఉండకుండా చెలరేగే అవకాశం ఉంటుందని ఫోర్బ్స్ మ్యాగజైన్ రాసింది. అంతేకాకుండా అస్థిత్వంలోగల వివక్షలను, అసమానతలను పెంచిపోషించేదిగా, తప్పుడు సమాచారాన్ని ప్రోత్సహించేదిగా, రాజకీయాలను, ఆర్థిక వ్యవస్థను విచ్ఛిన్నం చేసేదిగా కృత్రిమ మేధ అవతరించే అవకాశం ఉంది. అది హ్యాకర్స్‌కు సహకరిస్తుంది. దీర్ఘకాలం లో మానవాళి అస్థిత్వానికే ప్రశ్నార్థకంగా మారే ప్రమాదం ఉందని కొందరు నిష్ణాతులు హెచ్చరిస్తున్నారు.

ఎందుకీ ఆకస్మిక గందరగోళం? ఇది నియమ, నిబంధనలు, నియంత్రణలకు సంబంధించిన విషయం. నియంత్రణ ఎవరి చేతుల్లో ఉండాలి? ఈ బహిరంగ లేఖ సూచించిన ఆరు నెలల్లో "కృత్రిమ మేధతో వచ్చే ప్రమాదాల గురించి మానవాళి ఎలా అధ్యయనం చెయ్యాలి? రహస్యంగా కృత్రిమ మేధ మీద పరిశోధించే ఐటి ప్రయోగ శాలల మాటేమిటి? ఇటువంటి పరిస్థితుల్లో ప్రపంచ స్థాయిలో చర్చ జరగటం, అందరూ పాటించవలసిన నిర్దేశాలను రూపొందించటం ఊహాతీతం. అసలు వాస్తవ పరిస్థితి ఏమిటి?

2017లో ఇజ్రాయిలీ చరిత్రకారుడు యువల్ నోవా హరారీ(ఈయన పైన పేర్కొన్న బహిరంగ లేఖపై సంతకం చేసినవారిలో ఉన్నాడు) రాసిన "హోమో డెయస్- రేపటి సంక్షిప్త చరిత్ర" అనే గ్రంథంలో కృత్రిమ మేధను గురించి వివరించాడు. అభివృద్ధి చెందిన కృత్రిమ మేధతో సమాజంలో వర్గబేధాలకంటే తీవ్రమైన చీలిక వస్తుందని ఆయన రాశాడు. రానున్న రోజుల్లో బయోటెక్నాలజీ, కంప్యూటర్ అల్గోరిథమ్స్ కలయికతో "దేహాలు, మేధస్సు, సౌందర్యం" ఉత్పత్తి అవుతాయి. వీటిని ఉత్పత్తి చేయటం తెలిసిన వాళ్లకు, తెలియని వాళ్ళకు మధ్య తారతమ్యాలు నాటకీయంగా పెరుగుతాయి. ఇలా "ప్రగతిని ముందుకు తోసుకుపోగల" వాళ్ళకు సృష్టించటం, నిర్మూలించటం వంటి "దైవ సామర్థ్యం" సొంతం అవుతుంది. అలా చేయగలగటం చేతకాని వాళ్ళకు బ్రతకటమే భారం అవుతుంది. ఇలా "ప్రగతిని ముందుకు తోసుకుపోగల" వాళ్ళు సృష్టించిన వాటిని తమ నియంత్రణలో ఉంచుకోగల సామర్థ్యం కొరవడినప్పుడు ఏర్పడే పరిస్థితి పట్ల వ్యక్తపరిచిన ఆందోళనే ఫ్యూచర్ ఆఫ్ లైఫ్ ఇనిస్టిట్యూట్ జారీ చేసిన బహిరంగ లేఖలో వ్యక్తమైంది. కృత్రిమ మేధతో పెట్టుబడిదారీ వ్యవస్థ అంతం దిగంతంలో దర్శనమిస్తోంది. స్వయంచాలక కృత్రిమ మేధకు మానవ ప్రమేయంతో పెద్దగా అవసరం ఉండదు. స్టాక్ ఎక్ఛ్సేంజ్‌లో వ్యాపారం స్వయం చాలకంగా కొనసాగటం మొదటి మెట్టుగా ఉంటుంది. సూడో మానవ భాగస్వాము లనే మెషిన్లతో చేసే చర్యా ప్రతిచర్యలతో కూడిన సంబంధాలు నెలకొన్నటువంటి (ఇదో తరహా కమ్యూనిస్టు) వ్యవస్థ ఆవిర్భావానికి దారితీస్తుంది. భావి శాస్త్రవేత్తకు లేక ఇంజనీర్‌కు తన సృష్టితో తాను సంభ్రమాశ్చర్యచకితుడయ్యే అవకాశం ఉంటుంది. అదే అతని సృష్టి సామర్థ్యానికి గీటురాయిగా ఉంటుంది.

మనం భవిష్యత్తును ఖచ్చితంగా ఊహించలేక పోయి నప్పటికీ ఒకటి మాత్రం సుస్పష్టం. కృత్రిమ మేధ ఒకానొక స్థాయికి చేరుకున్నాక మన ప్రాపంచిక దృక్పథంలో పాతు కుపోయిన "మనిషి, భగవంతుడు, ప్రకృతి" కను మరుగ వుతాయి. బయోజనెటిక్స్ కారణంగా పరిశీలించ జాలని ప్రకృతి నేపథ్యంలో మన మానవత అస్థిత్వంలో ఉంటుంది. జీవితం సాంకేతికతతో మార్చుకోగలిగేలా ఉంటుంది. మానవ జీవితం, ప్రాకృతిక ప్రపంచం తమ "ప్రాకృతిక" స్వభావాన్ని కోల్పోతాయి. భగవంతుడి స్థానంలో సృష్టించ గల, నిర్మూలించగల దైవ సామర్థ్యం మనిషి సొంత మౌతుంది. అది దైవత్వ భావనను మట్టుబెడుతుంది!.

డాలర్లు కాదు.. యువాన్లలో చెల్లింపులు

• యూఏఈ నుంచి ఎల్ఎన్‌జీ చైనా కొనుగోలు

బీజింగ్ : యువాన్లలో చెల్లింపులు జరిపి విదేశాల నుంచి కొనుగోలు చేసిన మొట్ట మొదటి సరుకు ఎల్ఎన్‌జీ (ద్రవరూపంలోని సహజ వాయువు)ని చైనా అందుకుంది. ప్రభుత్వ రంగ సంస్థ అయిన చైనా నేషనల్ ఆఫ్‌షోర్ ఆయిల్ కార్పొరేషన్ (సీఎన్‌ఓసీ) ఈ విషయాన్ని మంగళవారం ప్రకటించింది. యునైటెడ్ అరబ్ ఎమిరేట్స్ (యూఏఈ) నుంచి 65వేల టన్నుల ఎల్ఎన్‌జీని కొనుగోలు చేసినట్టు కంపెనీ తెలిపింది. అంతర్జాతీయ వేదికపై యువాన్ ఉనికి పెరుగుతోందనడానికి ఇదొక తాజా సంకేతమని కార్పొరేషన్ పేర్కొంది. చైనా కరెన్సీలోనే చమురు, గ్యాస్ వాణిజ్యం జరిగేందుకు గల పరిస్థితులు రాన్రాను మెరుగవుతున్నాయని పేర్కొంది. డాలర్లలో చెల్లింపులను పక్కన బెట్టే వ్యూహంలో భాగంగా డాలరు, యూరో కాకుండా ఇతర కరెన్సీల్లో చెల్లింపులను చైనా పెంపొందిస్తోంది. ఉక్రెయిన్‌పై యుద్ధం నేపథ్యంలో రష్యాపై పశ్చిమ దేశాలు తీవ్రంగా ఆంక్షలు విధించడంతో చైనా ఈ చర్యలు ప్రారంభించింది. గతేడాదిలో రష్యా, చైనాల మధ్య సరుకుల రవాణా 88బిలియన్ల డాలర్లకు చేరింది. మాస్కో నుంచి చైనా కొనుగోలు చేసే ముడిచమురు, గ్యాస్, బొగ్గు, కొన్ని రకాల లోహాలు ఇలా అన్నింటికీ యువాన్లలోనే చెల్లింపులు జరిపిందని బ్లూమ్‌బెర్గ్ తెలిపింది.

ఆహార ధాన్యాల ఒప్పందాన్ని పొడిగించిన రష్యా

• స్వాగతించిన యూఎన్ చీఫ్

న్యూయార్క్ : నల్ల సముద్రం ఓడరేవుల నుంచి ఉక్రెయిన్ గోధుమలను, ఇతర వ్యవసాయ ఉత్పత్తులను ఎగుమతి చేయడానికి అనుమతించే బ్లాక్ సీ గ్రెయిన్ ఒప్పందాన్ని పొడిగించాలని రష్యా నిర్ణయించింది. కాగా ఈ నిర్ణయాన్ని ఐక్యరాజ్య సమితి ప్రధాన కార్యదర్శి ఆంటానియో గుటెరస్ గురువారం స్వాగతించారు. మరో 60రోజుల పాటు ఈ ఒప్పందాన్ని పొడిగించాలని రష్యా సమాఖ్య తీసుకున్న నిర్ణయం పట్ల హర్షం వ్యక్తం చేశారు. కొన్ని సానుకూలమైన, కీలకమైన పరిణామాలు సంభవించాయని అన్నారు. ఈ ఒప్పందం కొనసాగడం ప్రపంచదేశాలకు శుభవార్త అని అన్నారు. పరిష్కరించాల్సిన సమస్యలు ఇంకా చాలా వున్నాయి. అయితే, రష్యా, ఉక్రెయిన్, టర్కీ, ఐక్యరాజ్య సమితి ప్రతినిధులు వాటిని చర్చిస్తునే వుండాలని న్యూయార్క్‌లో విలేకర్లతో మాట్లాడుతూ ఆయన వ్యాఖ్యానించారు. ఆహార ధాన్యాల ఎగుమతికి ఉద్దేశించిన ఈ చొరవ మరింత మెరుగవాలని, పొడిగించబడాలని, విస్తృతమవాలని ఆ దిశగా సమగ్ర ఒప్పందం కుదరాలని గుటెరస్ ఆశించారు. ఆ మూడు దేశాల ప్రతినిధులకు కూడాతాను ఇదే విషయాన్ని లేఖ రాశానన్నారు. ఇప్పటివరకు ఈ ఒప్పందం కింద 3కోట్ల టన్నుల ఆహార ధాన్యాలను ఎగుమతిచేశారు. సూడాన్‌లో ఆకలితో అలమటిస్తున్న వారితోసహా పలు పేద దేశాలకు కీలకమైన ఈ ఆహార సరఫరాలు చేరుతున్నాయి.

గిరిజనుల సమస్యల పరిష్కారానికి కృషి చేయాలి

• నేషనల్ షెడ్యూల్డ్ ట్రైబ్ కమిషన్ చైర్ పర్సన్‌కి ఎం. ధర్మానాయక్ వినతి

నవతెలంగాణ బ్యూరో-హైదరాబాద్

రాష్ట్రంలో ఉన్న గిరిజనుల సమస్యలు పరిష్కారం కోసం కృషి చేయాలని తెలంగాణ గిరిజన సంఘం రాష్ట్ర అధ్యక్షులు ఎం ధర్మానాయక్ విజ్ఞప్తి చేశారు. గురువారం హైదరాబాద్‌లో నేషనల్ ట్రైబల్ కమిషన్ హరీష్ చౌహాన్‌కి వినతిపత్రం అందజేశారు. రాష్ట్రంలో పోడు భూముల సమస్యల పరిష్కారానికి కృషి చేయాలని కోరారు. అటవీ హక్కుల చట్టం ప్రకారం అర్హులందరికీ హక్కు పత్రాలు అందేలా చూడాలని విజ్ఞప్తి చేశారు. 2022 అటవీసంరక్షణ నియమాలు చట్టాన్ని వెంటనే వెనక్కి తీసుకోవాలని కోరారు. గిరిజనులకు అడవుల్లో తమ పశువులను మేపుకునేందుకు అవకాశం కల్పించే విధంగా ఆదేశాలు ఇవ్వాలని విజ్ఞప్తి చేశారు. ఉపాధి హామీ చట్టం కింద గిరిజనులకు 150 రోజులు పని కల్పించాలనీ, కానీ.. బడ్జెట్‌లో కోత విధించటంతో సగానికి సగం పని దొరికే పరిస్థితి లేదని తెలిపారు. ఉపాధి పనికి రూ.272 నుంచి రూ. 600 వరకు కూలి పెంచాలని కోరారు. దేశంలో గిరిజనుల నిష్పత్తి ప్రకారం పది శాతం రిజర్వేషన్లు పెంచాలని డిమాండ్ చేశారు. రాష్ట్రంలో గిరిజన యూనివర్సిటీ ఏర్పాటు చేస్తామని హామీని అమలు చేయటం లేదని తెలిపారు. యూనివర్సిటీలో గిరిజన విద్యార్థులకు 80శాతం రిజర్వేషన్ కల్పించాలని కోరారు. నల్గొండ, మహబూబ్‌నగర్ జిల్లాల పరిధిలో గిరిజన విద్యార్థులకు ఏకలవ్య పాఠశాలను ప్రారంభించాలని కోరారు. వారికి స్థానికంగా ఉద్యోగాలిచ్చే జీవో మూడును ప్రారంభించాలని కోరారు. తండాల అభివృద్ధి కోసం ప్రత్యేక బోర్డు ఏర్పాటు చేసి నిధులను విడుదలచేయాలనీ, కేంద్ర బడ్జెట్‌లో సబ్ ప్లాన్ నిధులు కేటాయించి గిరిజనులకే ఖర్చయ్యే విధంగా చూడాలని కోరారు.

రాను నాయక్ మ్యూజియం హైదరాబాద్ సెంటర్లో ఏర్పాటు చేసి ఆయన విగ్రహం పెట్టాలని విజ్ఞప్తి చేశారు. ప్రయివేట్ రంగంలో రిజర్వేషన్లు కల్పించి ఉపాధి అవకాశాలు కల్పించాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో గిరిజన సంఘం రాష్ట్ర నాయకులు ఎం. గోపీనాయక్, ఏ.కృష్ణా నాయక్, ఆంజనేయులు తదితరులు పాల్గొన్నారు.

ఓయూ మైనింగ్ ఇంజినీరింగ్‌కు మహర్దశ

రెండు అరుదైన చైర్స్‌ను సొంతం చేసుకున్న విభాగం

- ప్రతిష్టాత్మకంగా ఆర్థిక పరిపుష్టి
- సింగరేణి సీఎండీ చేయూత, పూర్వ విద్యార్థుల ఆపన్న హస్తం
- మొన్న కోల్ ఇండియా లిమిటెడ్ చైర్, నిన్న సింగరేణి కాలరీస్ చైర్



నవతెలంగాణ-ఓయూ

ఉస్మానియా విశ్వవిద్యాలయం ఇంజినీరింగ్ కళాశాల దినదినాభివద్ధి చెందుతోంది. ఇటీవలే కళాశాల ప్రిన్సిపాల్ ప్రొ.శ్రీరాం వెంకటేష్ బాధ్యతలు చేపట్టిన తరువాత అల్యుమినీ అసోసియేషన్ సహకారంతో ప్రగతిలో ముందుకు పోవడంతో పాటుగా, పలు మైలు రాళ్ల అధిగమించింది. ఆరు నెలల వ్యవధిలో జాతీయ స్థాయిలో రెండు అత్యంత ప్రతిష్టాత్మకమైన సంస్థలు ఓయూ ఇంజినీరింగ్ కళాశాలలో ఒకే విభాగానికి రెండు చైర్స్ ప్రదానం చేయడం విశేషం. ఇటు మైనింగ్ పూర్వ విద్యార్థుల కృషి.. నాటి మాజీ వీసీ, నేటి వీసీ, ప్రిన్సిపాల్ కృషితోనే ఇది సాధ్యమైందని ప్రొఫెసర్స్, విద్యార్థులు, ఉద్యోగులు అభిప్రాయం వ్యక్తం చేస్తున్నారు.

రూ.3 కోట్లతో కోల్ ఇండియా లిమిటెడ్ చైర్ ప్రదానం

ఈ ఏడాది మార్చి 27న కోల్ ఇండియా లిమిటెడ్ వారు ఓయూ మైనింగ్ ఇంజినీరింగ్ విభాగానికి ప్రొఫెసర్ చైర్ కింద రూ.మూడు కోట్లు అందజేశారు. ఆ మూడు కోట్లతో వచ్చిన వడ్డీతో విభాగంలో ప్రొఫెసర్స్‌ను నియమిస్తారు. దాంతో బోధన, పరిశోధన జరుగుతుంది. విద్యార్థులకు సలహాలు, సూచనలు ఇస్తారు. గైడ్స్‌గా (వ ర్య వే క్ష కు లు)గా వ్యవహరించనున్నారు. దీని ద్వారా కళాశాల ఉన్నతికి తోడ్పాటు ఇస్తారు. ఈ చైర్ కింద ప్రొఫెసర్లను కమిటీ ద్వారా నియమిస్తారు. ఇక మైనింగ్ విభాగంలో త్వరలోనే పీహెచ్‌డీ ప్రోగ్రాం కూడా అందుబాటులోకి తీసుకు రావడానికి ప్రయత్నాలు చేస్తున్నారు. ఇప్పటికే ఓయూ అధికారులకు దీనిపై లేఖ రాశారు.



తల్లి రుణం తీర్చుకుంటున్న సింగరేణి సీఎండీ

సింగరేణి కాలరీస్ సీఎండీ, ఐఏఎస్ ఎన్.శ్రీధర్ ఓయూ కళాశాలలో ఎలక్ట్రానిక్స్ అండ్ కమ్యూనికేషన్ ఇంజినీరింగ్ విభాగం పూర్వ విద్యార్థి. దాంతో కళాశాల అభివృద్ధిలో భాగంగా కావాలనే సంకల్పంతో ఆ విభాగానికి రెండు కోట్లు ఇవ్వడంతో పాటుగా మైనింగ్ ఇంజినీరింగ్ విభాగానికి చైర్ ప్రొఫెసర్, పీఓపీ ఇవ్వడంలో ప్రత్యేకంగా చొరవ తీసుకున్నారు.

సింగరేణి కాలరీస్ కంపెనీ లిమిటెడ్ (ఎస్‌సీసీఎల్) చైర్, పీఓపీ

సింగరేణి కాలరీస్ కంపెనీ లిమిటెడ్ నుంచి గత బుధవారం సీఎండీ శ్రీధర్ ఆధ్వర్యంలో సింగరేణి చైర్ కింద రూ.మూడు కోట్లు అందించారు. ఓయూ ఇంజి నీరింగ్ కళాశాల ప్రిన్సిపాల్, మైనింగ్ విభాగం హెడ్ ప్రొ.శ్రీరాం వెంకటేష్ సమక్షంలో రూ.మూడు కోట్లతో పాటు 'ప్రొపెసర్ ఆఫ్ ప్రాక్టీసు(పీఓపీ)' స్కీమ్ కింద యూజీసీ నిబంధనలకు అనుగుణంగా ఇద్దరు సింగరేణి కాలరీస్ ఉద్యోగులను ఓయూ మైనింగ్ ఇంజినీరింగ్ విభాగంలో అధ్యాపకులుగా నియమించారు. ఇద్దరు అధ్యాపకులకు మూడేండ్ల పాటు వేతనాలు సింగరేణి కాలరీస్‌యే ఇస్తుంది. పీఓపీ ద్వారా సదరు అధ్యాపకులు వివిధ పరిశ్రమల నుంచి వర్సిటీకి మధ్య ఉన్న గ్యాప్‌ను పూరిస్తూ, పరిశ్రమలకు అవసర మైన విధంగా మైనింగ్ విద్యార్థు లకు బోధన శిక్షణ ఇస్తారు. దీంతో విద్యార్థులకు ఉద్యోగ అవకాశాలు మెరుగు పడతాయి. అలాగే వర్సిటీకి ఆర్థిక భారం తగ్గి ఫ్యాకల్టీ కొరత తీరుతుంది. యూనివర్సిటీకి ఇటు యూజీసీ అటు ఎన్ఐఆర్ఎఫ్ ర్యాంకింగ్ ఉత్తమ గ్రేడ్స్ రావడానికి అవకాశాలు ఉంటాయి. దీంతోపాటు సింగరేణి ఇటీవల ఎలక్ట్రానిక్స్ అండ్ కమ్యూనికేషన్ ఇంజినీరింగ్ (ఈసీఈ) విభాగంలో అదనపు తరగతి గదుల నిర్మాణం కోసం కార్పొరేట్ సోషల్ రెస్పాన్సిబిలిటీ (సీఎస్ఐఆర్) కింద రూ. రెండు కోట్లు మంజూరు చేసింది.

కీలక బాధ్యతల్లో ఓయూ పూర్వ విద్యార్థులు

33ఏండ్ల కిందట ఓయూ ఇంజినీరింగ్ కళాశాలలో మైనింగ్ ఇంజినీరింగ్ విభాగంలో విద్యను అభ్యసించిన పూర్వ విద్యార్థులు దేశంలో అత్యంత ప్రతిష్టాత్మక సంస్థల్లో కీలక బాధ్యతల్లో ఉన్నారు.

సింగరేణి కాలరీస్ లిమిటెడ్, ఎన్‌యండీసీతో పాటుగా పలు మైనింగ్ కంపెనీలలో ఉన్నత స్థాయి బాధ్యతల్లో ఉన్నారు. వీరు చొరవ తీసుకుని ఓయూలో 2018 -2019 విద్యా సంవత్సరంలో ఎంఈ మైనింగ్ కోర్సును తిరిగి ప్రారంభించారు. దీనిని సివిల్ ఇంజినీరింగ్ విభాగానికి ఎటాచ్ చేశారు.

ఇక 2021 - 2022 సంవత్సరంలో యూజీ మైనింగ్ ఇంజినీరింగ్ విభాగాన్ని కొత్తగా ఏర్పాటు చేశారు. ప్రస్తుతానికి యూజీ రెండో సంవత్సరం నడుస్తోంది. మైనింగ్ విభాగాన్ని తిరిగి తీసుకురావడంలో పూర్వ విద్యార్థులు విశేష కృషి చేశారు. ఈ విభాగానికి నెలల వ్యవధిలో అత్యంత ప్రతిష్టాత్మకంగా అయిన రెండు చైర్ ప్రొఫెసర్స్ తీసుకురావడంలోనూ పాటుపడ్డారు.

వర్సిటీ కీర్తి ప్రతిష్టలు పెరిగాయి

మైనింగ్ విభాగానికి ఒకేసారి రెండు చైర్స్‌తో పాటు పీఓపీ ఇచ్చిన సింగరేణి, కోల్ ఇండియా సంస్థలకు, అందుకు కృషి చేసిన అల్యుమినీకి, వీసీ, మాజీ వీసీలకు ధన్యవాదాలు. ఇది సమిష్టి కృషి. వీటితో వర్సిటీ కీర్తి ప్రతిష్టలు పెరిగి పలు ర్యాంకింగులతో మరింతగా ముందుకు పోతుంది.

– ప్రొ.శ్రీరాం వెంకటేష్, ప్రిన్సిపాల్.

రీసెర్చ్ పెరుగుతుంది

అత్యున్నత గుర్తింపు ఉన్న పరిశ్రమలు ఓయూకు వస్తాయి. దీంతో పరిశ్రమల నుంచి ప్రాజెక్ట్ ఇస్తారు. రీసెర్చ్ అభివృద్ధి చెందుతుంది. వర్సిటీ పేరు ప్రఖ్యాతలు మరింతగా పెరుగుతాయి.

– డా.విజయ్ దేవరకొండ, ఇంజినీరింగ్ కళాశాల అల్యుమిని అధ్యక్షుడు

ప్రతాప్.. ఇక పల్లెల్లో ఉండు

- వంటేరు ప్రతాప్‌రెడ్డికి సీఎం కేసీఆర్ ఆదేశం



నవతెలంగాణ -గజ్వేల్

'ప్రతాప్.. ఎన్నికలు సమీపిస్తున్నాయి. ఇక పల్లెల్లో ఉండు.. అందరూ కలిసి పల్లెల్లో తిరగండి.. ప్రభుత్వం అందిస్తున్న పథకాలు పల్లెల్లో, పట్టణాల్లో ప్రతి ఇంటిలో ఏదో ఒకటి అందుతుంది.. అంతేకాకుండా వారికి ఉన్న సమస్యలను ఆరా తీయండి. ఈ నాలుగు నెలలు పల్లెల్లోనే ఉండి బీఆర్ఎస్ పార్టీని మరింత బలోపేతం చేయండి. మళ్లీ మనదే అధికారం..' అని తెలంగాణ ఫారెస్ట్ చైర్మెన్ వంటేరు ప్రతాపరెడ్డితో ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర రావు అన్న మాటలు ఇవి. బుధవారం సాయంత్రం ముఖ్యమంత్రి కార్యాలయంలో సీఎం కేసీఆర్‌ను వంటేరు ప్రతాప్ రెడ్డి కలిశారు. సిద్దిపేట జిల్లా గజ్వేల్ నియోజకవర్గంలో గజ్వేల్, వర్గల్, ములుగు, జగదేపూర్, కొండపాక, మర్కుక్, తూప్రాన్, మనోహరాబాద్, కుక్కునూరు పల్లి మండలాల్లో క్షేత్రస్థాయిలో పర్యటించి పథకాలపై ప్రచారం నిర్వహించాలన్నారు. దశాబ్ది పాలనలో శతాబ్ది ప్రచారం చేయాలని సూచించారు. నియోజకవర్గంలోని అన్ని స్థాయిల ప్రజాప్రతినిధులు, పార్టీ నాయకులు, కార్యకర్తలు ఈ నాలుగు మాసాలు గ్రామాల్లో పట్టణాల్లో ఉండి తీరాలని సూచించారు. ఎన్నికల సమీపిస్తున్నందున గజ్వేల్ నియోజకవర్గంలో ఇప్పటికే ముందు వరుసలో ఉన్నామని, ప్రజలకు అందుబాటులో ఉండాలని చెప్పారు. గజ్వేల్ నియోజకవర్గానికి మరిన్ని నిధులు కావాలని ముఖ్యమంత్రితో చెప్పడంతో వాటి కావాల్సిన ప్రతిపాదనలు వెంటనే సీఎం కేసీఆర్‌కు ప్రతాప్‌రెడ్డి అందించారు. గజ్వేల్‌ను మరింత అభివృద్ధి చేయాలని అక్కడే ఉన్న ఆర్థిక ఆరోగ్య శాఖ మంత్రి తన్నీరు హరీష్ రావుకు సీఎం సూచించారు. పెండింగ్‌లో ఉన్న పనులన్నీ వెంటనే పూర్తి చేయాలన్నారు. గతంలో మనం పరిశీలించిన పనులు సైతం 100 శాతం పూర్తి కావాలన్నారు. ఎన్నికలపై అప్రమత్తంగా ఉండాలని స్థానిక నేతలకు సీఎం కేసీఆర్ సూచించారు.

ఇంటర్ విద్య ఉద్యోగులకు బదిలీలు చేపట్టాలి

- మంత్రులు హరీశ్‌రావు, సబితకు టిప్స్ వినతి



నవతెలంగాణ బ్యూరో - హైదరాబాద్

ఇంటర్మీడియెట్ విద్యలో పనిచేస్తున్న ఉద్యోగులకు సాధారణ బదిలీలు చేపట్టాలని తెలంగాణ ఇంటర్ విద్యా పరిరక్షణ సమితి (టిప్స్) రాష్ట్ర ప్రభుత్వానికి విజ్ఞప్తి చేసింది. ఈ మేరకు ఆర్థిక, వైద్యారోగ్య శాఖ మంత్రి టి హరీశ్‌రావు, విద్యాశాఖ మంత్రి పి సబితా ఇంద్రారెడ్డి, రాష్ట్ర ప్రణాళికా సంఘం వైస్ చైర్మెన్ బోయినపల్లి వినోద్‌కుమార్‌ను గురువారం టిప్స్ కన్వీనర్ మాచర్ల రామకృష్ణగౌడ్, 475 సంఘం అధ్యక్షులు జి రమణారెడ్డి, ప్రధాన కార్యదర్శి కొప్పిశెట్టి సురేష్ నేతృత్వంలో కలిసి వినతిపత్రం సమర్పించారు. కాంట్రాక్టు అధ్యాపకుల క్రమబద్ధీకరణలో అందించిన సహకారం పట్ల వారికి ప్రత్యేకంగా కృతజ్ఞతలు తెలిపారు. ఐదేండ్లుగా ఇంటర్మీడియట్ విద్యలో బదిలీల్లేకపోవడంతో ఉద్యోగులు ఇబ్బందులు పడుతున్నారని విజ్ఞప్తి చేశారు. కాంట్రాక్టు అధ్యాపకుల క్రమబద్ధీకరణలో కొన్ని సమస్యలతో మిగిలిన ఒకేషనల్, పాస్ డివిజన్, డిగ్రీ కళాశాల అడిషనల్ క్వాలిఫికేషన్ కాంట్రాక్టు అధ్యాపకులు, 58 ఏండ్లు నిండిన వారిని కొనసాగించాలని కోరారు. ఆ కాంట్రాక్టు అధ్యాపకుల క్రమబద్ధీకరణకు సహకరించాలని సూచించారు. మంత్రులు, రాష్ట్ర ప్రణాళికా సంఘం ఉపాధ్యక్షులు పై సమస్యలపై సానుకూలంగా స్పందించారని తెలిపారు. ఎవ్వరు కూడా అధైర్య పడొద్దని, అందరికీ న్యాయం జరుగుతుందని పేర్కొన్నారు. త్వరలోనే ఉద్యోగులకు సాధారణ బదిలీలకు, కాంట్రాక్టు అధ్యాపకుల సర్వీస్‌లను క్రమబద్ధీకరించేందుకు కృషి చేస్తామని హామీ ఇచ్చారని తెలిపారు. ఈ కార్యక్రమంలో 475 సంఘం నాయకులు శోభన్ బాబు, మనోహర్, కోట్ల శైలజారెడ్డి, శ్రీనివాస్, మంజునాయక్, బీక్యా నాయక్, ఉదయశ్రీ, గణపతి, శ్రీనివాస్, సంగీత తదితరులు పాల్గొన్నారు.

ఉపాధి హామీ చట్టం పరిరక్షణకు ఉద్యమిద్దాం

- పట్టణ పేదలకు పనులు విస్తరింపజేయాలి : ఉపాధి హామీ చట్ట పరిరక్షణ కమిటీ డిమాండ్

నవతెలంగాణ బ్యూరో-హైదరాబాద్

జాతీయ గ్రామీణ ఉపాధి హామీ చట్టాన్ని ఎత్తేసేందుకు కేంద్ర ప్రభుత్వం కుట్ర చేస్తున్నదని ఉపాధి హామీ పరిరక్షణ కమిటీ నేతలు ఆందోళన వ్యక్తం చేశారు. ఆ చట్ట పరిరక్షణకు పోరాటాలు నిర్వహించాల్సిన పరిస్థితి ఏర్పడిందన్నారు. గురువారం హైదరాబాద్‌లోని ధర్నా చౌక్‌లో దీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా దళిత బహుజన ఫ్రంట్ (డీబీఎఫ్) జాతీయ కార్యదర్శి పి.శంకర్ మాట్లాడుతూ ఎనిమిదేండ్లుగా కేంద్ర బడ్జెట్‌లో నిధులను తగ్గిస్తూ పథకాన్ని నీరుగారుస్తున్నారన్నారు. వారం రోజుల్లో చెల్లించాల్సిన వేతనాలు ఆరు నెలైనా చెల్లించకుండా శ్రమ దోపిడీకి పాల్పడుతున్నారని విమర్శించారు. సమ్మర్ అలవెన్స్ చెల్లించడం లెదన్నారు.ఉపాధిహమి పట్టణాలలో గహ కార్మికులు,చెత్త ఎరె కార్మికులు భవన నిర్మణా కార్మికుల కు పని దొరకక పస్తులు వుంటున్నందున పట్టణ పేదలకు ఉపాది హమి పని కల్పించాలని డిమాండ్ చేశారు. బీకేఎంయూ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఎన్.బాలమల్లేష్ మాట్లాడుతూ ఎన్‌డీఏ నాయకత్వంలోని కేంద్ర ప్రభుత్వం రెండోసారి అధికారంలోకి వచ్చిన తర్వాత గ్రామీణ ఉపాధి హామీ చట్టం పనులను ఎత్తివేయాలని కుట్ర చేస్తున్నదని విమర్శించారు. పట్టణ పేదలకు ఉపాధి పని పెట్టాలనే సోయి కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలకు లేదన్నారు. చేసిన పనికి చట్ట ప్రకారం వేతనాలు ఇవ్వకుండా అరకొర ఇస్తున్నారు. తెలంగాణా వ్యవసాయ కార్మిక సంఘం మహిళా కన్వీనర్ పద్మ మాట్లాడుతు కేరళలోని వామపక్ష ప్రభుత్వం మాదిరిగా పట్టణ పేదలకు ఉపాధి పనులు పెట్టాలని డిమాండ్ చేశారు. వామపక్షాలు, ప్రజాసంఘాలు, మేధావులు నాటి యూపీఏ ప్రభుత్వంపై ఒత్తిడి తెచ్చిన ఫలితంగా ప్రతి కుటుంబానికి వంద రోజులు పనిని గ్యారెంటీ చేస్తూ ప్రభుత్వమే పని కల్పించే విధంగా గ్రామీణ ఉపాధి హామీ చట్టంను పార్లమెంటు ఆమోదించిందని తెలిపారు.పీఎంసీ రాష్ట్ర కన్వీనర్ శివలింగం,టీవీవీయూ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి యం వెంకటయ్య, డీబీఎస్‌యూ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి జి.నర్సింహ్మా, బీకేఎంయూ నాయకులు కాంతయ్య, డీబీఎఫ్ రాష్ట్ర కార్యదర్శి పులి కల్పన, సంజీవ్, ఎగొండ, రాజేందర్, తదితరులు పాల్గొన్నారు.

ఎయిర్‌పోర్టులో రూ.1.10 కోట్ల బంగారం పట్టివేత

నవతెలంగాణ-ప్రత్యేక ప్రతినిధి : శంషాబాద్ అంతర్జాతీయ ఎయిర్‌పోర్టులో ఒక మహిళ వద్ద నుంచి రూ.1.10 కోట్ల విలువైన బంగారాన్ని కస్టమ్స్ అధికారులు గురువారం స్వాధీనం చేసుకున్నారు. కస్టమ్స్ వర్గాలు తెలిపిన వివరాల ప్రకారం.. దుబాయ్ నుంచి వచ్చిన విమానంలో దిగిన ఒక మహిళ అనుమానాస్పద పరిస్థితిలో కనిపించగా.. కస్టమ్స్ అధికారులు ఆమెను సోదాలు చేశారు. ఈ సోదాల్లో ఆమె వద్ద ఉన్న బ్యాగు నుంచి బంగారం ముద్ద బయటపడింది. దానికి కొలవగా.. 1560 గ్రాములుగా అది తేలింది. దాని విలువ రూ.1.10 కోట్లుగా అధికారులు తేల్చారు. కేరళకు చెందిన ఆ మహిళ దుబాయి నుంచి తాను అక్రమంగా తీసుకొచ్చిన బంగారాన్ని ఎవరికి చేరవేయదల్చుకున్నదనే విషయమై ఆమెను ప్రశ్నిస్తున్నట్టు కస్టమ్స్ అధికారులు తెలిపారు.

ట్రెసా హర్షం

నవతెలంగాణ-హైదరాబాద్‌బ్యూరో

వీఆర్ఏల క్రమబద్దీకరణకు రాష్ట్ర మంత్రివర్గం ఆమోదం తెలపడం పట్ల తెలంగాణ రెవెన్యూ ఎంప్లాయిస్ సర్వీసెస్ అసోసియేషన్ (ట్రెసా) హర్షం వ్యక్తం చేసింది. ఈ మేరకు ఆ సంఘం రాష్ట్ర అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు వంగ రవీందర్‌రెడ్డి, కె.గౌతమ్ కుమార్ గురువారంనాడొక పత్రికా ప్రకటన విడుదల చేశారు. సీఎం కేసీఆర్ ఇచ్చిన హామీని అమలు చేస్తున్నందుకు ప్రభుత్వానికి కతజ్ఞతలు తెలిపారు. రెవెన్యూ శాఖలో వీఆర్వో వ్యవస్థ రద్దు అయినందున పని బారాన్ని దష్టిలో ఉంచుకొని గ్రామ స్థాయిలో పరిపాలన సజావుగా సాగేందుకు వీఆర్ఏలకు పే స్కేల్ వర్తింపజేసి రెవెన్యూ శాఖలో కొనసాగించాలని వారు కోరారు. వారసత్వ ఉద్యోగాలు కల్పించాలని, అర్హులైన వారికి పదోన్నతులు కల్పించాలని కోరారు. ఈ విషయంపై ప్రభుత్వానికి ట్రెసా అనేక మార్లు విజ్ఞప్తి చేసిందని పేర్కొన్నారు. గతంలో ట్రెసా ప్రతినిధులు ముఖ్యమంత్రితో చర్చించినప్పుడు వీఆర్ఏలను రెవెన్యూ శాఖలోనే కొనసాగిస్తామనీ, కేవలం 3వేల మందిని మాత్రమే ఇరిగేషన్ శాఖకు ఆప్షన్స్ ద్వారా పంపిస్తామని చెప్పారని గుర్తుచేశారు.

ఎల్‌ఓసీలు ఇవ్వండి

- విద్యుత్‌శాఖ మంత్రితో గుత్తే దారులు భేటీ

నవతెలంగాణ-హైదరాబాద్‌బ్యూరో

ఎల్‌ఓసీ బిల్లుల మంజూరుతో పాటు జీఎస్టీ సమస్యల్ని పరిష్కరించాలని విద్యుత్ శాఖ గుత్తేదారులు మంత్రి జీ జగదీశ్‌రెడ్డికి విజ్ఞప్తి చేశారు. రాష్ట్ర విద్యుత్ గుత్తేదారుల సంఘం ప్రతినిధులు గురువారం మంత్రితో భేటీ అయ్యారు. ఎల్‌ఓసీలను తక్షణం విడుదల చేయాలని ఈ సందర్భంగా మంత్రి అధికారులను ఆదేశించారు. దీనితో సాయంత్రానికి ఎల్‌ఓసీలు విడుదల చేస్తూ ఉత్తర్వులు జారీ అయ్యాయి. మంత్రిని కలిసిన వారిలో సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి యస్. కే. మాజిద్, పర్వతాలు, యాదయ్య, శ్రీనివాస్, శ్రీకాంత్, స్వామి, ఇషాక్ తదితరులు ఉన్నారు.

మంత్రి పర్యటనలో అదృశ్యమైన హోంగార్డు మృతి

- అడవిలో ఆత్మహత్య

నవ తెలంగాణ - అచ్చంపేట రూరల్

మే 16న మంత్రి సత్యవతి రాథోడ్ పర్యటన బందోబస్తుకు వచ్చిన ఈగలపంట పోలీస్ స్టేషన్‌లో విధులు నిర్వహిస్తున్న హోంగార్డు వెంకటేష్ ఆ తర్వాత కనిపించకుండా పోయాడు. అడవిలో శవమై కనిపించాడు. అమ్రాబాద్ ఎస్ఐ వీరబాబు తెలిపిన వివరాల ప్రకారం.. మంత్రి పర్యటన విధుల్లో ఉన్న హోంగార్డు ఆ తర్వాత అదృశ్యమయ్యాడు. రెండ్రోజులు గాలింపు చేపట్టారు. అయితే, హోంగార్డు వెంకటేష్ మృతదేహాన్ని నాగర్‌కర్నూల్ జిల్లా అమ్రాబాద్ మండలం మన్ననూరులోని ఊసర్లబండ కుంటవద్ద గురువారం పోలీసులు గుర్తించారు. మృతదేహం కుళ్లిన స్థితిలో చెట్టుకు వేలాడుతూ ఉండటంతో ఆత్మహత్యగా భావిస్తున్నారు. ఆత్మహత్యకు దారి తీసిన కారణాలు విచారణ అనంతరం వెల్లడిస్తామని ఎస్ఐ తెలిపారు.

టీఎస్పీఎస్సీ పేపర్ లీక్ కేసులో నిందితుడు రాజశేఖర్‌రెడ్డికి బెయిల్ నిరాకరణ

నవతెలంగాణ-ప్రత్యేక ప్రతినిధి : సంచలనం రేపిన టీఎస్పీఎస్సీ పేపర్ లీక్ కేసులో అరెస్టయిన నిందితుడు రాజశేఖర్ రెడ్డికి బెయిల్‌ను నాంపల్లి కోర్టు గురువారం నిరాకరించింది. టీఎస్పీఎస్సీ పేపర్ లీక్ కేసులో రాజశేఖర్‌రెడ్డిని దాదాపు 20 రోజుల క్రితం సిట్ అధికారులు అరెస్టు చేసి రిమాండ్‌కు తరలించిన విషయం తెలిసిందే. టీఎస్పీఎస్సీలో కంప్యూటర్ల పర్యవేక్షణాధికారిగా ఔట్‌సోర్సింగ్ ద్వారా ఉద్యోగం చేస్తున్న రాజశేఖర్‌రెడ్డి చైర్మెన్ పీఏ అయిన ప్రవీణ్‌తో కుమ్మక్కై, పేపర్ లీక్‌కు పాల్పడినట్టు సిట్ అధికారులు అతనిపై అభియోగాలు మోపారు.

ఆదర్శ వివాహాలను ప్రోత్సహించాలి

జుక్కల్ ఎమ్మెల్యే హన్మంత్ షిండే

- పౌరోహిత్యం లేని పూలదండల పెండ్లిండ్లను ఆదరించాలి: కేవీపీఎస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి టి.స్కైలాబ్ బాబు



నవతెలంగాణ-కంగ్టి

'వరకట్నం ఒక సాంఘిక దురాచారమని, కుల మతాంతర ఆదర్శ వివాహాలను అందరూ ప్రోత్సహించాలని జుక్కల్ శాసనసభ్యులు హనుమంతు షిండే పిలుపునిచ్చారు. పౌరోహిత్యం లేకుండా వరకట్నాన్ని నిషేధిస్తూ మార్క్స్, పూలే, అంబేద్కర్ దంపతుల స్ఫూర్తితో పూలదండల పెళ్లిండ్లను పౌర సమాజం ఆదరించాలని కేవీపీఎస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి టి. స్కైలాబ్ బాబు అన్నారు. గురువారం సంగారెడ్డి జిల్లా కంగ్టి మండలం భీంరా గ్రామంలో షిండే పూజ, కిందిదొడ్డి సతీష్‌ల ఆదర్శ వివాహాన్ని స్కైలాబ్ బాబు ప్రమాణ పత్రాలు చదివించి పూలదండలు మార్చుకోవడం ద్వారా వివాహాన్ని జరిపించారు. మనువాద బ్రాహ్మణులు జరిపించే పెండ్లిలో చదివే వేదమంత్రాలు.. ఒక్క బ్రాహ్మణునికి తప్ప ఎవరికీ అర్థం కాదన్నారు.

పౌరోహిత్యం ద్వారా జరిగే పెండ్లి మూఢత్వం, మనువాదంతో కూడుకున్నవని తెలిపారు. కట్నం లేకుండా, పురోహితుడు, వేదమంత్రాలు లేకుండా నేటి యువతరం మార్క్స్, పూలే, అంబేద్కర్ తరహాలో చాలా సర్వసాధారణంగా పూలదండలతో పెళ్లిండ్లు చేసుకోవాలని పిలుపునిచ్చారు. నిండు నూరేండ్లు జీవితాన్ని ఒక లక్ష్యం కోసం కొనసాగించాలన్నారు.

నేటితరం ప్రేమ పెళ్లిండ్లు పూర్తిస్థాయిలో ప్రోత్సహించాలన్నారు. మనవాద సమాజం విద్వేషాలను రెచ్చగొట్టి కులదురహంకార హత్యలకు పాల్పడితే, అభ్యుదయ వాదులు ఆదర్శ వివాహాల్ని ప్రోత్సహిస్తూ ప్రేమానురాగాలు పంచి మనుషుల మధ్య ఐక్యతను సాధించాలని పిలుపునిచ్చారు. ఆదర్శ వివాహంలో సీపీఐ(ఎం) సంగారెడ్డి జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు అతిమేల మాణిక్, ఎస్ఎఫ్ఐ రాష్ట్ర ఉపాధ్యక్షులు తాటికొండ రవి, సీపీఐ(ఎం) నారాయణఖేడ్ ఏరియా కమిటీ కార్యదర్శి చిరంజీవి, కేవీపీఎస్ జిల్లా ఉపాధ్యక్షులు కొటారి నర్సింలు, ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి ఎన్ రమేష్, జిల్లా అధ్యక్షులు మహేష్, సామాజిక ఉద్యమకారులు గాజుల పాడ్ సంతోష్, కేవీపీఎస్ కంగ్టి మండల అధ్యక్షులు రాహుల్, కేవీపీఎస్ నాయకులు శంకర్, రాములు తదితరులు పాల్గొన్నారు.

వడ్లు కొనరా..?

రోజులు గడుస్తున్నా.. కేంద్రాల్లోనే ధాన్యం.. రైతుల రాస్తారోకో



రైతులతో మాట్లాడుతున్న ఉప తహసిల్దార్ మధుకర్ రెడ్డి రాస్తారోకో చేస్తున్న రైతులు

నవతెలంగాణ - హాజీపూర్ /జోగిపేట

కొనుగోలు కేంద్రాలకు ధాన్యాన్ని తరలించి 10రోజులు పైగా అవుతున్నా.. కొనుగోలు చేస్తలేరని సంగారెడ్డి, మంచిర్యాల జిల్లాల్లో గురువారం రైతులు నిరసన వ్యక్తం చేశారు. దళితులమైనందుకే తమ వడ్లు కొనుగోలు చేస్తలేరని మంచిర్యాల జిల్లా హాజీపూర్ మండలంలోని గుడిపేట్ వరి ధాన్యం కొనుగోలు కేంద్రంలో గురువారం దళిత రైతులు నిరసనకు దిగారు. ఈ సందర్భంగా రైతులు మాట్లాడుతూ.. 20 రోజుల కిందట ధాన్యాన్ని కొనుగోలు కేంద్రానికి తరలించామన్నారు. నిబంధనల ప్రకారం ఆరబెట్టి కుప్పలు చేశామని, అయినా పక్కనున్న పెద్ద కులాల రైతుల వడ్లు కాంటా వేస్తున్నారు కాని చిన్న కుప్పలు అని తమ వడ్లు కొనుగోలు చేయడం లేదని వాపోయారు. ఇదేమని అడిగితే మీరు ఏమైనా చేసుకోండి మీ కుప్పలు కాంటా వేయమని చెబుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. గుడిపేట్ గ్రామ దళిత రైతులకు కేవలం ఎకరం లోపు భూములు మాత్రమే ఉన్నాయని, అందుకే చిన్న కుప్పలున్నాయని తెలిపారు. కొనుగోలు చేయాలని ప్రాధేయపడినా పట్టించుకోవడం లేదని దళిత రైతు బెడ్డెల శ్రీనివాస్ తెలిపారు. వడ్లు కొనుగోలు జరగక మానసికంగా కృంగి పోతున్నామని,ఎన్నికల్లో ఓట్లు వేస్తున్నాం, ఏండ్ల తరబడి ఇక్కడే జీవిస్తున్నాం అయినా వివక్ష ఆపడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. అధికారులు స్పందించి వడ్లు కొనుగోలు చేసేలా చర్య తీసుకోవాలి.

కొనుగోలు కేంద్రానికి ధాన్యం తీసుకొచ్చి వారం రోజులవుతున్నా అధికారులు పట్టించుకోవడం లేదని, ధాన్యం కొనుగోలు చేయడం లేదని ఆగ్రహం వ్యక్తం చేస్తూ సంగారెడ్డి జిల్లా జోగిపేట మార్కెట్ యార్డు ఎదుట ప్రధాన రహదారిపై రైతులు రాస్తారోకో చేశారు.

ఈ సందర్భంగా రైతులు మాట్లాడుతూ.. లారీలు రావడంలేదనే సాకుతో అధికారులు తమ ధాన్యాన్ని తూకం వేయడం లేదన్నారు. తేమ శాతం ఉన్న ధాన్యాన్ని కూడా కొనుగోలు చేయడం లేదన్నారు. తక్షణమే అధికారులు తమ ధాన్యాన్ని తూకం వేసి కొనుగోలు చేయాలని డిమాండ్ చేశారు. సమాచారం అందుకున్న ఎస్ఐ సామ్యానాయక్ తన సిబ్బందితో అక్కడికి చేరుకుని రైతులకు నచ్చజెప్పే ప్రయత్నం చేశారు. ఉప తహసీల్దార్ మధుకర్‌రెడ్డి రైతుల వద్దకు వచ్చి మాట్లాడారు. రైతులు చెప్పిన సమస్యలు విని ఉన్నతాధికారులకు ఫోన్‌లో మాట్లాడి పరిష్కారానికి తక్షణమే చర్యలు తీసుకుంటానని హామీ ఇవ్వడంతో రైతులు నిరసన విరమించారు. రైతులు శంకర్, నగేష్, శ్రీనివాస్, గోపాల్, శేఖర్ తదితరులు పాల్గొన్నారు.

వడదెబ్బకు సీపీఐ(ఎం) సీనియర్ నాయకుడు మృతి



(ఫైల్)

నవతెలంగాణ-కొణిజర్ల

కొద్ది రోజులుగా ఎండలు మండి పోతున్నాయి. వడగాడ్పులూ తీవ్రమ య్యాయి. దీంతో ఉక్కపోత ఎక్కువైంది. ఈ క్రమంలో ఖమ్మం జిల్లా కొణిజర్ల మండల పరిధిలోని సింగరాయపాలెం గ్రామానికి చెందిన సీపీఐ(ఎం) సీనియర్ నాయకుడు కంకణాల పెద్ద ముత్తయ్య(85) వడదెబ్బకు గురై గురువారం ఉదయం మృతిచెందాడు. విషయం తెలుసుకున్న సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి వర్గసభ్యులు భూక్య వీరభద్రం, మండల కార్యదర్శి చెరుకుమల్లి కుటుంబరావు గ్రామానికి వెళ్లి పార్టీ జెండా కప్పి నివాళులర్పించారు. సీపీఐ(ఎంఎల్) న్యూడెమోక్రసీ వైరా సబ్ డివిజన్ కార్యదర్శి షేక్ ఖాసీం సందర్శించి ముత్తయ్య మృతదేహంపై పూలమాల వేసి నివాళులర్పించారు. ప్రజాపంథా నాయకులు కె.అర్జున్‌రావు, బీఆర్ఎస్ మండల ప్రధాన కార్యదర్శి ఏలూరి శ్రీనివాస్‌రావు, అలవాల తిరుమల రావు, కాంగ్రెస్ నాయకులు సీపీఎం నాయకులు దొడ్డపనేని క్రిష్టార్జున్ రావు, రోషన్ బేగ్, అఫ్జల్, తీగల వెంకటి మేడి కొండలరావు, వెంకటి కూడా నివాళులర్పించారు.

వృత్తిదారులకు రుణాలివ్వాలి

- వడ్డెర వృత్తిదారుల సంఘం

నవతెలంగాణ బ్యూరో-హైదరాబాద్

వడ్డెర వృత్తిదారులకు రుణాలివ్వాలని ఆ సంఘం రాష్ట్ర అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు సాయిలు, వల్లపు విఘ్నేశ్ గురువారం ఒక ప్రకటనలో ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. వడ్డెర వృత్తిదారులు సామాజికంగా, ఆర్థికంగా నేటికి వెనకబడి ఉన్నారని తెలిపారు. రాష్ట్రంలో సుమారుగా 4000 సొసైటీలు ఉన్నప్పటికీ పైసా కూడా ఖర్చు చేయడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. వృత్తిదారులు చనిపోతే ఎక్స్‌గ్రేషియా కూడా చెల్లించడం లేదని పేర్కొన్నారు. వెనుకబడిన వడ్డెర కుటుంబాలకు వడ్డెర బంధును ప్రకటించాలని డిమాండ్ చేశారు. వెనుకబడిన ప్రతి కుటుంబానికి రూ.10 లక్షలు ఇవ్వాలని డిమాండ్ కోరారు. వడ్డెర వృత్తిదారుల సంఘం రాష్ట్ర ముఖ్యసలహాదారులు రూపని లోకనాథం మాట్లాడుతూ ఇండ్లు లేని వారికి డబుల్ బెడ్ రూమ్ ఇండ్లు ఇవ్వాలని డిమాండ్ చేశారు రేషన్ కార్డులు, పింఛన్లు ప్రతి నియోజకవర్గంలో ఒక గురుకుల పాఠశాలను ఏర్పాటు చేయాలని కోరారు.

ఈ కార్యక్రమంలో వడ్డెర వృత్తిదారుల సంఘం రాష్ట్ర గౌరవ అధ్యక్షులు కుంచం. వెంకటకృష్ణ, రాష్ట్ర నాయకులు ఒడ్డన్న, కుంచంశంకర్, బొంత కొమురెల్లి, సోమయ్య, యు.ఆశోక్, జంగయ్య తదితరులు పాల్గొన్నారు.

చల్లా నర్సింహారెడ్డిని కలిసిన శ్రీనివాస్ రెడ్డి



నవతెలంగాణ-హయత్‌నగర్

రంగారెడ్డి జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడిగా రెండోసారి ఎన్నికైన చల్లా నర్సింహారెడ్డిని హయత్ నగర్ డివిజన్ అధ్యక్షుడు గుర్రం శ్రీనివాస్ రెడ్డి గురువారం మర్యాద పూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా చల్లాకు బొకే అందజేసి, శాలువాతో ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో ఎల్బీనగర్ యువజన విభాగం అధ్యక్షుడు గుర్రం శ్యామ్ చరణ్ రెడ్డి, రంగారెడ్డి జిల్లా యూత్ కాంగ్రెస్ ఉపాధ్యక్షుడు కృష్ణ నాయక్, హయత్ నగర్ డివిజన్ కాంగ్రెస్ పార్టీ ఎస్టీ సెల్ అధ్యక్షుడు శ్రీనివాస్ నాయక్, ఎస్సీ సెల్ రాష్ట్ర నాయకుడు కళ్యాణ్, నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

సీఎం కేసీఆర్‌ను కలిసిన మంద సంజీవరెడ్డి



నవతెలంగాణ-బోడుప్పల్

తెలంగాణ రాష్ట్ర సచివాలయంలో సీఎం కేసీఆర్‌ను బోడుప్పల్ బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు, ఘట్కేసర్ మాజీ జడ్పీటీసీ మంద సంజీవరెడ్డి గురువారం మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా రాబోయే ఎన్నికలలో బీఆర్ఎస్ పార్టీ బలోపేతం, సంక్షేమ పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లేలా ప్రతి కార్యకర్త కృషి చేయాలని సూచించినట్లు సంజీవరెడ్డి తెలిపారు.

హాస్పిటల్ నిర్మాణ పనులు పరిశీలించిన ఎమ్మెల్యే



నవతెలంగాణ - ఎల్బీనగర్

కొత్తపేట ఫ్రూట్ మార్కెట్ స్థలంలో నూతనంగా నిర్మించే టిమ్స్ హాస్పిటల్ పనులను గురువారం ఎల్బీనగర్ ఎమ్మెల్యే సుధీర్ రెడ్డి పరిశీలించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ పేద ప్రజల ఆరోగ్యమే లక్ష్యంగా సీఎం కేసీఆర్ ఫ్రూట్ మార్కెట్‌లో సూపర్ స్పెషాలిటీ హాస్పిటల్ ఏర్పాటుకు శ్రీకారం చుట్టారని తెలిపారు. నిమ్స్, ఉస్మానియా, గాంధీ హాస్పిటల్స్‌లో ప్రజలకు వైద్య సేవలు అందించడం భారంగా మారిందని..దీనికోసం సీఎం జంట నగరాల్లో నలు దిక్కులా హాట్‌స్పాట్ కేంద్రాలను గుర్తించి.. పలు సూపర్ స్పెషాలిటీ హాస్పిటల్స్‌ను నిర్మిస్తున్నట్లు తెలిపారు. దాదాపు రూ.1200 కోట్ల వ్యయంతో 1000 పడకలతో ఒక సరికొత్త సూపర్ స్పెషలిటీ హాస్పిటల్స్ నిర్మించడం జరుగుతుందని చెప్పారు. హాస్పిటల్ నిర్మాణంతో పాటు స్థానిక అవసరాల దృష్ట్యా ఒక 2400 గజాల్లో ఉద్యానవనం, 3000 గజాల స్థలంలో పోలీస్ స్టేషన్, 2000 గజాల స్థలంలో విద్యుత్ సబ్ స్టేషన్, చెరో 500 గజాల్లో దేవాలయం, మసీదు, 1000 గజాల స్థలంలో నూతన రిజర్వాయర్ నిర్మిస్తున్నట్లు వివరించారు. గడ్డిఅన్నారం పండ్ల మార్కెట్ స్థలంలో రిజర్వాయర్ నిర్మాణం చేపట్టడానికి అనుమతులు వచ్చినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో చైతన్యపూరి డివిజన్ బీఆర్ఎస్ అధ్యక్షులు తోట మహేష్ యాదవ్, భుపేష్, శ్రీకాంత్, అధికారులు భాస్కర్ రెడ్డి, సుభాష్ లు పాల్గొన్నారు.

బైరమాల్ గూడలో మల్‌రెడ్డి రాంరెడ్డి పర్యటన



నవతెలంగాణ -ఎల్బీనగర్

చంపాపేట డివిజన్ పరిధిలోని ప్రగతి నగర్ బైరమాల్ గూడ ఓల్డ్ విలేజ్‌లో ఎల్బీనగర్ కాంగ్రెస్ ఇంచార్జి మల్ రెడ్డి రాం రెడ్డి గురువారం పర్యటించారు. ఈ సందర్భంగా ఆయన కాలనీ వాసులను సమస్యలు అడిగి తెలుసుకున్నారు. ఇందిరమ్మ ఇండ్లు , పలు అభివృద్ధి పనులు కాంగ్రెస్ హయాంలోనే జరిగాయని కాలనీ వాసులు వాపోయారు. కాలనీ సమస్యలను అధికారుల దృష్టికి తీసుకెళ్లి... ఎంపీ నిధుల ద్వారా తక్షణమే పరిష్కరిస్తానని రాంరెడ్డి కాలనీవాసులకు హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో చంపాపేట్ డివిజన్ అధ్యక్షుడు దాచర్లపల్లి శ్రీపాల్‌రెడ్డి, సీనియర్ కాంగ్రెస్ నాయకులు ప్రకాష్ గుప్త, ఉద్యమకారుడు మొగలిపువ్వు నారాయణ, ఉపాధ్యక్షుడు మాతంగి యాదగిరి, ప్రధాన కార్యదర్శి తోకటి కిరణ్, ఓబీసీ సెల్ అధ్యక్షుడు శివ కుమార్, గడ్డం వెంకటేష్, జంగయ్య, రాము యాదవ్, రేండ్ల శివ, రణధీర్ రెడ్డి, శ్రీకాంత్, ప్రగతి యూత్ అసోసియేషన్ కాలనీ ప్రెసిడెంట్ నరేందర్, వెంకటేష్, పరమేష్, మల్లేష్, సంజీవ, సతీష్, రాజు పాల్గొన్నారు.

అరవింద్ శర్మను కలిసిన క్రైస్తవ మత పెద్దలు



నవతెలంగాణ - చైతన్యపురి

ఆర్కేపురం డివిజన్‌లోని క్రైస్తవ మత పెద్దలు మర్యాద పూర్వకంగా మహేశ్వరం నియోజకవర్గ బీఆర్ఎస్ ప్రధాన కార్యదర్శి మురుకుంట్ల అరవింద్ శర్మను గురువారం కలిశారు. ఈ సందర్భంగా అరవింద్ శర్మ మాట్లాడుతూ క్రైస్తవుల అభివృద్ధి కోసం సీఎం కేసీఆర్ నాయకత్వంలోవిద్యాశాఖ మంత్రి సబితా ఇంద్రారెడ్డి ఎంతో కృషి చేస్తున్నారని అన్నారు. మహేశ్వరం నియోజకవర్గంలో క్రైస్తవులకు మూడున్నర ఎకరాల స్థలం ఇచ్చినందుకు గాను త్వరలో ఆర్కేపురం డివిజన్ క్రైస్తవుల తరపున సబితమ్మకు అభినందన సభ ఏర్పాటు చేయనున్నట్లు తెలిపారు. రాబోయే రోజుల్లో క్రైస్తవులందరూ బీఆర్ఎస్ పార్టీకి మద్దతు ఇవ్వాలని కోరారు. మహేశ్వరం నియోజకవర్గంలో అత్యధిక మెజార్టీతో సబితమ్మను గెలిపించుకోవాని అన్నారు. ఈ కార్యక్రమంలో పాస్టర్లు, జాన్, జయరాజ్, కుమార్ మారుతి, శాంసంగ్ సంజీవ్, కుమార్ ఏసయ్య, అమృత్ ఆనంద్, అబ్రహం సాల్మన్, చారయ్య ప్రవీణ్, పాపయ్య ప్రభాకర్, బీఆర్ఎస్ నాయకులు దుబ్బాక శేఖర్, పాషా తదితరులు పాల్గొన్నారు.

బీజేపీ ఓబీసీ సమ్మేళనంలో భాగంగా ర్యాలీ



నవతెలంగాణ - చైతన్యపురి

రాష్ట్ర బీజేపీ ఓబీసీ సమ్మేళనంలో భాగంగా చైతన్యపురి నుండి నాగోల్ వరకు చైతన్యపురి కార్పొరేటర్ రంగా నర్సింహా గుప్తా ఆధ్వర్యంలో గురువారం బైక్ ర్యాలీ నిర్వహించారు. ఈ ర్యాలీని బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు బండి సంజయ్, ఓబీసీ ఆలిండియా అధ్యక్షుడు, రాజ్యసభ ఎంపీ కే. లక్ష్మణ్, బీజేపీ రంగారెడ్డి అధ్యక్షుడు సామ రంగారెడ్డిలు ప్రారంభించారు. తర్వాత సాయినగర్‌లోని శివాజీ విగ్రహానికి పూల మాలల వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్లు ప్రేమమహేశ్వర్ రెడ్డి, పవన్, వెంకటేశ్వర్ రెడ్డి, లచ్చి రెడ్డి, నర్సింహా రెడ్డి, సురేందర్ యాదవ్, బీజేపీ డివిజన్ అధ్యక్షుడు వినోద్ యాదవ్, రుద్రారపు శంకర్, కృష్ణ ప్రకాష్ పాల్గొన్నారు.

విజయ భాస్కర్‌కు

సినారె సాహిత్య పురస్కారం ప్రదానం



నవతెలంగాణ - చైతన్యపురి

కవి, రచయిత, విమర్శకులు, ఉపాధ్యాయులు డాక్టర్ ఎస్.విజయ భాస్కర్‌కు తెలంగాణ భాషా సాంస్కృతిక శాఖ, మహాకవి సినారె కళాపీఠం ఆధ్వర్యంలో హైదరాబాద్ రవీంద్రభారతిలో గురువారం సినారె సాహిత్య పురస్కారాన్ని ప్రదానం చేశారు. ప్రముఖ సాహితీవేత్త, జాతీయ ఉత్తమ సినీ గేయ పురస్కార గ్రహీత డాక్టర్ సుద్దాల అశోక్ తేజ, సంచాలకులు తెలంగాణ భాషా సాంస్కృతిక శాఖ డాక్టర్ మామిడి హరికృష్ణ, గ్రేటర్ హైదరాబాద్ జోన్ టీ.ఎస్ఆర్టీసీ ఎక్జిక్యూటివ్ డైరెక్టర్ ఈ.యాదగిరి ముఖ్య అతిథులుగా విచ్చేసి విజయ భాస్కర్‌కు మెమెంటో, సర్టిఫికెట్, శాలువా, పూలమాలలతో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమానికి ప్రముఖ కవి, వ్యాఖ్యాన ప్రసార ప్రవీణ డాక్టర్ ఓలేటి పార్వతీశం సభాధ్యక్షత వహించారు. ఈ సందర్భంగా డాక్టర్.ఎస్. విజయ భాస్కర్ సాహిత్య, సామాజిక, విద్యా రంగాలలో చేస్తున్న విశిష్ట సేవలను ముఖ్య అతిథులు ప్రశంసించారు. జిల్లా, రాష్ట్ర, జాతీయ స్థాయిల్లో అనేక స్వచ్ఛంద సంస్థలతో ఉత్తమ ఉపాధ్యాయులుగా సన్మానింపబడినట్లు తెలిపారు. తెలుగు ద్వితీయ భాష తెలుగు పాఠ్య పుస్తక రచయితగా, ఉపాధ్యాయ సంఘ నాయకులుగా అనేక విధాలుగా సేవలు అందిస్తున్నారని అన్నారు. డాక్టర్. ఎస్. విజయ భాస్కర్ ప్రభుత్వ ఉన్నత పాఠశాల అఫ్జల్ గంజ్‌లో తెలుగు పండితులుగా విధులు నిర్వహిస్తునే సాహిత్య, సామాజిక సేవా కార్యక్రమాలలో చురుకుగా పాల్గొనడం ప్రశంసించ దగిన విషయం అని కొనియాడారు.

సమయ పాలన పాటించకుంటే ఇంటికే..

- సమీక్షా సమావేశంలో మేయర్ బుచ్చిరెడ్డి



నవతెలంగాణ-బోడుప్పల్

ప్రజలకు నిరంతరం అందుబాటులో ఉంటూ..సమస్యలను పరిష్కరించేందుకు డివిజన్ అధికారులు ఎల్లప్పుడూ సిద్ధంగా ఉండాలని, సమయ పాలన పాటించాలని బోడుప్పల్ మేయర్ సామల బుచ్చిరెడ్డి సూచించారు. కార్పొరేషన్ కార్యాలయంలో కమిషనర్ ఇతర అధికారులతో కలిసి గురువారం సమీక్షా సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వార్డు అధికారులు ఒకే డివిజన్‌లో రోజుల తరబడి విధులు నిర్వహిస్తుండడంతో సమయ పాలన పాటించడం లేదని, ఇలాంటి వారిని ప్రక్షాళన చేస్తామని అన్నారు. పారిశుధ్యం, టౌన్ ప్లానింగ్ విభాగంలో కార్పోరేషన్‌కు చెడ్డ పేరు వస్తే సహించేది లేదని హెచ్చరించారు. ప్రధాన, అంతర్గత రోడ్ల సమస్యలను తక్షణమే మరమ్మత్తులు చేపట్టాలని ఇంజనీరింగ్ విభాగం అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో కమిషనర్ వాణి రెడ్డి, కార్పొరేటర్లు సింగిరెడ్డి పద్మారెడ్డి, రాసాల వెంకటేష్ యాదవ్, మున్సిపల్ అధికారులు పాల్గొన్నారు.



నవతెలంగాణ - హయత్ నగర్

పుచ్చకాయలు వేసవిలో మాత్రమే లభించేవి. ఎండాకాలంలో వచ్చే అనారోగ్య లక్షణాలను తగ్గించే స్వభావం ఈ పుచ్చ కాయ కలిగి ఉంటుంది. అంతేకాదు ఇది మనం ఆరోగ్యంగా ఉండడానికి ఎలా ఉపయోగపడుతుందో ఒక సారి చూద్దాం.. వేసవి తాపం నుంచి కాపాడుకోవడానికి, శరీరాన్ని చల్ల బర్చుకోవడానికి పుచ్చకాయ ఎంతగానో ఉపయోగపడుతుంది. నీరు ఎక్కువగా ఉండే పుచ్చకాయలో పొటాషియం, ఎలోక్ట్రోలైట్ లు కూడా అధికంగా లభిస్తాయి. పుచ్చకాయ తినడం వలన బీపీ కంట్రోల్ లో ఉంటుంది. గుండె పోటును కూడా నివారిస్తుంది. మధుమేహం ఉన్న వారికి మంచి ఔషధంగాపనిచేస్తుంది. కిడ్నీ వ్యాధులున్న వారు తేనేతో కలిపి పుచ్చకాయ ముక్కలు తింటే మంచిదని న్యూట్రీషన్లు సూచిస్తున్నారు.

వేసవిలో డీ హైడ్రెషన్‌కు గురైన వారు ఈ కాయను తిని తగ్గించుకోవచ్చు. పుచ్చకాయ శరీరంలోని వ్యర్థాలను బయటికి పంపిస్తుంది. ఎండ వల్ల వచ్చే టాన్, దద్దుర్లు కూడా తగ్గిస్తుంది. ఈ కాయలో ఉండే లైకో పీన్ అనే పదార్థం పురుషుల్లో వీర్య కణాల ఉత్పత్తి ని పెంచుతుంది.

పుచ్చ గింజల్లోనూ బోలెడు పోషకాలు..

పుచ్చకాయ గింజల్లో విటమిన్-బి అధికంగా ఉంటుంది. వీటిని తినడం వల్ల గుండె జబ్బుల నుండి బయట పడొచ్చు. ఈ గింజలను ఆహారంగా తీసుకోవడం వల్ల మూత్ర సంబంధిత ఇన్ఫెక్షన్ తగ్గుముఖం పడుతుంది. ఈ గింజలను నీటిలో వేసి మరిగించి 'టీ' లాగా తాగడం వలన కిడ్నీలో ఏర్పడిన రాళ్లు కూడా కరుగుతాయి. అంతేకాదు జ్ఞాపకశక్తి, ఏకాగ్రత పెంపొందించడానికి, కండరాల కదలికల క్రమబద్ధీకరణకు ఈ గింజలు ఎంతోగానో ఉపయోగపడతాయి.

రెజ్లర్లపై లైంగిక వేధింపులకు పాల్పడిన

ఎంపీని పదవీ నుంచి తొలగించాలి

- సీఐటీయూ ఎల్బీనగర్ సర్కిల్ కన్వీనర్ ఆలేటి ఎల్లయ్య



నవతెలంగాణ-వనస్థలిపురం

రెజ్లర్లపై లైంగిక వేధింపులకు పాల్పడిన బీజేపీ ఎంపీని పదవీనుండి తొలగించాలని సీఐటీయూ ఎల్బీనగర్ సర్కిల్ కన్వీనర్ ఆలేటి ఎల్లయ్య డిమాండ్ చేశారు. వనస్థలిపురంలోని ఎన్‌జీఓస్ కాలనీ రోడ్డుపైన గురువారం నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ఎల్లయ్య మాట్లాడుతూ మహిళా రెజ్లర్లను బెదిరించి, లైగింక వేధింపులకు గురిచేసిన బీజేపీ ఎంపీ బ్రీజ్ బూషన్ శరణ్ సింగ్‌పై చట్టపరంగా కేసు నమోదు చేసి అరెస్టు చేయాలని కోరారు. బీజేపీ పాలనలో మహిళలు, పేదలు, దళిత, గిరిజన వర్గాల ప్రజలపై దాడులు జరుగుతుంటే.. ప్రధాని మోడీ మాత్రం తనకేమి పట్టనట్లు వ్యవహరిస్తున్నారని మండిపడ్డారు. ఒకవైపు లైంగిక వేధింపులకు గురైన రెజ్లర్లు ఢిల్లీలో జంతర్ మంతర్ వద్ద నెలరోజుల నుండి ఆందోళన చేస్తుంటే పట్టించుకోకుండా విశ్వగురువు రాష్ట్రానికో వేషం వేస్తూ తిరుగుతున్నాడని, ప్రజా సమస్యలను పక్కనపెట్టి బూర్జువాలకు పల్లకి మోస్తున్న నరేంద్ర మోడీ విషపురుగుల వ్యవహరిస్తున్నాడని విమర్శించారు. ఇప్పటికైనా ప్రధాని మోడీ స్పందించి మహిళా క్రీడాకారులకు న్యాయం చేయాలని కోరారు. ఈ కార్యక్రమం లో తెలంగాణ గిరిజన సంఘం రంగారెడ్డి జిల్లా కార్యదర్శి రామావత్ పాండు నాయక్, సీఐటీయూ అధ్యక్షులు పి రామస్వామి, అంజయ్య గౌడ్, నర్సింహా, జి సామెల్, రాము, బాలయ్య, వెంకటయ్య,, సురేష్ తదితరులు పాల్గొన్నారు.

జిజ్ఞాస రాష్ట్రస్థాయి పరిశోధనలో

హయత్‌నగర్ విద్యార్థుల ప్రతిభ



నవతెలంగాణ-హయత్‌నగర్

జిజ్ఞాస రాష్ట్రస్థాయి పరిశోధనలో హయత్‌నగర్ విద్యార్థులు ప్రతిభ కనబరిచారు. తెలంగాణలో రైతు ఆత్మహత్యలపై విద్యార్థులు శ్రీవిద్య, కార్తీక్ బాబు, వరుణ్ క్రిష్ణ, రాజశేఖర్, అజయ్‌లు పరిశోధనలు చేశారు. ఈ పరిశోధనకు రాష్ట్ర స్థాయిలో తృతీయ బహుమతి రూ.12000 నగదు బహుమతిని గెలుచుకున్నారు. రాష్ట్ర ఉన్నత విద్యా మండలి అధ్యక్షుడు ప్రొఫెసర్ లింబాద్రి చేతుల మీదగా అందుకున్నారు. ఈ సందర్భంగా కళాశాల ప్రధానాచార్యులు డాక్టర్ కె.జ్యోత్స్న ప్రభ మాట్లాడుతూ ఒక లక్ష్యంతో విద్యార్థులు ముందుకు సాగాలని, ఆదర్శవంతంగా ఉండాలని సూచించారు. బాగా చదివి కళాశాలకు, తల్లీదండ్రులకు పేరు, ప్రతిష్టలు తీసుకురావాలని కోరారు. అంతేకాదు దేశ శ్రేయస్సుకు కృషి చేయాలని పిలుపునిచ్చారు. అనంతరం రాజనీతిశాస్త్ర అధ్యాపకులు డాక్టర్ కంకల ఎలేందర్, పర్యవేక్షకురాలు డా.జాహెదా విద్యార్థుల కృషిని అభినందించారు.

పేద విద్యార్థికి సాయం చేసిన మేయర్



నవతెలంగాణ-బోడుప్పల్

ఫీర్జాదిగూడ మున్సిపల్ కార్పోరేషన్ మేయర్ జక్క వెంకట్ రెడ్డి మరోమారు మానవత్వం చాటుకున్నారు. ఓ పేదింటి వైద్య విద్యార్థి విశాల్ ఉన్నత చదువుల కోసం లక్ష రూపాయల ఆర్థిక సహాయాన్ని గురువారం మేయర్ అందజేశారు. వివరాల్లోకి వెళితే.. ఫీర్జాదిగూడ మున్సిపల్ కార్పోరేషన్ పరిధిలోని వివేకానంద నగర్‌లో నివాసం ఉంటున్న గుమ్మడి వెంకటయ్య కుమారుడు గుమ్మడి విశాల్. ఈఎస్ఐ మెడికల్ కాలేజ్, జోకా కోల్కతా యందు మూడో సంవత్సరం వైద్య విద్యను అభ్యసిస్తున్నాడు. అయితే వాళ్లది నిరుపేద కుటుంబం కావడంతో కళాశాల ఫీజు, ఇతర ఖర్చులు చెల్లించలేని పరిస్థితి ఏర్పడింది. సాయం కోసం మేయర్ వద్దకు వచ్చిన విశాల్‌కు వెంటనే లక్ష రూపాయల ఆర్థిక సాయం అందజేశారు. అంతే కాదు విశాల్ వైద్య విద్య పూర్తయ్యే వరకు అండగా ఉంటానని కుటుంబ సభ్యులకు మేయర్ భరోసా ఇచ్చారు. అనంతరం మేయర్‌కు విశాల్ కుటుంబ సభ్యులు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్ మద్ది యుగేందర్ రెడ్డి, కో ఆప్షన్ సభ్యులు ఇర్ఫాన్, నాయకులు మాడుగుల చంద్రారెడ్డి, ఈశ్వర్ రెడ్డి, చెరుకు పెంటయ్య, రఘువర్ధన్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

సాల్వ్ ఫర్ టుమారో ఇన్నోవేషన్ పోటీకోసం దరఖాస్తులను ఆహ్వానించిన శాంసంగ్

నవతెలంగాణ- హైదరాబాద్

శాంసంగ్ ఇండియా జవహర్ లాల్ నెహ్రూ టెక్నికల్ యూనివర్శిటీ, హైదరాబాద్ లో విద్య, ఆవిష్కరణల రోడ్ ప్రదర్శనల క్రమం నిర్వహించింది. సాల్వ్ ఫర్ టుమారో జాతీయ విద్యా, ఆవిష్కరణ రెండవ సీజన్ కోసం ఎలక్ట్రానిక్స్ అండ్ ఇన్ఫర్మేషన్ టెక్నాలజీ శాఖ వారి స్టార్టప్ హబ్ అండ్ ఫౌండేషన్ ఫర్ ఇన్నోవేషన్ అండ్ టెక్నాలజీ ట్రాన్స్ ఫర్ (ఎఫ్ఎస్ఐటీటీ), ఐఐటీ ఢిల్లీతో శాంసంగ్ ఇటీవల తమ భాగస్వామ్యాన్ని ప్రకటించింది. సాల్వ్ ఫర్ టుమారో రెండవ సీజన్ విద్య అండ్ నేర్చుకోవడం, పర్యావరణం అండ్ సుస్థిరత, ఆరోగ్యం అండ్ సంక్షేమం, విభిన్నత అండ్ చేరిక ఇతివృత్తాలు ద్వారా 16-22 సంవత్సరాలకు చెందిన భారతదేశపు యువత నుండి దరఖాస్తులను ఆహ్వానిస్తోంది. ఈసందర్భంగా శాంసంగ్ ఆగ్నేయాసియా కార్పొరేట్ వైస్ ప్రెసిడెంట్ హ్వ్యాన్ కిమ్ మాట్లాడుతూ... శాంసంగ్ యువత శక్తిని ఉపయోగించడానికి తాము ప్రాధాన్యత ఇస్తామన్నారు. ఇది మమ్మల్ని, తమ అంతర్జాతీయ సీఎస్ ఆర్ కల టుగెదర్ ఫర్ టుమారో ఎనేబ్లింగ్ పీపుల్ ని ప్రోత్సహిస్తోందన్నారు. వాస్తవిక జీవితంలో సమస్యలకు యువత తమ అభిప్రాయాన్ని ఇవ్వడం వలన తమ చుట్టూ ఉన్న సమాజాలపై ప్రభావం చూపించి, ప్రపంచంలో తాము చేయగలిగే వాస్తవమైన మార్పును చూడటానికి.

కాంగ్రెస్ పార్టీకి క్రైస్తవుల మద్దతు



నవతెలంగాణ - ఎల్బీనగర్

హయత్‌నగర్ మండలం క్రిస్టియన్ అసోసియేషన్ ప్రెసిడెంట్ రంగా రావు ఆధ్వర్యంలో హయత్ నగర్ బాప్టిస్ట్ చర్చిలో గురువారం పాస్టర్ల సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ఎల్బీనగర్ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి మల్ రెడ్డి రాం రెడ్డి ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా బాప్టిస్ట్ చర్చి మండల అధ్యక్షుడు రంగారావు మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వ హయాంలో క్రైస్తవులకు న్యాయం, గుర్తింపు లభించిందని అన్నారు. వచ్చే సార్వత్రిక ఎన్నికలలో క్రైస్తవుల మద్దతు కాంగ్రెస్ పార్టీకి ఇస్తామని తెలిపారు. అనంతరం మల్ రెడ్డి రాం రెడ్డి మాట్లాడుతూ అన్ని మతాలను గౌరవించే విధానం కాంగ్రెస్ పార్టీలోనే ఉందన్నారు. ఎంపీ రేవంత్ రెడ్డి ఆధ్వర్యంలో క్రైస్తవుల సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని హామీ ఇచ్చారు. ఈ సమావేశంలో బాప్టిస్ట్ చర్చిల పాస్టర్లు జాన్, విజయ్ చందర్, బాప్టిస్ట్ చర్చి మెంబర్ ఎబినైజర్, హయత్ నగర్ డివిజన్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు గుర్రం శ్రీనివాస్ రెడ్డి, నాయకులు బింగిదాస్, జైపాల్ రెడ్డి, అరుణ్, భాను కార్యకర్తలు పాల్గొన్నారు.

నాగోల్‌లో ఓబీసీ సమ్మేళనం



నవతెలంగాణ -వనస్థలిపురం

నాగోల్‌లోని శుభం కన్వెన్షన్‌లో గురువారం తెలంగాణ ఓబీసీ సమ్మేళనం నిర్వహించారు. ఈ సమావేశానికి ముఖ్య అతిథులుగా విచ్చేస్తున్న జాతీయ ఓబీసీ మోర్చా అధ్యక్షుడు, రాజ్యసభ సభ్యులు డాక్టర్ లక్ష్మణ్, బీజేపీ తెలంగాణ రాష్ట్ర అధ్యక్షుడు, పార్లమెంట్ సభ్యుడు బండి సంజయ్ కుమార్, మాజీ పార్లమెంట్ సభ్యుడు బుర్ర నర్సయ్య గౌడ్‌లు హాజరవుతున్నారు. ఈ సందర్భంగా చైతన్యపురిలోని శివాజీ విగ్రహం వద్ద రంగారెడ్డి అర్బన్ జిల్లా అధ్యక్షుడు సామ రంగారెడ్డి, బీఎన్‌రెడ్డి నగర్ డివిజన్ జీహెచ్ఎంసీ కార్పొరేటర్ మొద్దు లచ్చి రెడ్డిలు వారికి స్వాగతం పలికారు. అనంతరం ర్యాలీగా ఓబీసీ మోర్చా సమ్మేళనానికి బయలుదేరారు.

డ్వాక్రా సంఘం మహిళలకు ఆర్థిక సాయం



నవతెలంగాణ-అబ్దుల్లాపూర్ మెట్

లస్కర్ గూడ గ్రామ డ్వాక్రా సంఘం మహిళలకు మౌలిక సదుపాయాల కల్పనలో భాగంగా ఎంపీటీసీ సీక సాయికుమార్ గౌడ్, సర్పంచ్ ఏసూరి పారిజాత శేఖర్‌లు గురువారం ఫర్నీచర్ కొనుగోలు కోసం 40 వేల రూపాయల ఆర్థిక సహాయం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సమాజంలో డ్వాక్రా సంఘం మహిళల సేవలు అభినందనీయమన్నారు. మహిళలు మరింత సాధికారత సాధించడం కోసం వారికి చేయూతను అందించాల్సిన అవసరం ఉందన్నారు. గ్రూపు సంఘాలు మహిళ ఆర్థిక బలోపేతం కోసం ఎంతో దోహదం చేస్తాయని గుర్తుచేశారు. డ్వాక్రా సంఘం అభివృద్ధిని ఆకాంక్షిస్తూ ఫర్నిచర్‌ను ఇప్పిస్తున్నట్లు తెలిపారు.ఈ కార్యక్రమంలో పీసీ నాగలక్ష్మి, వీబీకే. వినోద, బాలమణి, సంఘం అధ్యక్షురాలు సిద్దంగోని అనూష, మొలుగు పుష్పమ్మ, బ్యాంకు మిత్ర పాలకూర్ల వాణి, మహిళలు, గ్రామస్తులు పాల్గొన్నారు.

20న యువ సమ్మేళన సభ



నవతెలంగాణ-అబ్దుల్లాపూర్ మెట్

ఈ నెల 20న ఇబ్రహీంపట్నంలో నిర్వహించనున్న యువ సమ్మేళన సభను విజయవంతం చేయాలని ఎంపీటీసీ సీక సాయికుమార్ గౌడ్ పిలుపునిచ్చారు. యువజన విభాగం నాయకులతో కలిసి గురువారం అబ్దుల్లాపూర్ మెట్‌లో సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ యువ సమ్మేళన సభను విజయవంతం చేయడానికి యువత నడుం బిగించాలని కోరారు. ఇప్పటికే మండలంలోని అన్ని గ్రామాలలో బీఆర్ఎస్ గ్రామ యువత అధ్యక్షుల సమావేశం ఏర్పాటు చేసినట్లు తెలిపారు. బీఆర్ఎస్ ప్రభుత్వం ప్రవేశపెట్టిన సంక్షేమ, అభివృద్ధి పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలని సూచించారు. ప్రజా సంక్షేమం కోసం కష్టపడుతున్న రాష్ట్ర యువ నాయకులు మంచిరెడ్డి ప్రశాంత్ కుమార్ రెడ్డి అడుగులో అడుగై యువత ముందుకు సాగాలన్నారు. బీఆర్ఎస్ పార్టీ బలోపేతం కోసం యువత కృషి చేయాల్సిన అవసరం ఉందన్నారు.ఈ కార్యక్రమంలో మండల యువత అధ్యక్షుడు మొగుళ్ల వినయ్ కుమార్ రెడ్డి, యువ నాయకులు వెంకటేష్ యాదవ్, జీవన్ రెడ్డి, మల్లేష్ యాదవ్, రాఘవేందర్, ప్రసాద్, రాజేష్, నాగరాజు, కార్తీక్, ఆసిఫ్, అభి, రాజ్ కుమార్, వినయ్, వివిధ గ్రామాల అధ్యక్షులు, నాయకులు తదితరులు పాల్గొన్నారు.

సీసీ రోడ్డు పనులు ప్రారంభించిన కార్పొరేటర్

నవతెలంగాణ-మల్కాజిగిరి



ఈస్ట్ ఆనంద్ భాగ్ డివిజన్ పరిధిలోని వసంత పూరి కాలనీలో రూ.17 లక్షల అంచనా వ్యయంతో చేపట్టనున్న సీసీ రోడ్డు పనులను గురువారం కార్పొరేటర్ వై ప్రేమ్ కుమార్ ప్రారంభించారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ మాట్లాడుతూ ఎమ్మెల్యే మైనంపల్లి హన్మంత రావు సహకారంతో డివిజన్‌లో పెండింగ్‌లో ఉన్న పనులను పూర్తి చేసేలా చర్యలు తీసుకుంటామని తెలిపారు.కార్యక్రమంలో ఏఈ శ్రీకాంత్, వర్క్ ఇన్‌స్పెక్టర్ రజినీకాంత్, నాయకులు బాబు, సత్యనారాయణ, సంపత్ రావు, కాలనీ వాసులు వై సుధాకర్ రెడ్డి, రాజిరెడ్డి, రఘునందన్, వార్డి రాజు, అమర్నాద్, రాజేశ్వరీ,షీలా, రమణి,సంతోషి లక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

మారుతీరావును అభినందించిన ఎమ్మెల్యే

నవతెలంగాణ-నాచారం



భారత రాష్ట్ర ట్రేడ్ యూనియన్ రాష్ట్ర కార్యదర్శి బూరుగు మారుతి రావుకు మే డే సందర్భంగా రాష్ట్ర ప్రభుత్వం శ్రమశక్తి అవార్డు అందించడం పట్ల ఆయనను ఉప్పల్ ఎమ్మెల్యే బేతి సుభాష్ రెడ్డి అభినందనలు తెలిపి శాలువతో సత్కరించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే కార్మికుల సంక్షేమం కోసం తెలంగాణ ప్రభుత్వం ఎంతో కృషి చేస్తున్నదని అన్నారు. పరిశ్రమల అభివృద్ధికి ప్రత్యేక చొరవ చూపుతూ దేశంలోనే పెట్టుబడులను తీసుకురావడంలో తెలంగాణ అగ్రగామిగా నిలుస్తుంది అన్నారు. పారిశ్రామిక ప్రగతి, కార్మికుల సంక్షేమం కోసం ముఖ్యమంత్రి కేసీఆర్, మంత్రి కేటీఆర్ కృషి ఫలితంగా పారిశ్రామిక ప్రగతిలో తెలంగాణ అగ్రగామిగా నిలుస్తుందన్నారు. కార్మిక నాయకులకు గుర్తింపుగా శ్రమశక్తి అవార్డు అందించి సత్కరించుకోవడం అభినందనీయమన్నారు. బీఆర్ఎస్ సీనియర్ నాయకుడు కుంటి కృష్ణ కార్మిక నాయకులు భూపతి అశోక్, జి కె రమేష్, వెంకటేష్ పాల్గొన్నారు.

అన్ని వసతులతో ఈఎస్ఐ గ్రేవ్ యార్డ్‌ను అభివృద్ధి చేస్తాం

- మంత్రి తలసాని శ్రీనివాస్ యాదవ్

నవతెలంగాణ-బేగంపేట్



ఆహ్లాదకరమైన వాతావరణాన్ని కల్పించే విధంగా అన్ని సౌకర్యాలు, వసతులతో ఈఎస్ఐ గ్రేవ్ యార్డ్‌ను అభివృద్ధి చేయనున్నట్టు రాష్ట్ర మంత్రి తలసాని శ్రీనివాస్ యాదవ్ తెలిపారు. గురువారం సచివాలయంలోని తన చాంబర్‌లో సనత్ నగర్ నియోజకవర్గ పరిధిలోని జీహెచ్ఎంసీ, ఇంజనీరింగ్, శానిటేషన్, విద్యుత్, హార్టికల్చర్ తదితర శాఖల అధికారులతో సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా అమీర్ పేట డివిజన్ లో గల ఈఎస్ఐ గ్రేవ్ యార్డ్ అభివృద్ధి కోసం రూపొందించిన నమూనాలను ఖైరతాబాద్ జోన్ జోనల్ కమిషనర్ రవి కిరణ్ మంత్రికి ఫోటో ప్రదర్శన ద్వారా వివరించారు. సుమారు ఏడున్నర ఎకరాల విస్తీర్ణంలో ఉన్న గ్రేవ్ యార్డ్ ను రూ. 4.5 కోట్ల వ్యయంతో అభివృద్ధి చేసి ఏడాది లోగా అందుబాటులోకి తీసుకురావడం జరుగుతుందని మంత్రి తెలిపారు. అన్ని సౌకర్యాలు, వసతులతో రాష్ట్రంలోనే నెంబర్ 1 మోడల్ గ్రేవ్ యార్డ్ (వైకుంఠ ధామం)గా నిర్మించడం జరుగుతుందని పేర్కొన్నారు. నియోజకవర్గ పరిధిలో కోట్లాది రూపాయల విలువైనఅభివృద్ధి పనులు జరుగుతున్నాయని, అధికారులు వారంలో 2 రోజుల పాటు క్షేత్రస్థాయిలో పర్యటించి పనులు మరింత వేగవంతంగా జరిగేలా పర్యవేక్షించాలని ఆదేశించారు. కొన్ని పనులు ఇంకా ప్రారంభించలేదని, త్వరితగతిన ప్రారంభించే విధంగా చర్యలు తీసుకోవాలన్నారు. శంకుస్థాపన జరిగిన వారం రోజుల లోపే పనులు ప్రారంభించే విధంగా పర్యవేక్షించాలని ఆదేశించారు. పేద, మధ్య తరగతి ప్రజలు అధికంగా ఉండే ప్రాంతాలలో రోడ్లు, డ్రయినేజీ, వాటర్ వంటి సమస్యలను గుర్తించి వెంటనే పరిష్కరించేందుకు చర్యలు చేపట్టాలన్నారు. వివిధ శాఖలకు చెందిన అధికారులు సమన్వయంతో వ్యవహరించి పనుల మంజూరు, అనుమతుల ప్రక్రియలో జాప్యం జరగకుండా చూడాలని ఆదేశించారు. సనత్ నగర్‌లోని నెహ్రూ నగర్ పార్క్ ను ఎంతో అద్భుతంగా నిర్మించారని, స్థానిక ప్రజలు కూడా ఎంతో సంతోషం వ్యక్తం చేస్తున్నారని అధికారులను మంత్రి అభినందించారు. వర్షాకాలం ప్రారంభానికి ముందే పార్కుల అభివృద్ధి, వివిధ కాలనీలు, బస్తీలలో మొక్కలు నాటేందుకు అవసరమైన ప్రణాళికలను సిద్ధం చేసుకోవాలని చెప్పారు. సనత్ నగర్ లో అత్యధికంగా 55 పార్క్‌లు ఉన్నాయని, వాటి అభివృద్ధి పై కూడా ప్రత్యేక దృష్టి సారించాలన్నారు. ఇంకా చేపట్టవలసిన అభివృద్ధి పనులకు సంబంధించి ప్రతిపాదనలను అందజేస్తే మంజూరుకు చర్యలు తీసుకుంటానని అధికారులకు చెప్పారు. జూన్ 20వ తేదీన బల్కంపేట ఎల్లమ్మ అమ్మవారి కళ్యాణం నిర్వహించనున్నందున ఇప్పటి నుండే అవసరమైన అభివృద్ధి పనులను గుర్తించి చేపట్టి సకాలంలో పూర్తయ్యే విధంగా ప్రణాళికలను సిద్ధం చేసుకోవాలని సూచించారు. నేచర్ క్యూర్ హాస్పిటల్ లైన్ రోడ్డు, 60 ఫీట్ రోడ్డు తదితర పనులను త్వరగా పూర్తిచేయాలని చెప్పారు. క్షేత్రస్థాయిలో పర్యటించి అన్ని ప్రాంతాలలో స్ట్రీట్ లైట్‌లు వెలిగేలా చూడాలని ఆదేశించారు. ఈ సమావేశంలో జోనల్ కమిషనర్ లు రవి కిరణ్, శ్రీనివాస్ రెడ్డి, డీసీ ముకుంద రెడ్డి, ఈఈలు సుదర్శన్, ఇందిర, శానిటేషన్ డీఈ శ్రీనివాస్, హార్టికల్చర్ డీడీ శ్రీనివాస్, టౌన్ ప్లానింగ్ ఏసీపీలు రమేష్, క్రిస్టోఫర్, స్ట్రీట్ లైట్ ఈఈ సంతోష్, డీఈఈలు కిరణ్మయి, ప్రసన్న తదితరులు పాల్గొన్నారు.

బన్సీలాల్ పేట డివిజన్ లో పర్యటించిన మంత్రి

ప్రజలు ఎదుర్కొంటున్న అన్ని సమస్యలను పరిష్కరించేందుకు చర్యలు తీసుకుంటామని మంత్రి తలసాని శ్రీనివాస్ యాదవ్ అన్నారు. బన్సీలాల్ పేట డివిజన్ లోని సీ క్లాస్ లో వివిధ శాఖల అధికారులతో కలిసి మంత్రి పర్యటించి ప్రజల సమస్యలను అడిగి తెలుసుకున్నారు. కాలనీలో డ్రయినేజీ, రోడ్ల సమస్యను పరిష్కరించాలని స్థానిక ప్రజలు మంత్రిని కోరారు. స్పందించిన మంత్రి డ్రయినేజీ లైన్‌కు పునరుద్ధరణ చేపట్టాలని అధికారులను ఆదేశించారు. అదేవిధంగా కాలనీలోని అన్ని రోడ్ల అభివృద్ధికి ప్రతిపాదనలను రూపొందించి అందజేయాలని చెప్పారు. తమకు నల్లా కనెక్షన్‌లు ఇప్పించాలని పలువురు మహిళలు మంత్రిని కోరగా, వెంటనే కనెక్షన్ లను ఇవ్వాలని వాటర్ వర్క్స్ అధికారులను ఆదేశించారు. కాలనీ ప్రజల అవసరాల కోసం కమ్యూనిటీ హాల్ నిర్మాణం కోసం రూ. 25 లక్షలు మంజూరు చేస్తున్నట్టు ప్రకటించారు. వెంటనే ప్రతిపాదనలను అందజేయాలన్నారు. కార్పొరేటర్ హేమలత, జోనల్ కమిషనర్ శ్రీనివాస్ రెడ్డి, ఈఈ సుదర్శన్, వాటర్ వర్క్స్ జీఎం ప్రభు, శానిటేషన్ డీఈ శ్రీనివాస్, బీఆర్ఎస్ డివిజన్ అధ్యక్షుడు రాజు తదితరులు ఉన్నారు.



గ్రామాలను పట్టణాలకు ధీటుగా అభివృద్ధి చేస్తున్నాం



- టీఎస్ బీపాస్ తో సులభతరంగా భవన నిర్మాణాలకు అనుమతులు
- సమీక్ష సమావేశంలో మంత్రి మల్లారెడ్డి

నవతెలంగాణ-మేడ్చల్ కలెక్టరేట్

రాష్ట్ర ప్రభుత్వం భవన నిర్మాణాలకు అనుమతులను ఇచ్చేందుకు ప్రవేశపెట్టిన టీఎస్-బీపాస్ వల్ల గ్రామీణ ప్రాంతాలలో ఎలాంటి ఇబ్బందులు లేకుండా సులభతరంగా ఉన్న చోట నుంచే ఆన్‌లైన్‌లో నమోదు చేసుకోవడంతో భవన నిర్మాణాల అనుమతులకు ఎంతో సౌలభ్యం కలిగిందని రాష్ట్ర కార్మిక, ఉపాధికల్పన శాఖ మంత్రి చామకూర మల్లారెడ్డి అన్నారు. గురువారం జిల్లా కలెక్టరేట్‌లోని సమావేశ మందిరంలో జిల్లాలోని ఆయా గ్రామాల పంచాయతీ కార్యదర్శులు, సర్పంచ్లతో టీఎస్-బీపాస్ పై అవగాహన, సమీక్ష సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ గతంలో గ్రామాల్లో ఇంటి నిర్మాణాలు చేపట్టాలంటే జిల్లా, మండల కేంద్రాలకు వచ్చి సంబంధిత ఇంజనీర్లతో ప్లాన్ తీసుకొని వాటిని తీసుకెళ్లి గ్రామపంచాయతీలో నమోదు చేసుకొనేందుకు చాలా సమయం పట్టేదన్నారు. దీనిని దష్టిలో ఉంచుకొని రాష్ట్ర ప్రభుత్వం ప్రజల టీఎస్--బీపాస్ తీసుకొచ్చిందన్నారు. దీని ద్వారా ఆన్‌లైన్‌లోనే సంబంధిత వివరాలను నమోదు చేయడంతో పాటు అప్పటికప్పుడు ఎంత రుసుము చెల్లించాలో ఆ చెల్లింపులు కూడా ఎలాంటి మధ్యవర్తి జోక్యం లేకుండా ఇంటి యజమాని నేరుగా చెల్లించేందుకు అవకాశం కల్పించిందని చెప్పారు. మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా వ్యాప్తంగా 61 గ్రామపంచాయతీలు ఉండగా ప్రభుత్వ ఉత్తర్వులు (జీవో నెంబర్) 131, 135 వల్ల పంచాయతీలకు ఆదాయం సమకూరుతుందని మంత్రి తెలిపారు. పట్టణాలకు ధీటుగా పల్లెల్లో అన్ని సౌకర్యాలు కల్పించడం జరిగిందని.. మరింత అభివద్ధి పర్చి పల్లెల రూపురేఖలు మార్చి అన్ని సౌకర్యాలు సమకూర్చడం జరుగుతుందని మంత్రి స్పష్టం చేశారు. రాష్ట్ర ప్రభుత్వం ఇండ్లు లేని నిరుపేదలకు ఇళ్లను ఇవ్వటానికి కషి చేస్తోందని పేర్కొన్నారు. దీనికి గాను 60 గజాల స్థలం మొదలుకొని 120 గజాల స్థలాల్లో ఇల్లు కట్టుకొనే వారికి ప్రభుత్వం నుంచి గహలక్ష్మి పథకం ద్వారా రూ.3 లక్షలు మంజూరు చేస్తుందని వివరించారు. ఈ విషయంలో ప్రస్తుతం మేడ్చల్ నియోజకవర్గంలో ఇప్పటికే మూడు వేల మందికి అనుమతులు వచ్చాయని అన్నారు. టీఎస్ బీపాస్ గురించి గ్రామాలలో విస్తతంగా ప్రచారం చేయాలని అధికారులను ఆదేశించారు. ఈ పర్మిషన్ల వల్ల గ్రామాలలో పన్నులు (ట్యాక్సులు) వస్తాయని తద్వారా ప్రభుత్వానికి ఆదాయం పెరుగుతుందని తెలిపారు. ప్రతీ గ్రామంలో సర్పంచ్లు, సెక్రటరీలు అధికారులతో సమన్వయం చేసుకుంటూ ముందుకెళ్లాలని మంత్రి సూచించారు అలాగే రెండోవిడత దళితబంధు కోసం గ్రామాలలో కమిటీ వేసి మేడ్చల్ నియోజకవర్గంలో 1,100 మంది లబ్దిదారులకు ఈ పథకాన్ని అందజేయడం జరుగుతుందని స్పష్టం చేశారు. ఈ సమీక్ష సమావేశంలో జిల్లా అదనపు కలెక్టర్ అభిషేక్ అగస్త్య, జిల్లా పరిషత్ వైస్ చైర్మెన్ వెంకటేష్, జిల్లా పంచాయతీ అధికారి రమణమూర్తి, జిల్లా పరిషత్ వైస్ చైర్మెన్ బెన్న వెంకటేష్, ఆయా గ్రామాల సర్పంచ్లు, పంచాయతీ కార్యదర్శులు ,సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

సమగ్ర యువజన విధానాలను అమలు చేయాలి



నవతెలంగాణ-కాప్రా

కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు సమగ్ర యువజన విధానాలను అమలు చేయాలని అఖిల భారత యువజన సమాఖ్య రాష్ట్ర అధ్యక్షుడు వలీ ఉల్లా ఖాద్రీ అన్నారు. ఏఐవైఎఫ్ మేడ్చల్ జిల్లా జనరల్ కౌన్సిల్ సమావేశం ఈసీఐఎల్‌లోని నీలం రాజశేఖర్ రెడ్డి భవన్‌లో గురువారం ఏఐవైఎఫ్ మేడ్చల్ జిల్లా అధ్యక్షుడు టి. సత్య ప్రసాద్ అధ్యక్షతన నిర్వహించారు. ఈ సందర్భంగా వలీ ఉల్లా ఖాద్రీ మాట్లాడుతూ యువజన హక్కుల సాధన కోసం ఏఐవైఎఫ్ ఆధ్వర్యంలో అనేక పోరాటాలు చేశామని తెలిపారు. పాలకుల విధానాలు ఉపాధి కల్పన దిశగా ఉండాలని డిమాండ్ చేశారు.భగత్ సింగ్ జాతీయ ఉపాధి హామీ చట్టాన్ని రూపొందించి అమలు చేయాలని కోరారు. పాలకుల యువజన వ్యతిరేక విధానాలపై ఉద్యమిస్తామని హెచ్చరించారు అనంతరం సమావేశంలో మేడ్చల్ జిల్లా నూతన కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకున్నట్టు తెలిపారు. ఏఐవైఎఫ్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గా ఇటీవల ఎన్నికయిన కె. ధర్మేంద్ర ను మేడ్చల్ జిల్లాలో రిలీవ్ చేశారు. జిల్లా అధ్యక్షుడు - సల్మాన్ బాగా కార్యదర్శి - టి. సత్య ప్రసాద్, ఉపాధ్యక్షులుగా రాజ్ కుమార్, గిరి బాబు, అబ్దుల్ ఘని, సహాయ కార్యదర్శులుగా సద్దాం, సత్యం బాబులతో పాటు 27మందిని కౌన్సిల్ సభ్యులను ఎన్నుకున్నారు.

జమ్మిగడ్డ ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని సందర్శించిన మాజీ మేయర్

నవతెలంగాణ-కాప్రా



ఏఎస్ రావు నగర్ డివిజన్ జమ్మిగడ్డ ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో స్కానింగ్ యంత్రాన్ని వేరే చోటుకు తరలించడాన్ని వ్యతిరేకిస్తూ జమ్మిగడ్డ కాలనీ వాసులు ఆందోళన చేస్తున్న సంగతి తెలిసిందే. విషయం తెలుసుకున్న మాజీ మేయర్ బొంతు రామ్మోహన్ అక్కడికి వెళ్లి కాలనీ వాసుల సమస్య తెలుసుకొని డిస్ట్రిక్ట్ మెడికల్, హెల్త్ ఆఫీసర్ తో మాట్లాడి స్కానింగ్ యంత్రాన్ని ఇక్కడ నుంచి తరలించకుండా చర్యలు చేపట్టాలని సూచించారు. అదే విధంగా రేడియాలజీ డాక్టరును పూర్తి స్థాయిలో నియమించాలని, శానిటేషన్ కోసం కూడా సిబ్బందిని పెంచాలని సూచించారు. సానుకూలంగా స్పందించిన డీఎంఅండ్‌హెచ్ఓ వెంటనే సిబ్బందిని నియమిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్ స్వర్ణ రాజ్ శివమణి, మాజీ కార్పొరేటర్ గొల్లూరి అంజయ్య, పీ హెచ్.సి డాక్టర్లు రమాదేవి,పుష్పాంజలి, మహేశ్వరి, బీజేఆర్ కాలనీ ప్రెసిడెంట్ రహీం, నాయకులు శ్రీనివాస్ గౌడ్,శోభారాణి,మనెమ్మ తదితరులు పాల్గొన్నారు.

కంటి వెలుగు కేంద్రాన్ని పరిశీలించిన కార్పొరేటర్



నవతెలంగాణ-కాప్రా

చర్లపల్లి డివిజన్ కుషాయిగూడ పరిసర కాలనీ వాసుల కోసం భజన మందిర్‌లో కంటి వెలుగు క్యాంప్‌ను ఏర్పాటు చేశారు. ఈ మేరకు అక్కడ సదుపాయాలను,కంటి పరీక్షలు జరిగే తీరును స్థానిక కార్పొరేటర్ బొంతు శ్రీదేవి యాదవ్ గురువారం పరిశీలించారు.ఈ సందర్భంగా కార్పొరేటర్ మాట్లాడుతూ డివిజన్‌లో ప్రతీ ఒక్కరికి కంటి చూపు సమస్యలు లేకుండా చేయాలన్నదే లక్ష్యమన్నారు. ప్రతి ఒక్కరూ ఈ కార్యక్రమాన్ని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ప్రస్తుతం ఉన్న వాతావరణ పరిస్థితులు, మనం తినే రసాయన ఎరువులతో కూడుకున్న ఆహార పదార్థాల వల్ల కంటి సమస్యలు ఎదురయ్యే అవకాశం ఉన్నందున ప్రతి ఒక్కరు పరీక్షలు చేయించుకోవాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో డాక్టర్లు రమాదేవి, శిరీష, అశ్విని, వైద్య సిబ్బంది, కుషాయిగూడ వెల్ఫేర్ అసోసియేషన్ సభ్యులు చక్రి, జీకే, వరప్రసాద్, బాబు గౌడ్, వాసు, వెంకటేష్ గౌడ్, బ్రహ్మచారి, దినేష్, గణేష్ గౌడ్, వెంకటేష్ గౌడ్, టిల్లు పాల్గొన్నారు.

బీజేపీ ఎంపీ భూషణ్ పై చర్యలు తీసుకునేదాకా పోరాడుదాం

నవతెలంగాణ-కాప్రా



బీజేపీ ఎంపీ బ్రిజ్ భూషణ్ పై చర్యలు తీసుకునే వరకు పోరాడుదామని ప్రజా సంఘాల నాయకులు పిలుపునిచ్చారు. దేశవ్యాప్త పిలుపులో భాగంగా సీఐటీయూ, ఎస్ఎఫ్ఐ, ఐద్వా, డీవైఎఫ్ఐ, ఏఐకేఎస్, ఏఐఏడబ్ల్యూయూ జిల్లా కమిటీల ఆధ్వర్యంలో గురువారం ఈసీఐఎల్ అంబేద్కర్ చౌరస్తా దగ్గర నిరసన కార్యక్రమం నిర్వహించారు.సీఐటీయూ మాజీ జిల్లా అధ్యక్షుడు కోమటి రవి, సీఐటీయూ జిల్లా ప్రధాన కార్యదర్శి జె.చంద్రశేఖర్, ఎస్ఎఫ్ఐ జిల్లా ప్రధాన కార్యదర్శి రాథోడ్ సంతోష్‌లు మాట్లాడుతూ మహిళా రెజ్లర్లపై లైంగిక వేధింపులకు పాల్పడిన బీజేపీ ఎంపీ బ్రిజ్ భూషణ్ శరణ్ సింగ్‌పై కఠిన చర్యలు తీసుకునే వరకు ఐక్యంగా పోరాడుదామని తెలియజేశారు. ఢిల్లీ జంతర్ మంతర్ వద్ద మహిళా రెజ్లర్లు నిరసన తెలుపుతుంటే బీజేపీ ప్రభుత్వం నిర్బంధం ప్రయోగించడం సిగ్గుచేటు అన్నారు. శరణ్ సింగ్‌ను తక్షణమే అరెస్టు చేయాలని, అతని పార్లమెంట్ సభ్యత్వాన్ని రద్దు చేయాలని, అసోసియేషన్ పదవి నుంచి తొలగించాలని, మహిళా రెజ్లర్లకు న్యాయం చేయాలని నినాదాలు చేశారు. అంతర్జాతీయంగా పతకాలు సాధించి దేశానికి గౌరవాన్ని, ప్రతిష్ఠను తెచ్చిపెడుతున్న ఒలింపిక్ పతక విజేతలపై ఈ రకమైన దాడులు జరగడం శోచనీయమన్నారు. ఒకవైపు భేటీ పడావో భేటీ బచావో అనే ప్రధానమంత్రి నరేంద్ర మోడీ నినాదాలు ఇస్తూ మరోవైపు ఇలాంటి వారికి కేంద్ర ప్రభుత్వం కొమ్ము కాయడం సిగ్గుచేటని అన్నారు. దోషులను శిక్షించే వరకు ఆందోళనలు కొనసాగిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో సీఐటీయూ సీనియర్ నాయకులు యాదగిరిరావు, సీఐటీయూ కోశాధికారి ఉన్ని కష్ణ, సీఐటీయూ జిల్లా ఉపాధ్యక్షులు పి.గణేష్, సహాయ కార్యదర్శి జి. శ్రీనివాసులు సీఐటీయూ జిల్లా కమిటీ సభ్యులు నర్సింగరావు, ఎస్ఎఫ్ఐ నాయకులు సరిత, శిరీష, మోనికా, విద్యార్థులు, కార్మికులు పాల్గొన్నారు

ఏఎస్ రావు నగర్ డివిజన్ మహేష్ నగర్‌కు చెందిన కాప్రా సర్కిల్ పద్మశాలి సంఘం జాయింట్ సెక్రటరీ, ఎన్.ఎఫ్.సి.ఉద్యోగి గంజి శ్రీనివాస్ మృతదేహానికి మాజీ మేయర్ బొంతు రామ్మోహన్ నివాళ్లర్పించారు. అనంతరం వారి కుటుంబ సభ్యులకు తన ప్రగాఢ సానుభూతి తెలియజేశారు. మాజీ కార్పొరేటర్ పాజ్జూరి పావని రెడ్డి, నాయకులు పాల్గొన్నారు.

నవతెలంగాణ-కాప్రా



మద్యానికి బానిసై వ్యక్తి ఆత్మహత్య



నవతెలంగాణ-కంటోన్మెంట్

మద్యానికి బానిసైన ఓ వ్యక్తి ఉరేసుకుని ఆత్మహత్య చేసుకున్న ఘటన మారేడ్‌పల్లి పోలీస్ స్టేషన్ పరిధిలో చోటు చేసుకుంది. ఎస్సై రవికుమార్, స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం ఈస్ట్ మారేడ్ పల్లి వాల్మీకి నగర్ కు చెందిన మారేడు పల్లి శ్రీనివాస్ (55) గత పది సంవత్సరాల క్రితం ప్రయివేటు ఉద్యోగం చేసి మానివేశాడు. అనంతరం కూలీ పనులు చేస్తున్నాడు. మద్యానికి బానిసై అనారోగ్యం బారిన పడ్డాడు. మనస్థాపానికి గురై బుధవారం సాయంత్రం తన ఇంటి మేడపైన ఉన్న గదిలో చీరతో ఫ్యానుకు ఉరివేసుకొని ఆత్మహత్య చేసుకున్నాడు. ఈ విషయం తెలిసిన ఇరుగు పొరుగు వ్యక్తులు 108 అంబులెన్స్ సహాయంతో గాంధీ ఆస్పత్రికి తరలించారు. అప్పటికే శ్రీనివాస్ మృతి చెందినట్లు వైద్యులు నిర్ధారించారు. సమాచారం అందుకున్న మారేడు పల్లి పోలీసులు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నారు. మృతుడికి భార్య, ఒక కుమారుడు ఉన్నారు.

డివిజన్‌లో కార్పొరేటర్ పర్యటన

నవతెలంగాన-కాప్రా



చర్లపల్లి డివిజన్ పెద్ద చర్లపల్లిలోని పలు వీధుల్లోకార్పొరేటర్ శ్రీదేవి యాదవ్ గురువారం పర్యటించి కాలనీ వాసుల సమస్యలు తెలుసుకున్నారు. కాలనీలో 85 మీటర్ల రోడ్డు, శానిటేషన్, నల్లా కనెక్షన్ సమస్య ఉందని స్థానికులు తెలియజేయడంతో కార్పొరేటర్ వెంటనే సంబంధిత అధికారులతో మాట్లాడి సమస్య పరిష్కరిస్తానని తెలిపారు. ఇంకా ఏమైనా సమస్యలు ఉంటే తన దష్టికి తీసుకు రావాలని తెలిపారు. కార్యక్రమంలో నాయకులు బాల్ రెడ్డి,శ్రీకాంత్ యాదవ్, ధనుంజయ గౌడ్, ముత్యాలు, సాగర్ గౌడ్, శ్యామ్, భాను చందర్, ఆలీ,నజీర్, తన్వీర్ తదితరులు పాల్గొన్నారు.

అక్రమ నిర్మాణాలు చేపడితే ఉపేక్షించేది లేదు

- టౌన్ ప్లానింగ్ డీసీపీ గజానంద్
- శ్రీకృష్ణ నగర్ లో అక్రమ నిర్మాణం కూల్చివేత

నవతెలంగాణ-మల్కాజిగిరి



నిబంధనలకు విరుద్ధంగా అక్రమ నిర్మాణాలు చేపడితే ఎంతటి వారినైనా ఉపేక్షించేది లేదని టౌన్ ప్లానింగ్ డీసీపీ గజానంద్, సెక్షన్ ఆఫీసర్ తుల్జా సింగ్ స్పష్టం చేశారు. మల్కాజిగిరి సర్కిల్ పరిధిలో నిబంధనలకు విరుద్ధంగా యథేచ్ఛగా అక్రమ నిర్మాణాలు చేపడుతున్నట్టు పలువురు తమకు ఫిర్యాదు చేసినట్టు పేర్కొన్నారు. ఈ మేరకు సర్కిల్ పరిధిలో జరుగుతున్న అక్రమ నిర్మాణాలను గుర్తించి నోటీసులు జారీ చేసి నిబంధనలను అతిక్రమించి నిర్మాణాలు చేపట్టిన వారి నిర్మాణాలు కూల్చి వేస్తున్నట్టు తెలిపారు. మల్కాజిగిరి డివిజన్ పరిధిలోని శ్రీకష్ణ నగర్‌లో నిబంధన విరుద్ధంగా నిర్మించారని భవనాన్ని బుధవారం టౌన్ ప్లానింగ్ అధికారులు తమ సిబ్బందితో కలిసి వెళ్లి కూల్చి వేశారు. ఈ సందర్భంగా గజానంద్ మాట్లాడుతూ సర్కిల్ పరిధిలో కొంతమంది మధ్యవర్తులు టౌన్ ప్లానింగ్ అధికారుల పేర్లు చెప్పి అక్రమ నిర్మాణాలను ప్రోత్సహిస్తున్నారని తెలిపారు. మధ్యవర్తుల మాటలను నమ్మి అక్రమ నిర్మాణాలు చేపడితే చట్ట ప్రకారం చర్యలు తీసుకుంటామన్నారు. నిర్మాణదారులు జీహెచ్ఎంసీ నిబంధనలకు లోబడి నిర్మాణాలు చేసుకోవాలని లేకపోతే ఎంతటి వారినైనా ఉపేక్షించేది లేదని హెచ్చరించారు.

65 ఏళ్ల హార్ట్ పేషంట్‌కు సరికొత్త జీవితాన్ని అందించిన ఎస్ఐసీడీ

నవతెలంగాణ- హైదరాబాద్

మధుమేహంతో పాటు క్రోనిక్ కిడ్నీ డిసీజ్ (సీకేడీ)తో బాధపడుతున్న 65 ఏళ్ల రోగి... ఒకరోజు ఆస్పత్రిలో హీమోడయాలసిస్ కోసం ఎదురుచూస్తున్నారు. సమయం లో ఒక్కసారిగా ఆయనకు సడన్ కార్డియాక్ అరెస్ట్ వచ్చింది. దీంతో అక్కడ ఉన్న వైద్య సిబ్బంది అప్పటికప్పుడు ఆయనకు కార్డియోపల్మనరీ రిససిటేషన్ చేసి ప్రాణాలు కాపాడారు. ఆ 65 ఏళ్ల రోగిని హైదరాబాద్ లోని యశోద హాస్పిటల్, హైటెక్ సిటీబ్రాంచ్ క్లినికల్ డైరెక్టర్, డాక్టర్ వి.రాజశేఖర్, ఎండీ, డీఎం (కార్డియాలజీ), సీనియర్ కన్సల్టెంట్ ఇంటర్వెన్షనల్ కార్డియాలజీ అండ్ ఎలక్ట్రోఫిజియాలజీకి రిఫర్ చేశారు. సడన్ కార్డియాక్ అరెస్ట్ ను తగ్గించేందుకు ఎస్ - ఐసీడీని రోగిని అమర్చాలని డాక్టర్ రాజశేఖర్ సూచించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... రోగికి ఉన్న వైద్య చరిత్ర కారణంగా ఆయనకు సడన్ కార్డియాక్ అరెస్ట్ వచ్చిందన్నారు. రోగికి అప్పటికే డయాలసిస్ కోసం పెర్మ్ క్యాత్ ఉందన్నారు. అలాగే ఏవీ ఫిస్టులాను రూపొందించడానికి అనేక "ప్రయత్నాలు చేసినప్పటికీ, డయాలసిస్ కోసం నరం దొరకలేదన్నారు. ఇలాంటి సందర్భాల్లో కేసు కష్టంగా లేకపోతే... ఒక ప్రామాణిక ఐసీడీ సూచించాలన్నారు. కానీ సిరల్లో ఎలక్ట్రోడ్ వైర్ ను అమర్చడం వల్ల ఇన్ఫెక్షన్ వచ్చే ప్రమాదముందన్నారు. అందువల్ల రోగికి ఎస్-ఐసీడీ ఇంప్లాంట్ చాలా అవసరమని గుర్తించడం జరిగిందన్నారు. దీనివల్ల ఇంట్రావీనస్ లీడ్స్ వల్ల వచ్చే సమస్యలు చాలా తక్కువగా ఉంటాయన్నారు.

ఆన్‌లైన్ సురక్షతను కాపాడుకునేందుకు వాట్సప్ సేఫ్టీ క్యాంపెయన్

నవతెలంగాణ- హైదరాబాద్

డిజిటల్ భద్రత ప్రాముఖ్యతను తెలియజేస్తూ, వినియోగదారులు తమ ఆన్‌లైన్ భద్రతపై నియంత్రణను తీసుకునేలా, తమ ప్రస్తుత సేఫ్టీ టూల్స్, ప్రొడక్ట్ ఫీచర్లపై అవగాహన పెంచే ప్రయత్నంలో భాగంగా వాట్సాప్తో సురక్షితంగా ఉండండి అనే సేఫ్టీ క్యాంపెయిన్ను వాట్సప్ ప్రారంభించింది. మీ ఖాతాను సురక్షితంగా ఉంచేందుకు సెక్యూరిటీ లేయర్ను జోడించాలని, మీ వాట్సప్ ఖాతా ను రీసెట్ చేసేటప్పుడు, ధృవీకరించేటప్పుడు ఆరు అంకెల పిన్ టు స్టెప్ వెరిఫికేషన్ ఫ్యూచర్ ను ప్రారంభించడం ద్వారా వారి ఖాతాకు అదనపు సేఫ్టీని అందించేందుకు విని యోగదారులను వాట్సప్ అనుమతిస్తుంది. అలాగే మీ వ్యక్తిగత వివరాలను ఎవరు చూడాలో నియంత్రించేందుకు మీ ప్రైవసీ సెట్టింగ్లను సర్దుబాటు చేయాలని, సురక్షి తమైన మెసేజింగ్ అనుభవాన్ని నిర్ధారించేందుకు గ్రూపు ప్రైవసీ సెట్టింగ్లు, లింక్ అయిన మీ పరికరాలను క్రమం తప్పకుండా తనిఖీ చేయాలని తెలుపుతోంది. అలాగే అనుమానాస్పద ఖాతాలను బ్లాక్ చేసి, రిపోర్టు చేయాలని, తెరవెనుక పనిచేసే భద్రతా ఫీచర్లను, వాట్సప్ మీ ఖాతాను సురక్షితంగా ఉంచడంలో సహాయపడే పలు సేఫ్టీ ఫీచర్లను కలిగి ఉందని వాట్సప్ సంస్థ పేర్కొంటుంది.

నేడు పుచ్చలపల్లి సుందరయ్య 38 వ వర్ధంతి

నవతెలంగాణ-దుండిగల్

కామ్రేడ్ పుచ్చలపల్లి సుందరయ్య 38వ వర్ధంతి కార్యక్రమం శుక్రవారం సాయంత్రం6 గంటలకు ప్రగతి నగర్ లోని ఎలిఫెంట్ సర్కిల్ సుందరయ్య భవన్‌లో నిర్వహించనున్నట్లు నియోజకవర్గంలోని నాయకులు కార్మికులు ప్రజలు , అభిమానులు పాల్గొని విజయవంతం చేయాలని సుందరయ్య భవన్ నిర్వహణ కమిటీ నిర్వహణ కమిటీ సభ్యులు , ఎన్ఎంసీ కార్పోరేటర్. బి.వెంకటరామయ్య తెలిపారు.డార్విన్ సిద్ధాంతం తొలగింపు స్మారకోపన్యాసం, ముఖ్యఅతిథిగా ప్రధానవక్త ఆకెళ్ల రాఘవేంద్ర, ఫౌండర్ ఆఫ్ గురుకులం ఐఏఎస్, విశిష్ట అతిథి డి.దయాకర్ రెడ్డి ప్రగతి నగర్ రూప కర్త, మాజీ సర్పంచ్ పాల్గొననున్నారని వివరించారు.

2024 ఎన్నికల్లో ఈవీఎం మిషన్లను రద్దు చేయాలి

నవతెలంగాణ-ధూల్‌పేట్



2024 సార్వత్రిక ఎన్నికల్లో ఈవీఎం మిషన్లను రద్దుచేసి, బ్యాలెట్ ప్రక్రియ ద్వారా ఎన్నికలు నిర్వహించాలని ప్రముఖ సామాజిక కార్యకర్తల అబ్దుల్ మోయిజ్ సిద్దీఖీ ఎన్నికల సంఘానికి విజ్ఞప్తి చేశారు. ఈవీఎం యంత్రాల ద్వారా ఓటింగ్ ప్రక్రియపై ప్రజల్లో ఎన్నో అనుమానాలున్నాయని ఆయన పేర్కొన్నారు. నేరగాళ్లకు ఎన్నికల్లో పోటీచేయకుండా అనర్హత వేటు వేయాలని ఎలక్షన్ కమిషన్ ను ఆయన కోరారు. సచ్చీలురు, న్యాయప్రియులు, మచ్చలేని మంచి వాళ్ల రాజకీయాల్లో రానంతకాలం రాజకీయ వ్యవస్థ బాగుపడదని అన్నారు. ప్రజాస్వామ్యాన్ని కాపాడుకోవాలంటే ఎన్నికల సంఘం పారదర్శకంగా వ్యవహరించాలని ఆయన చెప్పారు.

చలివేంద్రం ప్రారంభం

నవతెలంగాణ-జూబ్లీహిల్స్



యూసఫ్‌గూడ డివిజన్, కృష్ణానగర్ లేబర్ అడ్డా వద్ద తెలంగాణ భవన, ఇతర నిర్మాణ కార్మిక సంక్షేమ మండలి వారి ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన చలివేంద్రాన్ని అసిస్టెంట్ లేబర్ ఆఫీసర్స్ బి.ప్రమీల ప్రారంభించారు. ఈ సందర్భంగా జి.ప్రభాకర్, ఎస్ఎల్.జ్యోతి, ప్రమీల మాట్లాడుతూ కార్మికులందరికీ ఎండాకాలంలో మంచినీళ్లకు ఇబ్బంది లేకుండా ఉండేందుకు ఈ చలివేంద్రం ఉపయోగపడుతుందన్నారు. కార్మికులందరూ ఎండాకాలం వాటర్ ఎక్కువగా తాగి ఆరోగ్యాన్ని కాపాడుకోవాలనీ, దీన్ని ఉపయోగించుకోవాలని కోరారు. కార్మికులందరూ కార్మిక గుర్తింపు కార్డులు తీసుకోవాలనీ, ప్రభుత్వ సంక్షేమ పథకాలను ఉపయోగించుకోవాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో కృష్ణ నగర్ భవన నిర్మాణ కార్మిక సంఘం నాయకులు జె.రఘు, బి.కుమార్, జి.సుమన్, అప్పలనాయుడు, కె.యాదగిరి, రాపర్తి అశోక్ పాల్గొన్నారు.

జూన్ 4న టీజేఎస్ మూడో ప్లీనరీ

- పార్టీ అధ్యక్షులు ప్రొఫెసర్ కోదండరామ్
- మూడో ప్లీనరీ పోస్టర్ ఆవిష్కరణ

నవతెలంగాణ-సుల్తాన్‌బజార్



జూన్ 4వ తేదీన తెలంగాణ జన సమితి మూడో ప్లీనరీ నిర్వహించనున్నట్టు ఆ పార్టీ అధ్యక్షుడు ప్రొఫెసర్ కోదండరాం తెలిపారు. గురువారం నాంపల్లిలోని పార్టీ రాష్ట్ర కార్యాలయంలో ప్లీనరీ పోస్టర్‌ను పార్టీ నాయకులతో కలిసి ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కరోనా కారణంగా పార్టీ ప్లీనరీ జరుగుపుకొలేకపోయమన్నారు. ఉద్యమకారుల ఆకాంక్షల కోసం పోరాటం నిర్వహించాలన్నారు. పార్టీ ప్రజల ఆకాంక్షల కోసం కృష్ణ జలాల కోసం పోరాటం చేశాం అన్నారు. ఢిల్లీలో కూడా మౌన దీక్ష నిర్వహించి మంత్రులకు వినతి పత్రాలు అందజేశాం తెలిపారు. పేపర్ లీకేజీ వ్యవహారం మీద పోరాటం చేశాం అని తెలిపారు. రాబోయేది ఎన్నికల ఏడాది అనీ, భవిష్యత్ కార్యాచరణ మీద దృష్టి పెడతామన్నారు. రైతు రాజ్యం కావాలి అని చెప్పటం దైయ్యాలు వేదాలు వల్లించినట్టు ప్రభుత్వ పరిస్థితి ఉందన్నారు. ప్రజల సంక్షేమం కోసం ప్రభుత్వం పని చేయాలన్నారు. రైతులకు రుణ మాఫీ చేయాలన్నారు. విద్యార్థుల ఫీజు రీయింబర్స్ మెంట్ వెంటనే చెల్లించాలన్నారు. నేటి పాలకులు నుంచి తెలంగాణను కాపాడుకోవాల్సిన అవసరం ఉందన్నారు. పంచాయితీ కార్యదర్శులు, ఉపాధి హామీ చట్టం ఉద్యోగులను కూడా సంఘటితం చేస్తాం అని చెప్పారు. ప్రభుత్వం వారికి న్యాయం చేయాలని డిమాండ్ చేశారు అందరం కొట్లాడి తెలంగాణ సాధిస్తే . .కేసీఆర్ తన కుటుంబం బాగు కోసం, ఆస్తులు కూడబెట్టుకోడం కోసం చూస్తున్నారన్నారు. పోరాటం కోసం అనుసరించాల్సిన వ్యూహాల మీద దృష్టి పెడుతాం అన్నారు. తెలంగాణ జన సమితి మూడో ప్లీనరీకి పెద్దఎత్తున ప్రజలు, పార్టీ నాయకులు, కార్యకర్తలు హాజరై విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో పార్టీ రాష్ట్ర ఉపాధ్యక్షులు విశ్వేశ్వరరావు, ప్రధాన కార్యదర్శి బైరి రమేష్, ఆశ అప్పారావు, రైతు విభాగం భీమన్న శ్రీధర్, గ్రేటర్ హైదరాబాద్ అధ్యక్షులు నరసయ్య, విద్యార్థి విభాగం అరుణ్, ప్రశాంత్, తదితరులు పాల్గొన్నారు.

పనులను త్వరలోనే పూర్తి చేస్తాం

- అంబర్‌పేట ఎమ్మెల్యే కాలేరు వెంకటేశ్

నవతెలంగాణ-అంబర్‌పేట



30 ఏండ్లుగా పెండింగ్‌లో ఉన్న డ్రయినేజీ వాటర్ వర్క్స్ పనులు, సివరేజీ పనులను త్వరలోనే పూర్తి చేసేందుకు నిరంతరం కృషి చేస్తున్నానని అంబర్‌పేట ఎమ్మెల్యే కాలేరు వెంకటేశ్ అన్నారు. గురువారం ఎమ్మెల్యే స్థానిక అధికారులతో కలిసి కాచిగుడ డివిజన్‌లో పర్యటించి కాశీరాంజీరా లైన్లో పాదయాత్ర నిర్వహించి పూర్తయిన డ్రయినేజీ లైన్ పనులను పరిశీలించారు. అక్కడి ప్రజలతో మాట్లాడి వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భం ఎమ్మెల్యే మాట్లాడుతూ డ్రయినేజీ పైపు లైన్ పనులు మొత్తం పూర్తయిన వెంటనే రూ.37 లక్షలతో సీసీ రోడ్డు నిర్మాణం కూడా త్వరలో చేపట్టనున్నామని ప్రకటించారు. బస్తీలో మౌలిక సదుపాయాలన్నీ దశల వారీగా పూర్తి చేసి ప్రజలకు సౌకర్యంగా ఉండేలా చూడడమే లక్ష్యంగా తాము పని చేస్తున్నామని తెలిపారు. వీరన్న గుట్టలో రూ.15.60 లక్షలతో నూతనంగా నిర్మించిన షెడ్డును పరిశీలించారు. కేంద్ర మంత్రిగా కిషన్‌రెడ్డి నియోజకవర్గంలో చేసిన అభివృద్ధి ఏమీ లేదన్నారు. కొంతమంది కావాలనే అభివృద్ధిని అడ్డుకోవాలనీ, ప్రజల మధ్య విభేదాలు సృష్టిస్తున్నారనీ, వారి పట్ల ప్రజలు జాగ్రత్తగా ఉండాలని సూచించారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ డివిజన్ అధ్యక్షులు ఎర్ర భీష్మా దేవ్, వివిధ శాఖల అధికారులు, నాయకులు, కార్యకర్తలు, బస్తీ వాసులు పాల్గొన్నారు.

ఉన్నత చదువులు చదువుకునే విద్యార్థులకు అండగా ఉంటా

ఉన్నత చదువులు చదువుకునే విద్యార్థులకు తన సొంత డబ్బులు ఖర్చు పెట్టి అయిన వారిని చదివిస్తాననీ, కార్పొరేట్ విద్యాసంస్థలకు దీటుగా ప్రభుత్వ పాఠశాల విద్యార్థులు అత్యుత్తమ నాణ్యమైన విద్యను అందించే ప్రయత్నం ఉపాధ్యాయులు చేయాలని ఎమ్మెల్యే కాలేరు వెంకటేశ్ అన్నారు. గురువారం నియోజకవర్గంలోని ప్రభుత్వ పాఠశాలాల్లో చదివి 9కి పై పాయింట్లు సాధించి, అత్యుత్తమ ప్రతిభ కనబరిచిన 18 మంది విద్యార్థులను ఎమ్మెల్యే సన్మానించి మాట్లాడారు. కష్టపడి చదివి వీరు సాధించిన ఈ విజయాలు ఎందరికో స్ఫూర్తినిస్తాయన్నారు. రాబోయే రోజుల్లో మరింత మంది ఇంకా మంచి ఫలితాలు సాధించాలని ఆకాంక్షించారు. ఈ సందర్భంలో హిమాయత్‌నగర్ పాఠశాలకు చెందిన హిందీ టీచర్ చాయా దొండాల్కర్ ఆదర్శంగా నిలిచి తన కుమార్తె నేహా కులకర్ణిని అదే పాఠశాలలో చదివించడమే కాకుండా 9.5 సాధించేట్లు కృషి చేసిన విషయాన్ని ప్రత్యేకంగా ప్రస్తావించి ఆమెకు అభినందనలు తెలిపారు. ఈ కార్యక్రమంలో డీఈఓ విజయ లక్ష్మీ, డిప్యూటీ ఈఓ నిజాముద్దీన్,పాఠశాలల ప్రధానోపాధ్యాయులు కె.మధు శాలిని, మాధురి, సుకన్య, ఆదిత్య వర్ధ, వెంకటరెడ్డి, బీఆర్ఎస్ డివిజన్ అధ్యక్షుడు సిద్ధార్థ ముదిరాజ్, ప్రధాన కార్యదర్శి జాఫర్, పార్టీ సీనియర్ నాయకులు లింగారావు, రామారావు యాదవ్, రాగుల ప్రవీణ్ పటేల్ పాల్గొన్నారు.

అవుట్ సోర్సింగ్ కార్మికులకు సెలవులు ప్రకటించాలి



నవతెలంగాణ-ఓయూ

ఓయూలో పని చేస్తున్న అవుట్ సోర్సింగ్ కార్మికులకు సెలవులు ప్రకటించాలని చీఫ్ వార్డెన్ డాక్టర్ శ్రీనివాస రావుకి ఓయూ కాంట్రాక్ట్ అండ్ అవుట్ సోర్సింగ్ ఎంప్లాయీస్ యూనియన్ (సీఐటీయూ) ఆధ్వర్యంలో గురువారం మెమోరండం అందజేశారు. ఈ సందర్భంగా యూనియన్ అధ్యక్షులు టి.మహేందర్ మాట్లాడుతూ ఓయూలో పని చేస్తున్న ఔట్ సోర్సింగ్ కార్మికులకు హాస్టల్ అండ్ మెస్‌లలో దాదాపు 382 మంది కార్మికులు పని చేస్తున్నారు. వీరు పని చేస్తున్న ఆక్సిజన్ పార్క్‌కి వెళ్లి కార్మికులు పడుతున్న బాధలు అడిగి తెలుసుకున్నారు. కార్మికులు ఎండలో పడుతున్న బాధలను చూసి చలించిపోయామని తెలిపారు. ఏడాదిలో దాదాపు 300 రోజుల పాటు మంటల దగ్గర వంటలు చేస్తూ అనేక ఇబ్బందులు ఎదుర్కొంటున్న పరిస్థితి ఉందన్నారు. వీరికి హాస్టల్స్‌కి సెలవులు ప్రకటించినప్పుడు మాత్రమే ఎంతో కొంత ఉపశమనం ఉంటుంది. కానీ అలా అవకాశం ఇవ్వకుండా మండుటెండల్లో పని చేయిస్తున్నారు అని ఆవేదన వ్యక్తం చేశారు. ఎండలు ఎక్కువగా ఉంటే కనీసం మానవత్వం లేకుండా పని చేస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. వీరికి సెలవులు ఇవ్వాలని కోరగా సానుకూలంగా స్పందించి వీసీ రవీందర్ ఆదేశాల మేరకు చీఫ్ వార్డెన్ కార్మికులకు 29 నుంచి 3వ తేదీ వరకు సెలవులు ఇస్తామని హామీనిచ్చినట్టు తెలిపారు. వారు మూడు కిలోమీటర్లు వరకు నడిచి పని చేస్తున్నారని వారికి వాహనాలు ఏర్పాటు చేయాలని కోరారు. కార్యక్రమంలో యూనియన్ ప్రధాన కార్యదర్శి ఆర్.సీతారాం, వర్కింగ్ ప్రెసిడెంట్ శ్రీధర్ రావు, ఉపాధ్యక్షులు శ్రీను, నాగరాజు, సహాయ కార్యదర్శి నరేష్, శివకుమార్, లక్ష్మణ్, నాగరాణి, లక్ష్మమ్మ, శ్రీను, భాగ్య పుష్ప లత, అంజమ్మ, సుజాత, పాషా, సత్యం, సురేష్, యాది, తదితరులు పాల్గొన్నారు.

హుక్కాసెంటర్‌పై టాస్క్‌ఫోర్స్ పోలీసుల దాడి

నవతెలంగాణ-సిటీబ్యూరో



నిబంధనలకు విరుద్ధంగా కొనసాగుతున్న హుక్కా సెంటర్‌పై వెస్ట్‌జోన్ టాస్క్‌ఫోర్స్ పోలీసులు దాడులు నిర్వహించారు. ఇద్దరు నిందితులను అరెస్టు చేసిన పోలీసులు వారి నుంచి హుక్కా పైపులు, పరికరాలు, ఇతర ఫ్లేవర్స్ తోపాటు రూ.1,20,000 నగదు, తదితర వస్తువులను స్వాధీనం చేసుకున్నారు. డీసీపీపీ రాధాకిషన్ రావు వివరాల ప్రకారం లంగర్‌హౌజ్‌కు చెందిన సయ్యద్ బిలాల్, సయ్యద్ ఖాదర్ సోదరులిద్దరూ సులువుగా డబ్బులు సంపాదించాలని నిర్ణయించుకున్నారు. ఇందులో భాగంగా మాసబ్‌ట్యాంక్‌లోని సిల్వర్ ఓక్స్ అపార్టుమెంట్‌లో 'రెస్టో లాంజ్ కేఫ్'పేరుతో హుక్కా సెంటర్‌ను ప్రారంభించారు. నిబంధనలకు విరుద్ధంగా కొనసాగుతున్న హుక్కా సెంటర్‌లో ఫ్లేవర్స్‌లో మిక్స్‌చేసి కస్టమర్లకు అందిస్తున్నారు. సమాచారం అందుకున్న టాస్క్‌ఫోర్స్ పోలీసులు ఇద్దరు నిందితులను అరెస్టు చేశారు. తదుపరి విచారణ కోసం హుమాయూన్ నగర్ పోలీసులకు అప్పగించారు. ఈ కార్యక్రమంలో ఇన్‌స్పెక్టర్ ఎండీ ఖలీల్ పాషా, ఎస్ఐలు ఎండీ ముజాఫర్ అలీ తదితరులు పాల్గొన్నారు.

ది లాంచ్ ఆఫ్ మదర్ ఇండియా ప్రోగ్రామ్

నవతెలంగాణ- హైదరాబాద్

మే 14న మదర్స్ డే సందర్భంగా దుబాయ్ లోని ప్రతిష్టాత్మక అర్మానీ హోటల్, బుర్జ్ ఖలీఫాలో మదర్ ఇండియా ప్రోగ్రాం ప్రారంభోత్సవ కార్యక్రమం జరిగింది. భారతదేశం, యూఏఈ, సౌదీ అరేబియా, యునైటెడ్ కింగ్డమ్, జపాన్ల నుండి ఇతర వ్యాపారవేత్తలు, ప్రతినిధుల్లో సబిహా షేక్, లలిత్ రాజ్ పండిట్, సలేహ్ షావ్ల్ అల్ యామి, డాన్ లుండి క్విస్టతో సహా గౌరవప్రదమైన ప్రతినిధులు హాజరైన ఈ కార్యక్రమం అద్భుతమైన విజయాన్ని సాధించింది. వారు ఈ కార్యక్రమానికి రావడం దీని ప్రాముఖ్యతను మరింత పెంచింది, మదర్ ఇండియా కార్యక్రమా నికి విస్తృత మద్దతును కూడగట్టుకుంది. వ్యవస్థాపకుడు, దూరదృష్టి గల నక్కా వెంకట్ రావు మదర్ ఇండియా ప్రోగ్రామ్ వెనుక గల గొప్ప కారణాన్ని వ్యక్తం చేశారు. సాధ్య మైన అన్ని విధాలుగా తల్లులను గౌరవించడం, గుర్తించడం, మద్దతు ఇవ్వడం ద్వారా సమాజంలో సానుకూల మార్పు తీసుకురావాలని తాము లక్ష్యంగా పెట్టుకున్నామన్నారు. కార్యక్రమంలో ఒక ప్రతినిధి, అబుదులాల్ అల్హాష్మీ మాట్లాడుతూ... మదర్ ఇండియా ప్రోగ్రామ్ ఒక గొప్ప ప్రయత్నం, తాము మాతృమూర్తులందరి ఎనలేని కృషిని గుర్తించి, అభినందిస్తున్నామన్నారు.

క్యూ నెట్ బాధితులను ప్రభుత్వమే ఆదుకోవాలి



నవతెలంగాణ-హిమాయత్‌నగర్

ఉద్యోగాలు కల్పిస్తామని నిరుద్యోగులకు మాయమాటలు చెప్పి రూ.కోట్లు దోచుకున్న 'క్యూ నెట్' సంస్థ బాధితులను ప్రభుత్వమే ఆదుకోవాలని ఆమ్ ఆద్మీ రాష్ట్ర కోర్ కమిటీ సభ్యులు డాక్టర్ దిడ్డి సుధాకర్ డిమాండ్ చేశారు. దిడ్డి సుధాకర్ వందలాది మంది క్యూ నెట్ బాధితులతో కలసి విహాన్ డైరెక్ట్ సెల్లింగ్ ప్రైవేట్ లిమిటెడ్ (క్యూ నెట్) సంస్థపై కఠిన చర్యలు తీసుకుని, ఉద్యోగాల కోసం బాధితులు పెట్టిన పెట్టుబడి తిరిగి ఇప్పించాలని కోరుతూ గురువారం బషీర్‌బాగ్ పాత పోలీస్ కమీషనర్ ఆఫీస్‌లో ఉన్న సెంట్రల్ క్రైమ్ స్టేషన్‌లో ఫిర్యాదు చేసేందుకు వచ్చారు. ఆర్థిక నేరాలు చూసే పోలీస్ అధికారి సెలవులో ఉన్నారనీ, సోమవారం వచ్చి ఫిర్యాదు చేయాలని ఇతర పోలీసు అధికారులు సూచించడంతో వెనుతిరిగారు. ఈ సందర్భంగా దిడ్డి సుధాకర్ మీడియాతో మాట్లాడుతూ మల్టీలెవల్ మార్కెటింగ్ పేరుతో తమ వెబ్‌సైట్ల ద్వారా ఈ-కామర్స్ వ్యాపారంలో ఉద్యోగాలు ఇప్పిస్తామనే పేరుతో అమాయక నిరుద్యోగుల నుంచి రూ.కోట్లు హైదరాబాద్ లోని నాచారం, సికింద్రాబాద్, హబ్సిగూడ విహాన్ డైరెక్ట్ సెల్లింగ్ ప్రైవేట్ లిమిటెడ్ (క్యూ నెట్) సంస్థ బ్రాంచీలు దండుకున్నాయన్నారు. ఒక్కొక్కరి దగ్గరి నుంచి రూ.లక్ష నుంచి రూ.3లక్షలు వసూలు చేశారని చెప్పారు. నిరుద్యోగ యువతను లక్ష్యంగా చేసుకుని రూ.కోట్లు వసూలు చేసి భారీ కుంభకోణానికి పాల్పడిందన్నారు. నిరుద్యోగులకు మాయమాటలు చెప్పి వారిని బుట్టలో వేసుకుని వారి వద్ద నుంచి క్యూ నెట్ సంస్థ రూ.కోట్లు దోచుకుంటున్నట్టుగా ప్రభుత్వం, పోలీసులు గుర్తించినా ఎందుకు కఠిన చర్యలు తీసుకోవడం లేదని ప్రశ్నించారు. క్యూ నెట్ బారిన పడిన పేద, మధ్య తరగతి కుటుంబాలు అనేక ఇబ్బందులు పడుతున్నాయనీ, రాష్ట్ర ప్రభుత్వం ఈ విషయంలో వెంటనే స్పందించి క్యూ నెట్ యాజమాన్యంపై కఠిన చర్యలు తీసుకుని బాధితులకు వారి డబ్బులను తిరిగి ఇప్పించాలని కోరారు. క్యూ నెట్ బాధితులకు ప్రభుత్వం న్యాయం చేసేంత వరకు భవిష్యత్తులో వివిధ రూపాల్లో పోరాటాలు నిర్వహిస్తామని హెచ్చరించారు. తమకు న్యాయం జరిగే వరకు భవిష్యత్తులో జరిగే పోరాటాలకు నాయకత్వం వహించాలనీ, ఈ సందర్భంగా క్యూ నెట్ బాధితులు డాక్టర్ దిడ్డి సుధాకర్‌కు వినతి పత్రం సమర్పించగా అఆయన స్పందించి, వారికి న్యాయం జరిగే వరకు నిర్వహించే పోరాటాలకు సారథ్యం వహిస్తానని హామీనిచ్చారు.

రవాణా రంగ కార్మికులకు ప్రత్యేక సంక్షేమ బోర్డు ఏర్పాటు చేయాలి

నవతెలంగాణ-హిమాయత్‌నగర్



రవాణా రంగ కార్మికుల అభివృద్ధి, సంక్షేమం కోసం ప్రత్యేక సంక్షేమ బోర్డు ఏర్పాటు చేయాలని ఏఐటీయూసీ రాష్ట్ర కార్యదర్శి, తెలంగాణ ఆటో రిక్షా డ్రైవర్స్ యూనియన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బి.వెంకటేశం డిమాండ్ చేశారు. గురువారం హిమాయత్‌నగర్‌లోని ఎస్.సత్యనారాయణరెడ్డి భవన్‌లో యూనియన్ హైదరాబాద్ జిల్లా నిర్మాణ మహాసభ కొమురరెల్లి బాబు అధ్యక్షతన నిర్వహించారు. ఈ సందర్భంగా బి.వెంకటేశం మాట్లాడుతూ తక్కువ ఆదాయం, దుర్భరమైన జీవితాలు, అధికారుల నుంచి వేధింపులు, ఆరోగ్య సమస్యలు, సామాజిక భద్రత లేకపోవడం, రోడ్లపై అసురక్షిత భావన వంటి అనేక సవాళ్లను రవాణా రంగ కార్మికులు ఎదుర్కుంటున్నారనీ, రాష్ట్ర ప్రభుత్వం వెంటనే స్పందించి రవాణా రంగ కార్మికుల సంక్షేమం కోసం ప్రత్యేక సంక్షేమ బోర్డును ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు. తెలంగాణ మలిదశ ఉద్యమంలో అనేక పోరాటాలు నిర్వహించి, ఆటో డ్రైవర్లు చురుకైన పాత్ర పోషించారనీ, ప్రత్యేక రాష్ట్రం ఏర్పడ్డాక సీఎం కేసీఆర్ ప్రభుత్వం ఆటో డ్రైవర్ల సమస్యలు పరిష్కరించడంపై నిర్లక్ష్యం వహిస్తుందన్నారు. తొమ్మిదేండ్లుగా ఒక్కసారి కూడా ఆటో మీటర్ చార్జీలు పెంచలేదనీ, పెట్రోల్, డీజిల్, గ్యాస్, నిత్యావసర వస్తువుల ధరలు మాత్రం వంద శాతం పెరిగాయన్నారు. కొత్త ఆటో పర్మిట్లను జారీ చేయకపోవడం వల్ల నిరుద్యోగం పెరిగిపోతుందన్నారు. రోజు రోజుకూ పెరిగిపోతున్న జనాభా రవాణా అవసరాలు తీర్చడంలో ఆటో కార్మికులు సమాజంలో కీలకపాత్ర పోషిస్తున్నారని అందుకు ప్రభుత్వం వారిని గుర్తించాలని కోరారు. సీఎం కేసీఆర్ ఈ విషయంలో వెంటనే స్పందించి ఆటో మీటర్ చార్జీలు కనీసం రూ.20 నుంచి రూ.40 వరకు కిలోమీటర్ కు రూ.20 పెంచాలనీ, కొత్త ఆటో పర్మిట్‌లను జారీ చేయాలనీ, పీఎఫ్, ఇన్సూరెన్సు సౌకర్యాలు కల్పించాలని విజ్ఞప్తి చేశారు. దళితులకు దళిత బంధు ఇస్తున్నట్టుగా చాలా మంది ఎస్సీ, ఎస్టీ, బీసీలుగా ఉన్న లైసెన్స్ కలిగిన ప్రతి ఆటో డ్రైవర్లకు 'ఆటో బంధు' అమలు చేయాలని కోరారు. ప్రమాదంలో చనిపోయిన ఆటో కార్మికులకు రూ.10 లక్షల నష్టపరిహారం చెల్లించాలనీ, సహజ మరణాలకు రూ.2 లక్షలు ఇవ్వాలని డిమాండ్ చేశారు. రోడ్డు భద్రత పేరుతో దేశ ప్రజలను దోచుకోవడానికి నూతన మోటార్ వాహన సవరణ చట్టం కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం తీసుకవచ్చిందనీ, మోడీ ప్రభుత్వం తన మూర్ఖపు ఆలోచనలతో తీసుకువచ్చిన చట్టాలన్నీ ప్రజా వ్యతిరేక చట్టాలే అన్నారు. రవాణా రంగ కార్మికులతో సహా సామాన్య ప్రజలను దోచుకోవడానికి తీసుకువచ్చిన మోటారు వాహన చట్టాన్ని వెంటనే రద్దు చేయాలని డిమాండ్ చేశారు. దశాబ్ద కాలం నుంచి పెండింగ్‌లో ఉన్న ఆటో డ్రైవర్ల సమస్యలు పరిష్కరానికి పెద్దఎత్తున పోరాటాలు నిర్వహించాల్సిన అవసరముందనీ, పోరాటంతోనే సమస్యలు పరిష్కారమవుతాయని పేర్కొన్నారు. మహాసభలో ఏఐటీయూసీ హైదరాబాద్ జిల్లా ప్రధాన కార్యదర్శి కమతం యాదగిరి, యూనియన్ జిల్లా నేతలు ఎ.బిక్షపతి యాదవ్, ఎండి.ఒమర్‌ఖాన్, భైరగోని రాజు గౌడ్, సిహెచ్.జంగయ్య, ఎండి.ఫరూక్, ఎస్.కె.లతీఫ్, తదితరులు పాల్గొన్నారు.

వాక్‌వే స్టోర్‌లో నూతన కలెక్షన్ విడుదల

నవతెలంగాణ- హైదరాబాద్

మెట్రో బ్రాండ్స్ లిమిటెడ్కు చెందిన రోజువారీ ఫాస్ట్ ఫ్యాషన్ ఫుట్వేర్ బ్రాండ్, వాక్‌వే హైదరాబాద్ లోని శరత్ సిటీ క్యాపిటల్ మాల్ స్టోర్లో తన తాజా కలెక్షన్ ఆవిష్కరించింది. తమిళం, తెలుగు, కన్నడ సినిమాల్లో తన ఆకర్షణీయమైన నటనతో దక్షిణ భారత చిత్ర పరిశ్రమలో తనకంటూ ఒక గుర్తింపు తెచ్చుకున్న హెబ్బా పటేల్ ఈ ఆవిష్కరణ కార్యక్రమానికి హాజరయ్యారు. ఈ సందర్భంగా వాక్‌వే కలెక్షన్ పై తనకున్న ప్రేమ గురించి హెబ్బా మాట్లాడుతూ... తాను ఎల్లప్పుడూ ఖచ్చితమైన పాదరక్షల కోసం వెతుకుతూ ఉంటానన్నారు. వాక్‌వే తనను ఆకట్టుకోవడంలో ఎప్పుడూ విఫలం కాదన్నారు. ప్రతి జత స్టైలిష్, సౌకర్యవంతంగా, సరసమైనదిగా కనిపిస్తుందన్నారు. వినియోగ దారులు కేవలం ఒక జతను కలిగి ఉండకుండా అనేక జతల షులను తీసుకోవచ్చున్నారు.

ముఖ్యమంత్రి సహాయనిధి పేదలకు కొండంత భరోసా

- ముషీరాబాద్ ఎమ్మెల్యే ముఠా గోపాల్

నవతెలంగాణ-అడిక్‌మెట్



ముఖ్యమంత్రి సహాయ నిధి పేదలకు కొండంత భరోసానిస్తుందని ముషీరాబాద్ ఎమ్మెల్యే ముఠా గోపాల్ అన్నారు. గురువారం గాంధీనగర్ డివిజన్ ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ముషీరాబాద్ నియోజకవర్గంలోని వివిధ డివిజన్‌లకు చెందిన 14 మంది లబ్దిదారులకు రూ.5,93,500 సీఎం సహాయనిధి చెక్కులను అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ సీఎం సహాయ నిధి ద్వారా నిరుపేదలకు ఎంతోమందికి ఆర్థికంగా చేయూత అందుతుందన్నారు. ముఖ్యమంత్రి సహాయ నిధిని పేదలు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. కార్యక్రమంలో యువ నాయకులు ముఠా జైసింహ, సీనియర్ నాయకులు ముఠా పద్మ నరేష్, కవాడిగూడ డివిజన్ అధ్యక్షులు శ్యామ్ యాదవ్, శ్రీధర్, శ్రీనివాస్ గుప్తా, పో తుల శ్రీకాంత్, రాజ శేఖర్ గౌడ్, పున్నా సత్యనారాయణ, పాల్గొన్నారు.



లబ్దిదారులకు 'డబుల్' ఇండ్లు పంపిణీ

నవతెలంగాణ-జూబ్లీహిల్స్

జూబ్లీహిల్స్ నియోజకవర్గం, రహమత్‌నగర్ డివిజన్ కమలానగర్ బస్తీలో రెండు బ్లాక్‌లలో 210 డబుల్ బెడ్ రూమ్ ఇండ్లను పూర్తి చేసి, 102 మందికి లాటరీ పద్ధతిలో ఇండ్లను కేటాయించి పట్టాలను, ఇంటి తాళాలను మంత్రి తలసాని శ్రీనివాస్ యాదవ్, జూబ్లీహిల్స్ ఎమ్మెల్యే మాగంటి గోపీనాథ్, ఎమ్మెల్సీ వాణీదేవి మొదట ఐదుగురు లబ్దిదారులకు అందజేశారు. ఆ తర్వాత ఆర్డీవో వసంత, ఖైరతాబాద్ ఎమ్మార్వో అధికారులు లబ్దిదారులకు అందరికీ పట్టాలు, ఇంటి తాళాలు అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ డబల్ బెడ్ రూమ్ ఇండ్లు ఇస్తామని చెప్పి కొంతమంది నాయకులు లబ్దిదారుల వద్ద రూ.లక్షలు బాండ్లు రాయించి తీసుకున్నట్టు ఎమ్మెల్యేకు ఫిర్యాదు చేశారనీ, అందులో ముగ్గురిని ఉదయమే జూబ్లీహిల్స్ పోలీస్ స్టేషన్‌లో నిర్బంధించామని తెలిపారు. వారిపై చర్యలు తీసుకుని వారు తీసుకున్న డబ్బులను తిరిగి ఇప్పిస్తానని వాగ్దానం చేశారు. ఎవరూ డబుల్ బెడ్‌రూతుం ఇండ్ల కోసం డబ్బులు ఇవ్వద్దనీ, ఎవరైనా ఇచ్చి మోసపోతే దృష్టికి తీసుకొస్తే న్యాయం చేస్తానని తెలిపారు. తప్పు చేసిన వారి పై కఠిన చర్యలు తీసుకుంటానని తెలిపారు ఇండ్ల ప్రారంభోత్సవానికి ముందే అక్కడ ఏర్పాటు చేసిన ఫ్లెక్సీలో ఇద్దరి ఫోటోలు ఎందుకు పెట్టించావని కార్పొరేటర్ సిఎన్ రెడ్డిపై దుర్భాషలాడి బూతులు తిట్టారు. ఫ్లెక్సీ పై ఉన్న ఇద్దరు నాయకుల ఫోటోలను కత్తెరతో కత్తిరించి తొలగించారు..అనేకమంది సమక్షంలో ఈ విధంగా తిట్టినందుకు స్టేజీ వద్దకు కూడా రానని ఇతర కార్పొరేటర్లు బతిమలాడినా కూడా సి.యన్.రెడ్డి తిరస్కరించాడు. ఆ తర్వాత మంత్రి తలసాని రాగానే మంత్రితోపాటు స్టేజ్ వద్దకు వెళ్లి నిల్చున్నాడు. కార్యక్రమం అయిపోయిన తర్వాత ఎమ్మెల్యే తన వాహనంలో బయలుదేరుటకు కారు వద్దకు రాగానే, నేను ఏ తప్పు చేయలేదనీ, ఫ్లెక్సీ పై ఫోటోలు వేయవద్దని నాకు ఎవరు చెప్పలేదనీ, అది తన తప్పుకాదనీ, ఒకవేళ నేను తప్పు చేసినా కూడా, మీరు ఇంత మందిలో కార్పొరేటరైన నన్ను నోటికి వచ్చినట్టు బూతులు తిట్టడం మంచి పద్ధతి కాదన్నారు. కార్పొరేటర్ అనుచరులు కూడా ఎమ్మెల్యే పీఏతో వాదనకు దిగారు. అక్కడే ఉన్న జూబ్లీహిల్స్ ఇన్‌స్పెక్టర్ రాజశేఖర్ రెడ్డి, ఎస్సై నాయుడు జోక్యం చేసుకుని కార్పొరేటర్ అనుచరులను, కార్పొరేటర్‌ను పక్కకు తీసుకెళ్లగానే ఎమ్మెల్యే వెళ్ళిపోయాడు. ఈ కార్యక్రమంలో యూసుఫ్ గూడ కార్పొరేటర్ రాజకుమార్ పటేల్, వెంగళ రావు నగర్ కార్పొరేటర్ దేదీప్య రావు, స్థానిక నాయకులు పాల్గొన్నారు.

రాజకీయ అవకాశం కోసం దేవుళ్లను వాడుకుంటారా?



నవతెలంగాణ-బంజారాహిల్స్

రాజకీయ అవసరాల కోసం దేవుళ్లను వాడుకోవడం ప్రతి ఒక్కరికీ ఫ్యాషన్ అయిపోయిందని శ్రీకృష్ణ జేఏసీ కమిటీ సభ్యులు అన్నారు. గురువారం సోమాజిగూడ ప్రెస్ క్లబ్‌లో ఏర్పాటు చేసిన జాయింట్ కమిటీ సమావేశంలో మాజీ మంత్రి కృష్ణ యాదవ్, ప్రముఖ నటి కరాటే కల్యాణి, ప్రభాకర్ యాదవ్, ఇస్కాన్ టెంపుల్ రమణ, వీహెచ్‌పీ కృష్ణారెడ్డి, యాదవ హక్కుల పోరాట సమితి నాయకులు శ్రీశైలం యాదవ్, నాగరాజు, భారత యాదవ సమితి రమేష్ శ్రీనివాస్ యాదవ్, తదితరులు మాట్లాడారు. రాజకీయ అవకాశాల కోసం కులాలు, మతాలను వాడుకుంటే దేవుళ్లను వాడుకోవడం సరైన పద్ధతి కాదన్నారు. శ్రీకృష్ణుడు సర్వాంతర్యామి ఆయనకు ఒక వ్యక్తిని పోల్చి విగ్రహాలు కట్టడం సరైన విధానం కాదన్నారు. వ్యక్తి మహోన్నతమైన ఎన్టీఆర్ అంటే అందరికీ అభిమానం అనీ, ఆయన ముఖచిత్రాన్ని మాత్రమే విగ్రహం రూపంలో ప్రతిష్టించాలనీ, దానికన్నా పెద్ద విగ్రహం కట్టినా తప్పు లేదనీ, దానికి తమ వంతు సహకారం ఎల్లప్పుడూ ఉంటుందని తెలిపారు. హైకోర్టు ఖమ్మంలో నిర్మిస్తున్న ఈ విగ్రహ విషయంలో చొరవ తీసుకుని స్టే విధించడం పట్ల సభ్యులు హర్షం వ్యక్తం చేశారు. తమ పోరాటానికి రాష్ట్ర మంత్రి తలసాని శ్రీనివాస్ యాదవ్ ప్రత్యక్షంగా పరోక్షంగా సహకారం అందించాలని కోరారు.

జనరల్ ఇంగ్లీష్ పుస్తకావిష్కరణకు విశేష స్పందన



నవతెలంగాణ-ఓయూ

ఓయూలో గురువారం జనరల్ ఇంగ్లీష్ పుస్తకాన్ని ఆర్ట్స్ కళాశాల ప్రిన్సిపాల్ ప్రొ.చింత గణేష్, టీఎస్పీఎస్సీ, పోటీ పరీక్షల్లో వచ్చే జనరల్ ఇంగ్లీష్ పైన ఉమ్మడి తెలుగు రాష్ట్రాల స్టేట్ ఫేమ్ కుంచం వెంకన్నతో రాయబడిన జనరల్ ఇంగ్లీష్ పుస్తక ఆవిష్కరణ ఉస్మానియా యూనివర్సిటీ ప్రధాన లైబ్రరీలో ఓయూ జేఏసీ అధ్యక్షుడు డా. ఎల్చల దత్తాత్రేయ అధ్యక్షతన నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రొ.గణేష్ మాట్లాడుతూ ప్రపంచంలో ఎక్కడికి వెళ్లినా ఆంగ్లం ప్రాధాన్యం పెరిగిందన్నారు. ఆంగ్ల భాషలో ప్రవీణులకు ప్రపంచ స్థాయి ఉద్యోగాలు సైతం వస్తున్నాయన్నారు. పోటీ పరీక్షల్లో పెరిగిన ఆంగ్ల ప్రాధాన్యత దృష్ట్యా వెంకన్న ఈ పుస్తకాన్ని రాయడం చాలా సంతోషం అని కొనియాడారు. పుస్తక రచయిత డా.కుంచం వెంకన్న మాట్లాడుతూ టీఎస్పీఎస్సీ తో పాటు గురుకుల డీఎస్సీ అన్ని పోటీ పరీక్షల్లో ఆంగ్లానికి సంబంధించిన ప్రశ్నలకు సులువుగా జవాబులు రాసే విధంగా విశ్లేషణాత్మకంగా అన్ని అంశాలపై అవగాహనతో రాసిన ఈ పుస్తకం ప్రతి నిరుద్యోగి చదివి ఆంగ్లం ప్రశ్నలకు తప్పులు లేకుండా జవాబులు రాసి విజయం సాధించాలని విజ్ఞప్తి చేశారు. పోటీ పరీక్షల్లో వస్తున్న జనరల్ స్టడీస్ ప్రశ్నలపై నిపుణులు డా.రియాజ్ డా.ముసవీర్ అలీతో అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో ఓయూ గ్రంథాలయ అధిపతి ప్రొ.చక్రవర్తి, టీఎస్ఎఫ్ అధ్యక్షులు జంపాల రాజేష్, డా.శ్రీనివాస్ ఓయూ పరిశోధక విద్యార్థులు తిరుపతి, సురేష్ నాయక్, పోటీ పరీక్షలకు సన్నద్ధం అవుతున్న విద్యార్థులు పాల్గొన్నారు.

చట్టసభల్లో న్యాయవాదుల రక్షణ చట్టం వెంటనే అమలు చేయాలి

నవతెలంగాణ-అడిక్‌మెట్



చట్టసభల్లో న్యాయవాదుల రక్షణ చట్టం వెంటనే అమలు చేయాలని తెలంగాణ రాష్ట్ర న్యాయవాదులు నాయకులు హైకోర్టు న్యాయవాది, సామాజిక కార్యకర్త బాలాజీ డిమాండ్ చేశారు. గురువారం ఇందిరాపార్క్ ధర్నాచౌక్ వద్ద న్యాయవాదులు ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా బాలాజీ మాట్లాడుతూ న్యాయవాదులకు రక్షణ లేకుండా పోయిందన్నారు. న్యాయవాదులపై విచక్షణ రహితంగా దాడులకు పాల్పడుతున్నప్పటికీ రాష్ట్ర ప్రభుత్వం నిమ్మకు నీరెత్తనట్టు వ్యవహరిస్తుందన్నారు. రాష్ట్రంలో న్యాయవాదులపై జరుగుతున్న దాడుల పై సీఎం కేసీఆర్ స్పందించాలని కోరారు. చట్టసభల్లో న్యాయవాదుల రక్షణ చట్టం వెంటనే అమలు చేయాలని డిమాండ్ చేశారు. నూతనంగా న్యాయవాద వృత్తిని అభ్యసించే వారికి స్టైఫండ్, వృద్ధాప్య రిటైర్డ్ న్యాయవాదులకు పెన్షన్ అందించాలన్నారు. సుప్రీంకోర్టు హైకోర్టు జూనియర్ కోర్టులలో ఏసీ లతో సహా సమాన భద్రత, పరిశుభ్రమైన పరిస్థితులు కల్పించాలని కోరారు. ఈ ధర్నాలో న్యాయవాదులు అశోక్, పోతురాజు, సమీనా తస్కీన్, నాగరాజు, వెంకట రమణ యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

4కే ఇస్మార్ట్ యూహెచ్ డీ టీ - వీని లాంచ్ చేసిన శాంసంగ్

నవతెలంగాణ- హైదరాబాద్

భారతదేశపు అతిపెద్ద వినియోగదారు ఎలక్ట్రానిక్స్ బ్రాండ్ అయిన శాంసంగ్ అధునాతన సాంకేతికత, అందుబాటు ధరల కలయికను పురస్కరించుకుని భారతదేశంలో క్రిస్టల్ 4కే ఇస్మార్ట్ యూహెచ్ టీవీల కొత్త శ్రేణిని ప్రకటించింది. కామ్ ఆన్బోర్డింగ్ ఐఓటీ -హబ్, బ్రైట్నెస్ సర్దుబాటు కోసం ఐఓటీ సెన్సార్, స్లిమ్ఫిట్ కెమెరాతో వీడియో కాలింగ్ వంటి ఫ్లాగ్ షిప్ టీవీ ఫీచర్లతో ఈ శ్రేణి వస్తుంది. ఇది ఒక బిలియన్ నిజమైన రంగులతో అసమానమైన దృశ్యమాన అనుభవాన్ని అందిస్తుంది. లీనమయ్యే హోమ్ ఎంటర్టైన్మెంట్ అనుభవాన్ని అందించ డానికి వినూత్నమైన స్మార్ట్ ఫీచర్లతో క్రిస్టల్-క్లియర్ పిక్చర్ క్వాలిటీని మిళితం చేస్తుంది. అమెజాన్, ఫ్లిప్కార్ట్, శాంసంగ్ షాప్ వంటి ఆన్లైన్ ప్లాట్ఫారమ్లలో అందుబాటులో ఉంది. బడ్జెట్‌లో సరికొత్త టీవీ ఆవిష్కరణను అనుభవించాలనుకునే వినియోగదారుల కోసం కొత్త శ్రేణి సరైన కొనుగోలు. రూ.33,990తో ప్రారంభమయ్యే కొత్త శ్రేణి, క్రిస్టల్ ప్రాసెసర్ 4కే తో వినియోగదారుల కంటెంట్ వీక్షణ అనుభవాన్ని మెరుగుపరచడానికి రూపొందించబడింది.

ఇది తక్కువ రిజల్యూషన్ కంటెంట్ను పెంచగలదు. మెస్మరైజింగ్ డిస్ప్లే, ఆకర్షణీయ మైన ధ్వని, స్మార్ట్ ఫీచర్ అద్భుతమైన మిశ్రమంతో రంగులను మెరుగుపరచగలదు. ఇవి కాకుండా, లీనమయ్యే వీక్షణ అనుభవం కోసం మెరుగైన చిత్ర పనితీరు కోసం పెద్ద శ్రేణి రంగులను వ్యక్తీకరించడానికి పెర్కలర్ టీవీని అనుమ తిస్తుంది. వీడియో కాల్స్ కుటుంబం, సహోద్యోగులతో కనెక్ట్ అయ్యేందుకు ఆధునిక అవసరాలకు అనుగుణంగా, నూతన శ్రేణి క్రిస్టల్ 4కె ఐస్మార్ట్ యుహెచ్ టీ వీలు స్లిమ్ఫిట్ క్యామ్ వీడియో కాలింగ్ ఫీచర్ అందుబాటులోకి వచ్చాయి. టీవీ రూపకల్పన లేదా వీక్షణ అనుభవాన్ని రాజీపడకుండా అటాచ్ చేయగల సులభమైన స్లిమ్ఫిట్ క్యామ్ (టీవీ వెబ్క్యామ్)తో టీవీ (స్క్రీన్) వినియోగదారులు వీడియో: కాలింగ్ లేదా వెబ్ కాన్ఫరెన్సును ఆస్వాదించవచ్చు. కొత్త లైనప్ కామ్ ఆన్బోర్డింగ్ ఫీచర్ ఇన్-బిల్ట్ ఐఓటీ హబ్తో వస్తుంది. బ్రైట్నెస్సు ఆటోమేటిక్గా సర్దుబాటు చేసేందుకు ఐఓటీ-ఎనేబుల్డ్ సెన్సార్లను కలిగి ఉంది. కామ్ ఆన్బోర్డింగ్ కేవలం శాంసంగ్ పరికరాలను మాత్రమే కాకుండా థర్డ్ పార్టీ ఉపకరణాలు, వేగవంతమైన ఆ నెక్షన్ల కోసం ఐఓటీ పరికరాలను సులభంగా నియంత్రించేందుకు పరికరాలను సజావుగా సమకాలీకరిస్తుంది.

'అక్రమ నిర్మాణాలు చేపడితే ఉపేక్షించేది లేదు'



నవతెలంగాణ-దుండిగల్

దుండిగల్ మున్సిపాల్టీ సర్వేనెంబర్ 119 పరిధిలో అక్రమ నిర్మాణం చేపట్టడంతో విషయం తెలుసుకున్న దుండిగల్ ఎమ్మార్వో పద్మప్రియ ఆదేశాలతో ఆర్ఐ శ్రీలక్ష్మి వెంటనే చర్యలు చేపట్టారు. మండల పరిధిలోని ప్రభుత్వ స్థలంలో నిర్మాణాన్ని కూల్చి వేయించారు. ఈ సందర్భంగా ఎమ్మార్వో మాట్లాడుతూ ప్రభుత్వ స్థలాలలో నిర్మాణాలపై ఫిర్యాదులు వస్తే వెంటనే స్పందించి చర్యలు తీసుకుంటామని, ప్రభుత్వ స్థలాల్లో నిర్మాణాలు చేస్తే ఉపేక్షించబోమని హెచ్చరించారు. ప్రజలు మోసపోవద్దని తెలిపారు.

ప్రగతి యాత్రలో 62వ రోజు ఎమ్మెల్యే కేపీ వివేకానంద్ పర్యటన



నవతెలంగాణ-కుత్బుల్లాపూర్

సుభాష్ నగర్ 130 డివిజన్ పరిధిలోని గణేష్ సొసైటీ ,గంపల బస్తీలలో "ప్రగతి యాత్ర"లో భాగంగా 62వ రోజు ఎమ్మెల్యే కేపీ వివేకానంద్ పర్యటించి అభివృద్ధి పనులను పరిశీలించారు. తమ ప్రాంతం అభివృద్ధికి నిధుల కొరత లేకుండా మెరుగైన వసతులు కల్పించినందుకు ఎమ్మెల్యేకి ప్రజలు ఘన స్వాగతం పలికారు. అనంతరం మిగిలిన పనులు తెలుసుకొని అక్కడే ఉన్న అధికారులకు ఎమ్మెల్యే ఆదేశాలిచ్చారు. మాజీ కౌన్సిలర్ బొబ్బ రంగారావు. బీఆర్ఎస్ డివిజన్ అధ్యక్షులు పోలే శ్రీకాంత్ , సీనియర్ నాయకులు చంద్రశేఖర రావు, అడప శేషు, ఇస్మాయిల్, పద్మజ రెడ్డి, పందిరి యాదగిరి, పద్మలత రెడ్డి, శ్రీనివాస రాజు, దుర్గారావు, భద్రయ్య ,వెంకటరెడ్డి ,బసవ రాజు, నవాజ్ ,రషీద్, అడప శేషు , సురేష్, లక్ష్మి, కాలనీ ప్రజలు పాల్గొన్నారు.

పేదల గూడు చెదిరే.. గుండె పగిలే..

- భూకబ్జాదారుల చేతుల్లో సమిధలవుతున్న అమాయక ప్రజలు
- సుమారు 500 అక్రమ నిర్మాణాలకు పైగా కూల్చివేతలు
- ప్రభుత్వ భూములు మింగేస్తున్న భూబకాసురులు
- చూసి చూడనట్టు వ్యవహరిస్తున్న అధికారులు, వత్తాసు పలుకుతున్న ప్రజాప్రతినిధులు



నవతెలంగాణ-జగద్గిరిగుట్ట

మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా, కుత్బుల్లాపూర్ నియోజకవర్గం, కుత్బుల్లాపూర్ మండల రెవెన్యూ పరిధిలో అక్రమ నిర్మాణాలను అధికారులు కూల్చివేయడంతో పేదలు రోడ్డున పడ్డారు. తక్కువ ధరకు స్థలాలు ఇస్తామని దళారులు నమ్మబలకడంతో పేదలు తమ బంగారం తాకట్టు పెట్టి ఇండ్లు కట్టుకున్నారు. అయితే అవి అక్రమ నిర్మాణాలు అంటూ తాజాగా అధికారులు నేలమట్టం చేశారు.

కుత్బుల్లాపూర్ నియోజకవర్గం, కుత్బుల్లాపూర్ మండల రెవెన్యూ పరిధి ,గాజుల రామారం, జగద్గిరి గుట్ట డివిజన్‌ల పరిధి లోని ప్రభుత్వ ఖాళీ స్థలాలు భూకబ్జాదా రులకు, అక్రమార్కులకు బంగారు బాతు గుడ్డుగా మారింది. గాజుల రామారం డివిజన్ పరిధి దేవేందర్ నగర్ కైసర్ నగర్ ,గాలి పోచమ్మ బస్తీ పాటు సర్వేనెంబర్ 348/1 జగద్గిరిగుట్ట డివి జన్ పరిధి శ్రీ లక్ష్మీ వెంకటేశ్వర స్వామి ఆలయం పరిసర ప్రాంతా ల్లోని ప్రభుత్వ భూములు హారతి కర్పూరంల మింగేస్తున్నారు. ఖాళీ స్థలాలు కనిపిస్తే చాలు పాగా వేసి పేదల నుంచి లక్షల్లో వసూలు చేసి జేబులు నింపుకుంటున్నారు . ఈ తంతు ప్రజా అధికారుల ,ప్రతిని ధుల కనుసన్నలలో జరుగుతుందని సర్వత్ర ఆరోపణలు వినిపిస్తు న్నాయి. ప్రజా ప్రతినిధులు ,అధికారులు అక్రమార్కుల నుంచి చేతివాటం ప్రదర్శిస్తున్నారని బహిరంగంగా ఆరోపణలు వినిపిస్తు న్నాయి. దీనికి పేదలే సమిధలుగా మారి రోడ్డున పడు తున్నారు . ఇది ఇలా ఉండగా సర్వే నెంబరు 342, 329 ,307, భారీగా అక్రమ నిర్మాణాలు వెలిసిన కూడా అధికారులు నిమ్మకు నీరె త్తినట్లు వ్యవహరిస్తున్నారు. కబ్జాదారులకు ప్రజా ప్రతినిధులు వత్తాసు పలుకుతుండడంతో వారి భూభాగోతం మూడు పువ్వులు, ఆరు కాయలుగా కొనసాగుతుంది. ఈ భూకబ్జాలలో అధికార పార్టీకి చెందిన నేతలే చక్రం తిప్పడం తో పాటు వారికి అండదం డలు పుష్కలంగా ఉండడంతో ఆడిందే ఆటగా పాడిందే పాటగా రాజ్యమేలుతున్నారు. కోట్లకు పడగెత్తుతున్నారు . పలు పత్రికలు రాస్తున్న వరుస కథనాలతో అధికార యంత్రాంగం పక్కా సమా చారంతో మంగళవారం ఉదయం నుంచి కూల్చివేతలకు రంగం సిద్ధం చేసింది .12 జెసిబిల సహాయంతో మూడు మండలాలకు చెందిన రెవెన్యూ సిబ్బంది తోపాటు, జగద్గిరిగుట్ట, జీడిమెట్ల, దుండిగల్ పోలీస్ స్టేషన్‌కు చెందిన సుమారు 100 మంది పోలీసు అధికారులు ,సిబ్బంది బందోబస్తు మధ్య రెవెన్యూ సిబ్బంది తో కలిసి వందలాది అక్రమ నిర్మాణాలు నేలమట్టం చేశారు .సర్వే నెంబరు 342 లో సుమారు 500, సర్వే నెంబరు 329లో ఐదు రూములను, సర్వే నెంబర్ 307లో గాలి పోచమ్మ బస్తీలో సుమారు 100 ఇండ్లను మేడ్చల్ జిల్లా ఆర్డిఓ మల్లయ్య, కుత్బుల్లాపూర్ మండల తహసిల్దార్ సంజీవరావు, నేతృత్వంలో అక్రమ నిర్మాణాలను పూర్తిగా కూల్చివేశారు. ఒక్కసారిగా కూల్చి వేతలు చేపట్టడంతో బాధితులు ఇదేమి ఖర్మ అంటూ గుండెలు బాదుకుంటూ లబోదిబో మంటూ రోదించారు. భూకబ్జాదారుల చేతిలో పూర్తిగా మోసపోయామని కన్నీటి పర్యంతమయ్యారు .కొంత మంది శాపనార్థాలు పెట్టారు. కొంతమంది అయితే సొమ్మసిల్లిపోయారు. ఆస్పత్రుల పాలయ్యారు. పిల్లాపాపలతో రోడ్డున పడ్డామని గుండెలు బాదుకున్నారు .అధికారుల తీరుపై మండిపడ్డారు ముందుగా తమకు చెప్పి ఉంటే జాగ్రత్త పడేవారిమని ఆవేదన వ్యక్తం చేశారు. కాయ కష్టం చేసుకుని పైసా పైసా కూడ పెట్టుకుని బంగారం ఇతరత్రా ఆభరణాలను తాకట్టు పెట్టామని.. తక్కువ ధరలో ఇప్పిస్తామన్న అమాయకుల బురిడీ మాటలతో మోసపోయామని ఆవేదన వ్యక్తం చేశారు. ఇలా మధ్యవర్తులు అమాయకులను బురిడి కొట్టించి ప్రభుత్వ ఖాళీ స్థలాలను అమ్మి సొమ్ము చేసుకుంటున్నారు. ఇకనైనా అధికారులు ప్రజాప్రతినిధులు పేద ప్రజలకు భద్రత , భరోసా, ఇవ్వాలని ప్రజలు కోరుతున్నారు. ఇదిలా ఉండగా కొన్ని అక్రమ నిర్మాణాలకు ఆర్ఐతో పాటు వీఆర్ఏలు సహకరించారన్న సమాచారంతో వారు ఇటీవల సస్పెండ్‌కు గురయ్యారు.



పైసా పైసా కూడబెట్టి కొనుక్కున్నాం



కూలి నాలి పని చేసుకుంటూ తక్కువ ఖర్చులో స్థలాలు ఇప్పిస్తామని దళారులు చెప్పడంతో మోసపోయి కొన్నాం. ఈ విధం గా అవుతుంద నుకోలేదు. తట్ట బుట్ట సదరుకొని వెళ్లిపొమ్మం టున్నారు. ఇప్పుడు మేము ఎక్కడికి వెళ్లాలి మాకు చావే శరణ్యం.

\- రాజమ్మ, బాధితురాలు

ప్రభుత్వ భూములు ఆక్రమిస్తే కఠిన చర్యలు



అక్రమంగా ప్రభుత్వ భూముల్లో నిర్మాణాలు చేపడుతున్నట్లు తమ దృష్టికి వస్తే కూల్చివేస్తున్నాం. ప్రభుత్వ భూముల్లో అక్రమంగా నిర్మాణాలు చేపడితే ఎంతటి వారైనా ఉపేక్షించేది లేదు. వారిపై చట్టపరమైన చర్యలు తీసుకుంటాం. ల్యాండ్ గ్రాబింగ్ కేసులు నమోదు చేస్తాం మిగిలిన అక్రమ నిర్మాణాలు గుర్తించి రెండో విడత కూల్చివేతలు చేస్తాం.

\- తహసీల్దార్ సంజీవరావు

సర్కారు నిబంధనలు కార్పొరేట్ విద్యాసంస్థలు బేఖాతర్

- వేసవి సెలవుల్లో ఇంటర్ తరగతులు
- ఎస్ఎఫ్ఐ జిల్లా అధ్యక్షుడు వెంకటేష్
- బాచుపల్లిలోని శ్రీచైతన్య గర్ల్స్ హాస్టల్ ఎదుట ఎస్ఎఫ్ఐ ఆందోళన
- డీఐఈఓకు ఎస్ఎఫ్ఐ ఫిర్యాదు



నవతెలంగాణ-సిటీబ్యూరో, మల్కాజిగిరి, కుత్బుల్లాపూర్

రాష్ట్రంలోని కార్పొరేట్ విద్యాసంస్థలు నిబంధనలకు విరుద్ధంగా వేసవి సెలవుల్లో ఇంటర్ విద్యార్థులకు తరగతులు నిర్వహించొద్దంటూ ఇంటర్‌బోర్డు ఆదేశాలు జారీ చేసిన విషయం తెలిసిందే. ఆ నిబంధనలను కార్పొరేట్ విద్యాసంస్థలు బేఖాతార్ చేస్తున్నాయి. సర్కారు రూల్స్ తుంగలో తొక్కుతూ సమ్మర్‌లో యథేచ్ఛగా క్లాసులు నిర్వహిస్తున్నాయి. ముఖ్యంగా నగరం లోని దిల్‌సుఖ్‌నగర్, హిమాయత్‌నగర్, అమీర్‌పేట్, ఎస్ఆర్ నగర్, మాదాపూర్, కూకట్ పల్లి, బాచుపల్లి వంటి ప్రాంతాల్లోని కాలేజీల్లో తరగతులు నిర్వహిస్తున్నట్టు విద్యార్థి సంఘాలు నాయకులు చెబుతుండగా.. ఈ విషయంలో కాలేజీ నారాయణ విద్యాసంస్థల యాజమాన్యం మరింత దూకుడుగా వ్యవహరి స్తున్నది. అక్రమ పద్ధతులకు పాల్పడుతున్నది. వేసవి సెలవుల్లో ఆడుతూ పాడుతూ గడపాల్సిన విద్యారు లను తరగతి గదులకే పరిమితం చేస్తూ.. వారి జీవితాలతో చెలగాటమాడుతున్నది. ఈ నెల 15 నుంచి ఇంటర్ ప్రథమ సంవత్సరం అడ్మిషన్ల ప్రక్రియ ప్రారంభమైన విషయం తెలిసిందే. కానీ నారాయణ విద్యాసంస్థలో అడ్మిషన్ల ప్రక్రియ గతేడాది డిసెంబర్ నుంచే ప్రారంభమైంది. మరోవైపు పదో తరగతి ఫలితాలు రాకముందు నుంచే ఇంటర్ ఫస్టియర్ విద్యార్థులకు తరగతులను నిర్వహిస్తుండడం గమనార్హం.



ఇంటర్ బోర్డు నిబంధనలు పాటించకుండా కార్పొరేట్ విద్యాసంస్థలు వేసవిలో క్లాసులు నిర్వహిస్తున్న నేపథ్యంలో గురువారం భారత విద్యార్థి ఫెడరేషన్(ఎస్ఎఫ్ఐ) మేడ్చల్-మల్కాజిగిరి జిల్లా అధ్యక్షుడు బ్యాగరి వెంకటేష్ ఆధ్వర్యంలో బాచుపల్లిలోని శ్రీ చైతన్య గర్ల్స్ కళాశాల ఎదుట ఆందోళన నిర్వహించారు. ఈ సందర్భంగా క్లాసులు జరుగుతున్నా చోటుకి వెళ్లి ఆయన విద్యార్థులతో మాటా డారు. హాస్టల్‌ను మూసివేసి.. విద్యార్థులకు సెలవులు ప్రకటించి వారి ఇండ్లకు పంపించేశారు. మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా ఇంటర్మీడియట్ విద్యాశాఖ అధికారులు ఇప్పటికైనా మేల్కొని ఇలాంటి కార్పొరేట్ కాలేజీలపై తక్షణమే చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. లేనిపక్షంలో భవిష్యత్తులో నిబంధనలు పాటించని విద్యాసంస్థల ఎదుట ఆందోళనలు నిర్వహిస్తామని ఆయన హెచ్చరించారు. నిబంధనలు పట్టించుకోకుండా క్లాసులు నిర్వహిస్తున్న కార్పొరేట్ కాలేజీలపై జిల్లా డీఈఐఓకు వెంకటేష్ ఫిర్యాదు చేయగా.. ఇలాంటివి భవిష్యత్తులో పునరావృతం కాకుండా చూస్తామని చెప్పారని తెలిపారు. జిల్లా ఉపాధ్యక్షుడు చంద్రకాంత్, జిల్లా కమిటీ సభ్యులు కార్తిక్, నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

'స్వచ్ఛ ఆటో టిప్పర్' సమస్యలు పరిష్కరించాలని మేయర్‌కు వినతి



నవతెలంగాణ-దుండిగల్

స్వచ్ఛ ఆటో టిప్పర్ సమస్యలు పరిష్కరించాలని కోరుతూ మేయర్ కొలన్ నీలా గోపాల్ రెడ్డి, సీనియర్ నాయకులు కొలన్ గోపాల్ రెడ్డిని గురువారం నిజాంపేట్ స్వచ్ ఆటో టిప్పర్ కార్మిక సంఘం సభ్యులు మర్యాద పూర్వకంగా కలిసి వినతి పత్రం అందజేశారు. అందుకు మేయర్ సానుకూలంగా స్పందించి తప్పకుండా వారి అవసరాలను తీర్చుతామన్నారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్లు ఇంద్రజిత్ రెడ్డి, ఆగం రాజు ముదిరాజ్, సంఘం సభ్యులు మల్లికార్జున్, గణేష్, మల్లికార్జున్, మోహన్ కమిటీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

కార్పొరేట్ ఆస్పత్రులకు ధీటుగా సర్కార్ దవాఖానాలు

- ఎమ్మెల్యే కేపీ వివేకానంద్
- బస్తీ దవాఖానాలు ప్రారంభం



నవతెలంగాణ-కుత్బుల్లాపూర్

కార్పొరేట్ దవాఖానలకు ధీటుగా సర్కార్ దవాఖానలలో వసతులను కల్పిస్తున్నామని ఎమ్మెల్యే కేపీ వివేకానంద్ అన్నారు. సుభాష్ నగర్ 130 డివిజన్ పరిధిలోని సుభాష్ నగర్‌లో నూతనంగా ఏర్పాటు చేసిన బస్తీ దవాఖానను గురువారం ఎమ్మెల్యే ముఖ్యఅతిథిగా హాజరై ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ సుభాష్ నగర్ లో దేశ నలుమూలల నుండి వచ్చి జీవనం సాగిస్తున్న అనేకమంది పేదలను దష్టిలో ఉంచుకొని వారికి మెరుగైన వైద్య సేవలు అందించాలని ఉద్దేశంతో బస్తీ దవ ఖానను అందుబాటులోనికి తీసుకువచ్చామని తెలిపారు. గతంలో ప్రభుత్వ దవాఖానాలలో వైద్యం అంటేనే భయపడే రోజులు ఉండేవని, ఇప్పుడు కార్పొరేట్ దవాఖానాలకు



ధీటుగా సకల వసతులు సదుపాయాలను సర్కార్ దవాఖానాలలో కల్పిస్తున్నామని చెప్పారు. ప్రజలలో ప్రభుత్వ వైద్యంపై బలమైన నమ్మకాన్ని ఏర్పర్చామన్నారు. ప్రజలు బస్తీ దవాఖానాలను సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

ఈ కార్యక్రమంలో డిప్యూటీ డీఎంహెచ్ఓ డాక్టర్ ఆనంద్, ఎంహెచ్ఓ నిర్మల, మాజీ కౌన్సిలర్ రంగారావు, డివిజన్ అధ్యక్షుడు పోలే శ్రీకాంత్, సీనియర్ నాయకులు చంద్రశేఖర రావు, అడప శేషు ,ఇస్మాయిల్ ,పద్మజ రెడ్డి , పద్మలత రెడ్డి, భాస్కర్ రెడ్డి, పందిరి యాదగిరి తదితరులు పాల్గొన్నారు.

జగద్గిరిగుట్టలో బస్తీ దవాఖాన ప్రారంభం

జగద్గిరిగుట్ట : జగద్గిరిగుట్ట డివిజన్ పరిధిలోని జగద్గిరిగుట్ట మోడల్ మార్కెట్ భవనంలో నూతనంగా ఏర్పాటు చేసిన బస్తీ దవాఖానను ఎమ్మెల్యే వివేకానంద్ ముఖ్య అతిథిగా పాల్గొని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రెక్కాడితే గాని డొక్కాడని పేదలు బస్తీల్లోనే నివాసం ఉంటున్నారని, వారికి ఉచితంగా వైద్య సేవలు అందించేందుకు రాష్ట్ర ప్రభుత్వం కట్టుబడి ఉందన్నారు. ఈ అవకాశాన్ని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో డీఎంహెచ్ఓ శ్రీనివాస్, డిప్యూటీ డీఎంహెచ్ఓ డాక్టర్ ఆనంద్, ఎంహెచ్ఓ నిర్మల, డాక్టర్ మమత, స్థానిక డివిజన్ బీఆర్ఎస్ అధ్యక్షుడు రుద్ర అశోక్, సీనియర్ నాయకులు సయ్యద్ రషీద్, కృష్ణ గౌడ్, వేణు యాదవ్, హజ్రత్ అలీ, బాబు గౌడ్, పాపుల్ గౌడ్, బండ మహేందర్, శశిధర్, ఎర్ర లక్ష్మయ్య, దాసు, వెంకటేష్, ప్రభాకర్, త్రివేణి తదితరులు పాల్గొన్నారు.

వ్యక్తి దారుణ హత్య..!



నవతెలంగాణ-శామీర్ పేట

ఓ వ్యక్తి దారుణ హత్యకు గురైన ఘటన శామీర్ పేట పోలీస్ స్టేషన్ పరిధిలోని మూడుచింతలపల్లి మండలం కొల్తూరు గ్రామ శివారులో గురువారం వెలుగుచూసింది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. సిద్దిపేట జిల్లా ములుగు మండలం క్షీరసాగర్ గ్రామానికి చెందిన గుడ్ల మల్లేశ్ (35) ఆటో డ్రైవరుగా జీవనం కొనసాగిస్తున్నాడు. మల్లేష్ కు ఇద్దరు కూతుళ్లు, ఒక కుమారుడు ఉన్నారు. బుధవారం రాత్రి మద్యం సేవించి ఇంటికి వచ్చిన మల్లేష్ ఫోన్ కాల్ రావడంతో బయటకు వెళ్లాడు. కొల్తూర్ గ్రామ శివారు ప్రాంతంలో రాత్రి హత్యకు గురైయ్యాడని స్థానికుల సమాచారం మేరకు సంఘటన స్థలానికి పోలీసులు చేరుకున్నారు. ఘటన స్థలాన్ని పరిశీలించి కేసు నమోదు చేసుకొని మృతదేహని పోస్టుమార్టం నిమిత్తం గాంధీ ఆస్పత్రికి తరలించారు. డాగ్ స్క్వాడ్, క్లూస్ టీమ్ ద్వారా ఆధారాలు సేకరించారు. హత్యకు గల పూర్తి వివరాలు తెలియాల్సివుంది. మృతుడిని గుర్తు తెలియని వ్యక్తులు రాయి తో లేదా ఇతర వాటితో కొట్టి చంపినట్లు పోలీసులు అనుమానం వ్యక్తం చేశారు.

నాలాల నుంచి ప్రజలకు విముక్తి ఎప్పుడు..?

- డీవైఎఫ్ఐ మేడ్చల్ జిల్లా అధ్యక్షుడు పూడూరు శ్రీకాంత్



నవతెలంగాణ - బాలానగర్

బాలానగర్ మండలంలో జీడిమెట్ల పారిశ్రామిక ప్రాంతం నుంచి రెండు నాలాలుగా వస్తూ కళ్యాణ్ నగర్, నవజీవన్ నగర్, శ్రీశ్రీ నగర్, ఫతేనగర్ ప్రాంతాల మీదుగా పారుతున్న మురుగునీరు అండర్ గ్రౌండ్ ద్వారా తీసుకెళ్లాలని డీవైఎఫ్ఐ మేడ్చల్ జిల్లా అధ్యక్షుడు పూడూరు శ్రీకాంత్ ప్రభుత్వాన్ని డిమాం డ్ చేశారు. గురువారం ఆయన మాట్లాడుతూ.. ఈ పరివాహక ప్రాంతంలో ఇరువైపుల నివసిస్తున్న ప్రజలు వాతావరణ కాలుష్య వ్యాధుల బారిన పడుతు న్నారని, పారిశ్రామిక ప్రాంతాల నుంచి వచ్చే వ్యర్థ పదార్థాలు కలుషితాలు మొత్తం ఈ కాలువ ద్వారానే ప్రవహించడం వల్లనే అనేక సమస్యలు తలెత్తుతు న్నాయన్నారు. దుర్వాసన తో నివాసితులు అనేక వ్యాధుల భారిన పడుతున్నారని చెప్పారు. దీనిని గతంలో నుంచి డీవైఎఫ్ఐ కాలుష్య నియంత్రణ బోర్డు, జీహెచ్ఎంసి అధికారుల దష్టికి స్థానిక నాయకుల దష్టికి తీసుకెళ్లినా సమస్య పరిష్కారం కాలేదన్నారు. దీనిపై గతం నుంచి డీవైఎఫ్ఐ పోరాడుతూనే ఉందని గుర్తు చేశారు. వచ్చే ఎన్నికల్లో ఈ మురికి కాలువ పనులపై రాజకీయా పార్టీలు వారి ఎన్నికల మేనిఫెస్టోలో చేర్చి అండర్ గ్రౌండ్ పైప్ లైన్ నిర్మించాలని డిమాండ్ చేశారు. అనంతరం డివైఎఫ్ఐ జిల్లా ఉపాధ్యక్షుడు చైతన్య రెడ్డి మాట్లాడుతూ అండర్ డ్రయినేజీ వ్యవస్థను ఏర్పాటు చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో నాయకులు కార్తీక్, రాజశేఖర్, మహేష్ తదితరులు పాల్గొన్నారు.



త్వరలోనే కమ్యూనిటీ హాల్ నిర్మాణ పనులు ప్రారంభిస్తాం

- కార్పొరేటర్ పండాల సతీష్ గౌడ్

నవతెలంగాణ - బాలానగర్

ఎమ్మెల్యే మాధవరం కష్ణా రావు ఆదేశాల మేరకు ఫతేనగర్ డివిజన్ పరిధిలోని ఎల్బీఎస్ నగర్‌లో కార్పొరేటర్ పండాల సతీష్ గౌడ్ అన్ని విభాగాల అధికారులతో కలసి గురువారం పాదయాత్ర చేస్తూ స్థానికులను సమస్యలను అడిగి తెలుసుకున్నారు. కార్పొరేటర్ ఇంటింటికి తిరుగుతూ బీఆర్ఎస్ ప్రభుత్వం చేసిన అభివృద్ధి సంక్షేమ కార్యక్రమాలను వివరిస్తూ స్థానికులకు అవగాహన కల్పించారు. అదేవిధంగా తెలంగాణ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన జీఓ. 58 పై స్థానికులకు వివరాలు తెలుపుతూ అర్హులైన వారందరూ నమోదు చేసుకుని లబ్ది పొందాలని కోరారు. ఎల్.బి.ఎస్ నగర్‌లో అభివృద్ధి పనులన్నీ దాదాపు పూర్తయ్యా యని పెండింగ్ లో ఉన్న అభివద్ధి పనులు వీలైనంత త్వరగా పూర్తైయ్యే విధంగా కషిచేస్తానని కాలనీ వాసులకు హామీ ఇచ్చారు. ఈ సందర్భంగా కాలనీవాసులు కమ్యూనిటీ హాల్ నిర్మించాలని కార్పొరేటర్ దష్టికి తీసుకు రావడంతో, అందుకు ప్రతిపాదనలు ఆమోదించబడ్డాయని త్వరలో పనులు ప్రారంభిస్తామని కార్పొరేటర్ తెలిపారు. ఫతే నగర్ డివిజన్ అధ్యక్షుడు కంచి బిక్షపతి, కె. రాములు, వార్డ్ మెంబర్ అఫ్జల్, మొగిలి, శ్రీను, విశ్వనాథ్, ఉదయ్, యాదగిరి, యాదమ్మ, జావీద్, సురేందర్ నాయుడు తదితరులు పాల్గొన్నారు.

ఐడీపీఎల్ వీఆర్ఎస్ ఉద్యోగుల డిమాండ్లను పరిష్కరించాలి

- కూకట్ పల్లి ఏ బ్లాక్ ఉపాధ్యక్షుడు మాదిరెడ్డి యుగంధర్ రెడ్డి



నవతెలంగాణ-బాలానగర్

ఐడీపీఎల్‌లో కంపెనీలో స్క్రాప్ స్కాం విషయమై, అదేవిధంగా వీఆర్ఎస్ పొందిన ఉద్యోగులకు రావలసిన న్యాయమైన వ్యయాన్ని త్వరతిగతిన అందించాలని కంపెనీ జనరల్ మేనేజర్ వైఆర్‌కే రెడ్డితో కూకట్‌పల్లి ఏ బ్లాక్ ఉపాధ్యక్షుడు మాదిరెడ్డి యుగంధర్ రెడ్డి గురువారం సమావేశమయ్యారు. ఈ సందర్భంగా యుగంధర్ రెడ్డి మాట్లాడుతూ ఇటీవల ఐడీపీఎల్ ఫ్యాక్టరీ నందు స్క్రాప్ టెండర్‌లో జరిగిన అవకతవకలపై, ఐడీపీఎల్ భూముల సమగ్ర సర్వేపై, అదేవిధంగా ఐడీపీఎల్ కంపెనీని పున్నప్రారంభంపై, వీఆర్ఎస్ పొందిన ఉద్యోగులకు రావలసిన న్యాయమైన వ్యయాన్ని అందించాలని పలు అంశాలపై వై ఆర్ కె రెడ్డితో చర్చించారు. జరుగుతున్న అవకతవకల విషయంలో సిట్టింగ్ జడ్జితో విచారణ జరిపించాలని ఆయన డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఫతేనగర్ కంటెస్టెడ్ కార్పొరేటర్ కె. రాజు ముదిరాజ్, కూకట్‌పల్లి నియోజకవర్గ యూత్ కాంగ్రెస్ వైస్ ప్రెసిడెంట్ సిటకోరు కష్ణ, బోయిన్ పల్లి వర్కింగ్ ప్రెసిడెంట్ అస్లాం, బాలానగర్ డివిజన్ మాజీ ఉపాధ్యక్షుడు ఆకుల నరేందర్, ముక్తార్ అహ్మద్, శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

కట్టుకున్న భర్తనే చంపించిన భార్య

నవతెలంగాణ-జగద్గిరిగుట్ట

కట్టుకున్న భర్తనే ప్రియుడితో చంపించింది. ఓ భార్య. ఈ ఉదంతం జగద్గిరిగుట్ట పోలీస్ స్టేషన్ పరిధిలో ఆలస్యంగా వెలుగులోకి వచ్చింది. సవాల్ గా స్వీకరించిన పోలీసులు వారం రోజుల వ్యవధిలోని కేసు ఛేదించారు. సీఐ క్రాంతి కుమార్ తెలిపిన వివరాల ప్రకారం.. తిరుమణి జయకృష్ణ (36) ,తిరుమణి దుర్గ భవాని అలియాస్ దుర్గ దంపతులు. గతంలో ప్రేమ వివాహం చేసుకొని నగరంలోని ఆల్విన్ కాలనీ సమీపంలోని కమల ప్రసూన నగర్ లో స్థిరపడ్డారు. వీరికి ముగ్గురు పిల్లలు. ఇదిలా ఉండగా జయకృష్ణ కమల ప్రసన్న నగర్‌లోని జిమ్ కోచ్ పనిచేస్తున్నాడు . చందానగర్ నివాసి అడ్డాల చిన్న అలియాస్ చిన్ని కూడా అందులోని జిమ్ కోచ్‌గా పనిచేస్తున్నాడు. .వీరి సాన్నిహిత్యం స్నేహంగా మారింది. ఇదే అదునుగా భావించిన చిన్న 2018 సంవత్సరం నుండి జయకృష్ణ భార్య దుర్గతో పరిచ యం పెంచుకున్నాడు. అది కాస్త వివాహేతర సంబంధానికి దారి తీసింది. అప్పటినుండి భర్త జయకృష్ణ కళ్లు కప్పి గుట్టు చప్పుడు వ్యవహారాన్ని కొనసాగి స్తున్నారు. అయితే గత 25 రోజుల కిందట జయకృష్ణ సొంత ఊరు మట్లం, కృత్తివెను మండలం, కృష్ణ జిల్లా కు పిల్లలు కుటుంబంతో సహ వెళ్ళి సొంతఊరిలోనే పనిచేసు కుంటూ ఉండిపోవాలని నిర్ణయించుకున్నాడు. ఈనెల 10.న ఆల్విన్ కాలనీ, జగద్గిరిగుట్టలోని కిరాయి ఇంటిని ఖాళీ చేసి వెళ్లాలని హైదరాబాద్ ఇంటికి వచ్చాడు. ఇల్లు ఖాళీ చేసి ఊరెళ్ళి బతుకు దామని భార్య దుర్గకు విషయం చెప్పాడు. దీంతో ఇదే విషయం దుర్గా.. చిన్నాకు ఫోన్ చేసి చెప్పగా, జయకృష్ణ బతికి ఉంటే వారి వివాహేతరం సంబంధానికి అడ్డు వస్తాడని భావించి అతన్ని అడ్డు తొలగించుకోవాలని ఇద్దరు భావించి హత్య చేయాలని పక్కా పథకం వేసుకున్నారు. ఈ నెల 10న జయకృష్ణకు చిన్నా ఫుల్లుగా మద్యం తాగించాడు. నిషాలోకి వెళ్ళిన జయకృష్ణ ను ఆదేరోజు మధ్యాహ్నం అతని ఇంటిలోనే పెట్రోల్ పోసి, కాల్చి చంపేశాడు. జయకృష్ణ భార్య దుర్గ, చిన్నా ఇద్దరు ముందస్తూ పథకం ప్రకారం అప్పుల బాధతో జయకృష్ణ ఆత్మహత్య చేసుకున్నట్టు అందరినీ నమ్మించాలని అనుకున్నారు. వారం రోజులైనా సొంతూరు రాకపోవడంతో కోడలు దుర్గ వ్యవహారంపై అనుమానం వచ్చిన మృతుడి తండ్రి తిరుమణి వడ్డికాసులు జగద్గిరిగుట్ట పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేశాడు. కేసు నమోదు చేసిన పోలీసులు విచారణ చేపట్టి అది హత్య అని కేసును ఛేదించి నేరస్థులిద్దరిని అదుపులోకి తీసుకున్నారు. పూర్తిస్థాయిలో విచారించి రిమాండ్ కి తరలించారు. తండ్రి చనిపోవడం, తల్లి జైలు పాలు కావడంతో పిల్లలు అనాథలయ్యారు.



బాచుపల్లి కౌసల్య ఫామ్ హౌస్ లో గురువారం రాష్ట్ర తెలుగుదేశం యువ నాయకులు, రాష్ట్ర ముదిరాజ్ సంఘం నాయకులు, కాసాని వీరేష్ ముదిరాజ్ జన్మదిన వేడుకలు ఘనంగా జరిగాయి. వివిధ ప్రాంతాల నుంచి నాయకులు కార్యకర్తలు కాసాని అభిమానులు భారీ ఎత్తున తరలివచ్చి శుభాకాంక్షలు తెలిపారు. తెలుగుదేశం రాష్ట్ర నాయకులు కొలను లీడర్ నరసింహారెడ్డి, నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

నవతెలంగాణ-దుండిగల్

నవచిత్రం



బుచ్చిబాబు, శ్రీకాంత్ ఓదెల, నాని, సుమంత్ ప్రభాస్

మంచి కంటెంట్ ఉన్న సినిమా

లహరి ఫిల్మ్స్, చాయ్ బిస్కెట్ ఫిల్మ్స్ కలిసి చేస్తున్న మరో ఆసక్తికరమైన ప్రాజెక్ట్ 'మేమ్ ఫేమస్'. దీనికి దర్శకత్వం వహించడంతో పాటు సుమంత్ ప్రభాస్ ప్రధాన పాత్ర పోషించారు. అనురాగ్ రెడ్డి, శరత్, చంద్రు మనోహరన్ కలిసి ఈ చిత్రాన్ని నిర్మిస్తున్నారు. బుధవారం సాయంత్రం హైదరాబాద్‌లోని ఆర్టీసీ ఎక్స్ రోడ్స్‌లోని సంధ్య థియేటర్‌లో అశేష ప్రేక్షకుల ఆనందోత్సాహాల నడుమ హీరో నాని ఈ సినిమా ట్రైలర్‌ను విడుదల చేశారు. ఈ వేడుకకు 'దసరా' దర్శకులు శ్రీకాంత్ ఓదెల, 'ఉప్పెన' దర్శకుడు బుచ్చిబాబు సాన, చిత్ర నిర్మాతలు అనురాగ్ తదితరులు హాజరయ్యారు. నాని మాట్లాడుతూ, నిర్మాతలు గుడ్ కంటెంట్‌ను ప్రెజెంట్ చేస్తున్నారు. 'చూస్తూ.. చూస్తూ.' సాంగ్, డాక్టర్స్‌కు అంకితంగా 'దారేలేదా..' అనే చిన్న షాట్ ఫిల్మ్ తీసిన సుమంత్ తనే హీరోగా, దర్శకుడిగా మారి ఈ సినిమా చేయడం విశేషం. ఈరోజుతో చాలు ఆపేయండి ఆ ప్రమోషన్ ట్రెండ్. ఈనెల 26న మేమ్ ఫేమస్‌కు తీసేయండి బాక్సాఫీస్ బెండ్' అని అన్నారు.

మెప్పించే యాక్షన్ థ్రిల్లర్

ధీక్షిక సమర్పణలో మ్యాక్‌వుడ్ ఎంటర్‌టైన్‌మెంట్ పతాకంపై మణి సాయితేజ, వైడూర్య, పవన్ వర్మ రేఖ తారాగణంగా ఆర్.కె. గాంధీ దర్శకత్వంలో కొండ్రాసి ఉపేందర్ నిర్మిస్తున్న చిత్రం 'రుద్రాక్షపురం 3 కి.మీ.' పక్కా యాక్షన్ థ్రిల్లర్‌గా రూపుదిద్దుకుంటున్న ఈ చిత్రం ప్రస్తుతం పోస్ట్ ప్రొడక్షన్ పనులకు




అప్పాజీ, సురేష్ కొండేటి, వెంకట్, వీరబాబు

ముగించుకుని, విడుదలకు సిద్ధమవుతోంది. తాజాగా హీరో వెంకట్ ఈ చిత్ర టీజర్‌ని ఆవిష్కరించారు. ఈ సందర్భంగా దర్శకుడు ఆర్.కె. గాంధీ మాట్లాడుతూ, 'వెంకట్ బిజీగా ఉండటంతో ఆయన చేయాల్సిన ఓ మెయిన్ రోల్‌ని సురేష్ కొండేటి చేశారు. జూన్ 23న రిలీజ్‌కి ప్లాన్ చేస్తున్నాం' అని తెలిపారు. ఈ సినిమా కోసం గాంధీగారు చాలా కష్టపడ్డారు. మంచి అవుట్‌ఫుట్ వచ్చింది. ఈ సినిమాతో మా అబ్బాయి హీరోగా అందరి ప్రశంసలను సొంతం చేసుకుంటాడు' అని నిర్మాత కొండ్రాసి ఉపేందర్ అన్నారు. హీరో సాయి మణితేజ మాట్లాడుతూ,'ఇందులో చాలా మంచి పాత్ర ఇచ్చి ఎంకరేజ్ చేసిన దర్శకుడు గాంధీకి ధన్యవాదాలు' అని తెలిపారు.

1000 షోలు..

ఈనెల 20న యువ కథానాయకుడు ఎన్టీఆర్ బర్త్‌డే. ఆయన బర్త్‌డేని పురస్కరించుకుని 'సింహాద్రి' చిత్రాన్ని ప్రపంచ వ్యాప్తంగా 20న రిలీజ్ చేస్తున్న సంగతి తెలిసిందే. ఈ సినిమా కోసం 1000 షోలను ప్లాన్ చేయటం విశేషం.
ఈ నేపథ్యంలో ఈ చిత్ర రీ- రిలీజ్ ఈవెంట్‌ను బుధవారం గ్రాండ్‌గా నిర్వహించారు. ఈ సందర్భంగా హీరో విశ్వక్ సేన్ మాట్లాడుతూ, 'ఓ హీరో బర్త్ డే సందర్భంగా పాత సినిమాకి వెయ్యి షోలు వేయడం మామూలు విషయం కాదు' అని అన్నారు. మైత్రీ మూవీస్ అధినేత నవీన్ ఎర్నేని మాట్లాడుతూ, 'సింహాద్రి' అనేది ఓ చరిత్ర. అన్ని రికార్డులను బ్రేక్ చేసింది. అటువంటి ఎన్టీఆర్‌తో మేం మళ్లీ ఓ సినిమాను చేస్తుండటం ఆనందంగా ఉంది' అని చెప్పారు. ఈ ప్రీ రిలీజ్ ఈవెంట్‌కి ఎన్టీఆర్ అభిమాన సంఘ నాయకులు, భారీ సంఖ్యలో ఫ్యాన్స్ వచ్చారు.



ఊరి పాత్ర నేపథ్యంలో సాగే అందమైన పాట

బిగ్ బెన్ సినిమాస్ బ్యానర్‌లో వస్తోన్న 6వ చిత్రం 'అన్నపూర్ణ ఫొటో స్టూడియో'. ఇచ్చట అందమైన ఫొటోస్ తీయబడును అనేది ఉపశీర్షిక. చెందు ముద్దు దర్శకత్వంలో చైతన్య రావు, లావణ్య జంటగా నటించిన సినిమా. తాజాగా ఈ చిత్రం నుంచి నటుడు సుహాస్ చేతుల మీదుగా మరో పాటను మేకర్స్ విడుదల చేశారు. ఈ సందర్భంగా సుహాస్ మాట్లాడుతూ, 'నా చేతుల మీదుగా ఒక పాట విడుదల కావడం ఇదే ఫస్ట్ టైమ్. పాట చాలా బావుంది. తక్కువ బడ్జెట్ అయినా.. హై క్వాలిటీ విజువల్స్ ఉన్నాయి. హీరో చైతన్య, చెందు ముద్దుతో పాటు నిర్మాత యష్‌కి మంచి సక్సెస్ కావాలని కోరుకుంటున్నాను' అని అన్నారు. 'ఈ సినిమాలో మొదటగా వచ్చే పాట ఇది. సినిమాలో ఊరికీ ఓ పాత్ర ఉంటుంది. ఆ ఊరి పాత్రను ఎస్టాబ్లిష్ చేస్తూ సాగే పాట ఇది. ఆ ఊరు ఎలాంటిది.. అక్కడి మనుషులు ఎలాంటివాళ్లు అనేది ఈ పాటలో కనిపిస్తుంది. ఈ పాటకు ప్రిన్స్ హెన్రీ మంచి మ్యూజిక్ ఇచ్చాడు. ఆ ట్యూన్‌కు తగ్గట్టుగా మంచి లిరిక్స్ ఇచ్చాడు శ్రీనివాస్ మౌళి. పంకజ్ సినిమాటోగ్రఫీ చాలా బావుంది' అని దర్శకుడు చెందు ముద్దు తెలిపారు. మ్యూజిక్ డైరెక్టర్ ప్రిన్స్ హెన్రీ మాట్లాడుతూ,'ఒక మంచి అవకాశం ఇచ్చిన ఎస్ఆర్‌కి థ్యాంక్యూ. మంచి విలేజ్ బ్యాక్ డ్రాప్‌లో ఉండే పాట ఇది.అలాగని రెగ్యులర్ ఫోక్ సాంగ్‌లా ఉండదు. అందుకు తగ్గట్టుగా మౌళి మంచి సాహిత్యం రాశారు. సాయి చరణ్ అంతే బాగా పాడారు. అన్ని రకాలుగా ది బెస్ట్ ఇచ్చాం. మీరు విని ఎంజాయ్ చేస్తారని ఆశిస్తున్నాను. ఇప్పటికే విడుదలైన రెండు పాటలను బాగా ఆదరించారు. అలాగే ఈ పాటని కూడా ఆదరిస్తారనే నమ్మకం ఉంది' అని అన్నారు. ఈ వేసవిలోనే విడుదలకు మేకర్స్ సన్నాహాలు చేస్తున్నారు.




సుహాస్‌తో 'అన్నపూర్ణ ఫొటో స్టూడియో' చిత్ర బృందం

వ్యవస్థకి అద్భుతమైన రెస్పాన్స్

జీ 5 స్ట్రీమింగ్ లైబ్రరీలో తాజాగా చేరిన ఒరిజినల్ 'వ్యవస్థ'. ఆనంద్ రంగ దర్శకత్వం వహించటంతో పాటు పట్టాభి చిలుకూరితో కలిసి రూపొందించారు. ఈ థ్రిల్లింగ్ కోర్టు రూమ్ డ్రామా ఆడియెన్స్‌ను ఆకట్టుకుంటూ, ఇప్పటికే 150 మిలియన్ వ్యూయింగ్ మినిట్స్‌ను సాధించింది. ఈ నేపథ్యంలో నిర్వహించిన సక్సెస్ మీట్‌కి ముఖ్య అతిథిగా హాజరైన హీరో సందీప్ కిషన్ మాట్లాడుతూ, '150 మిలియన్స్ వ్యూయింగ్ మినిట్స్‌తో ఆదరిస్తోన్న ప్రేక్షకులకు థ్యాంక్స్' అని అన్నారు. 'నా టీమ్‌ను నా ఫ్యామిలీగా భావించి వర్క్ చేశాను. అందుకనే మంచి అవుట్‌ఫుట్ వచ్చింది' అని దర్శకుడు ఆనంద్ రంగ చెప్పారు. నిర్మాత పట్టాభి చిలుకూరి మాట్లాడుతూ, 'మంచి రిపోర్ట్స్ వస్తున్నాయి. చాలా హ్యాపీగా అనిపిస్తోంది' అని తెలిపారు. జీ5 తెలుగు ఒరిజినల్ కంటెంట్ హెడ్, వైస్ ప్రెసిడెంట్ సాయితేజ దేశ్‌రాజ్ మాట్లాడుతూ, '20 రోజుల ముందే చెప్పాం. వ్యవస్థతో హిట్ ఇస్తామని. హిట్ కాదు.. జీ5కిది సమ్మర్ బ్లాక్ బస్టర్‌గా నిలిచింది. ఇంత మంచి విజయాన్ని అందించిన తెలుగు ప్రేక్షకులకు థ్యాంక్స్' అని అన్నారు. "వ్యవస్థ' సిరీస్‌కి అద్భుతమైన రెస్పాన్స్ వస్తోంది. ఇంత మంచి సక్సెస్ అందించిన ప్రేక్షకులకు, ఆనంద రంగ, సపోర్ట్ చేసిన ఎంటైర్ టీమ్‌కు ధన్యవాదాలు' అని హెబ్బా పటేల్ చెప్పారు.



హెబ్బా పటేల్







పేదల పక్షాన పోరాటం ఆగదు

మతోన్మాద బీజేపీని గద్దె దించడమే సీపీఐ(ఎం) లక్ష్యం : గోదావరిఖని భూ పోరాట బహిరంగ సభ జయభేరిలో తమ్మినేని

'ఇది ఎన్నికల సమయం.. మనకు ఇచ్చిన హామీలు సాధించుకునే సందర్భం.. ఓట్ల కోసం పాలకులు గ్రామాలకు వస్తారు.. వాళ్లను నిలదీయాలి.. మన హక్కులు, మనకు ఇచ్చిన హామీలను సాధించుకునేందుకు పోరాడాలి.. మీకు సీపీఐ(ఎం) అండగా నిలుస్తుంది' అని ఆ పార్టీ రాష్ట్ర కార్యదర్శి తమ్మినేని వీరభద్రం తెలిపారు. 'బీఆర్ఎస్‌కు మద్దతు ఇస్తున్నారు కదా అని పేదలకు ఇచ్చిన మాట గుర్తు చేయరని అనుకోవద్దు.. పేదల పక్షాన ఎప్పుడూ నిలబడుతాం. వారి హక్కులు సాధించే వరకు పోరాడుతాం' అని అన్నారు.

పక్కా ఇండ్లు, పట్టాలు ఇచ్చేవరకు ఉద్యమిస్తాం

వేలాదిగా తరలి వచ్చిన పేదలు

కలిసి వచ్చిన ట్రాన్స్‌జెండర్‌లు

నవతెలంగాణ - కరీంనగర్ ప్రాంతీయ ప్రతినిధి

పెద్దపల్లి జిల్లా గోదావరిఖనిలో రెండు నెలలుగా సీపీఐ(ఎం) ఆధ్వర్యంలో ఇండ్ల స్థలాలు, పట్టాల కోసం ఉద్యమిస్తున్నారు. ఈ సందర్భంగా గురువారం జరిగిన పేదల భూపోరాట బహిరంగ సభలో తమ్మినేని ప్రసంగించారు.

దేశాన్ని మతం, కులం, తిండి, సంస్కృతి పేరుతో రావణ కాష్టం చేస్తున్న బీజేపీని గద్దె దించడమే లక్ష్యంగా సీపీఐ(ఎం) పని చేస్తుందని.. అందులో భాగంగా కలిసి వస్తున్న బీఆర్ఎస్‌కి మద్దతు ఇస్తున్నామని తమ్మినేని స్పష్టం చేశారు. మోడీకి వ్యతిరేకంగా గడ్డిపోచలను కూడా కలుపుకు పోతామని అన్నారు. ప్రజలు తలుచుకుంటే ఎంతటి నిరంకుశ పాలననైనా అంత మొందించొచ్చని కర్నాటక ప్రజలు నిరూపించారని చెప్పారు. డబుల్ ఇంజిన్ సర్కార్ అంటూ విర్రవీగిన బీజేపీని ఓటు దెబ్బతో కొట్టి.. ప్రధాని పొగరును దించారని అన్నారు. మతం పేరుతో అక్కడ బీజేపీ సాగించిన రాక్షస పాలనకు ప్రజలు చరమగీతం పాడారని గుర్తు చేశారు. బీజేపీ ఉచ్చులో పడొద్దని.. శ్రమజీవులకు మతం, కులం ఉండదని చెప్పారు. సమాజాన్ని నడిపించేది కష్ట జీవుల శ్రమే అన్నారు.

ఎన్నికల సమయంలో వచ్చే పార్టీలను నిలదీద్దాం



రాష్ట్రంలో ఇండ్లు లేని పేదలకు డబుల్ బెడ్ రూం ఇండ్లు ఇస్తామని, రెండు లక్షల ఇండ్లు కట్టిన ప్రభుత్వం ఎవరికీ ఇవ్వలేదన్నారు. దేశంలో ఇండ్లు లేని పేదలు ఉండరని, 2022 నాటికి పేదలందరికీ ఇండ్లు కట్టి ఇస్తామని చెప్పిన ప్రధాని మోడీ ఒక్క ఇల్లు కట్టిన పాపాన పోలేదని ఆవేదన వ్యక్తం చేశారు. రాష్ట్రంలో ఇప్పటికే సీపీఐ(ఎం) ఆధ్వర్యంలో 1.50లక్షల మంది ప్రభుత్వ భూముల్లో గుడిసెలు వేసుకున్నారని, పోలీస్‌లతో లాఠీచార్జీలు చేయించి.. బుల్డోజర్లు పెట్టి గుడిసెలను కూల్చారని, అయినా మన పోరాటం ఆగడం లేదని స్పష్టం చేశారు.

ఇప్పటికే రాష్ట్రంలో లక్షలాది మంది పేదలకు ఇండ్ల స్థలాలు, ఇండ్లు ఇప్పించిన చరిత్ర సీపీఐ(ఎం)కు ఉందని గుర్తు చేశారు. ఇకపైనా పేదలకు అండగా ఉంటామని, వారికి పక్కా స్థలాలు, ఇండ్లు కట్టిచ్చే వరకు పోరాటం ఆగదని చెప్పారు. త్వరలోనే సీఎంను కలుస్తామని, ఆయనకు లిఖితపూర్వకంగా వినతిపత్రం అందజేస్తామని తెలిపారు.

ఇచ్చిన హామీలు మరిచిన సర్కార్



రాష్ట్ర ప్రభుత్వం ఇచ్చిన హామీలను మరిచిందని, క్యాబినెట్ మీటింగ్‌లో కూడా పేదల భూ పోరాటంపై మాట్లాడలేదని సీపీఐ(ఎం) రాష్ట్ర కమిటీ నాయకులు భూపాల్ అన్నారు. సీపీఐ(ఎం) చేస్తున్న పోరాటం ఓట్ల కోసమో, తమ బలం చూపించేందుకు కోసమో కాదని, పేదలకు న్యాయం చేయాలని పోరాడుతుందని చెప్పారు. మన పోరాటాలకు బీఆర్ఎస్ నాయకులు కూడా మద్దతు ఇస్తున్నారని, ఇక్కడ స్వయంగా ఎమ్మెల్యే కోరుకంటి మద్దతు ఇచ్చారని గుర్తు చేశారు. ఇండ్ల పోరాటమే కాదు.. మున్సిపల్, గ్రామ పంచాయతీ, పరిశ్రమల కార్మికుల పక్షాన కూడా ఎన్నో పోరాటాలు చేస్తున్నామని చెప్పారు.

\- భూపాల్
, సీపీఐ(ఎం) రాష్ట్ర కమిటీ నాయకులు

డప్పు చప్పుళ్ళు, కోలాటాలతో భారీ ర్యాలీ



గోదావరిఖని మున్సిపల్ కార్యాలయం నుంచి వేలాదిగా పేదలు ఎర్ర జెండాలు పట్టుకుని ర్యాలీగా బహిరంగ సభకు తరలివచ్చారు. పోతరాజుల విన్యాసాలు, నృత్యాలు ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి. బోనాలతో మహిళలు, సీపీఐ(ఎం) కార్యకర్తలు నృత్యాలు చేసుకుంటూ వచ్చారు. ర్యాలీ సాగినంతసేపు దారి పొడువునా ఇండ్ల పట్టాల కోసం నినాదాలు చేశారు. ప్రజానాట్యమండలి కళాకారుల ఆట పాటలు సభికులను చైతన్య పరిచాయి. సీపీఐ(ఎం) పెద్దపెల్లి జిల్లా కార్యదర్శి వై.యాకయ్య అధ్యక్షతన జరిగిన బహిరంగ సభలో సీనియర్ నాయకులు బిక్షమయ్య, నాయకులు రాజిరెడ్డి, వేల్పుల కుమారస్వామి తదితరులు పాల్గొన్నారు.

Printed and Published by Nandayala Narsimha Reddy On behalf Of Navatelangna Printers Private Limited, Printed At M.H Bhavan, 1st Floor, Plot No. 21/1, Azamabad Near Rtc Kalyana Mandapam, Baghlingampally, Hyderabad-500020,Telangana State,
Published at Navatelangana Printers Private Limited, M.H Bhavan,1st Floor No.21/1, Azamabad, Near Rtc Kalyana Mandapam, Baghlingampally, Hyderabad-500020, Telangana State, Editor : R.Sudha Bhaskar TELTEL/2014/59462.